మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY








| రాజన్న సిరిసిల్ల | శుక్రవారం | 18.09.2026 | సంపుటి : 01 | సంచిక : 259 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | FRIDAY | 18.09.2026 | Volume : 01 | Issue :259 | Pages : 12 | Cost : 2/- |


## వచ్చేనెల 1న కృష్ణా బోర్డు సమావేశం




# తెలంగాణ నేలది ధిక్కార స్వరం



● భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసమే కమ్యూనిస్టుల సాయుధ పోరాటం ● సెప్టెంబర్ 17 ప్రజాస్వామిక పాలనకు ?మార్గం వేసిన రోజు ● రైతులకు భరోసా ఉండాలి...?మహిళలు ఆర్థికంగా ఎదగాలి ● ప్రతి పేదబిడ్డకూ విద్య, వైద్యం అందించడమే లక్ష్యం ● ప్రతి ప్రాంతానికీ అభివృద్ధి చేరాలనే లక్ష్యంతో పాలన : ప్రజాపాలన దినోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్,సెప్టెంబర్ 17 :** తరతరాల అణచివేత, దోపిడీ, భూస్వామ్య, పెత్తందారీ విధానాలపై ధిక్కార స్వరం వినిపించిన నేల తెలంగాణ అనీ, సమ్మక్క సారలమ్మ పోరాటం, తెలంగాణ రైతాంగ సాయు ధ పోరాటం, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వరకు ఏది చూసినా అన్యాయాన్ని ఎదిరించడమే తెలంగాణ గడ్డ స్వభావ మని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చెప్పారు. అస్తిత్వం, ఆత్మ గౌరవం, హక్కుల కోసం ఈ నేల ఎప్ప టికప్పుడు ప్రజా చైతన్యాన్ని రగిలి స్తూనే ఉందన్నారు. తెలంగాణ చరిత్ర ప్రజలే కేంద్రంగా పాలన ఉండాలని చెబుతున్నదనీ, అదే స్ఫూర్తితో ప్రజల ఆత్మగౌరవానికి పట్టం కడుతూ, ప్రపంచంతో పోటీపడేలా ప్రజా పాలన కొనసాగిస్తున్నామని చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని పబ్లిక్ గార్డెన్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు.

మిగతా2లో...

## నా దేవాలయ సందర్శనను వక్రీకరించారు

● బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు



**హైదరాబాద్,సెప్టెంబర్ 17 :** రాజకీయ స్వలాభం కోసం, పవిత్రమైన దేవాలయ సందర్శనను వక్రీకరించి తనపై అత్యంత చవకబారు ఆరోపణలు చేసిన పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్‌లపై బీఆర్ఎస్‌ఎల్పీ ఉపనేత, మాజీ మంత్రి టి హరీశ్ రావు పరువు నష్టం దావా దాఖలు చేశారు. తనపై క్షుద్రపూజల ఆరోపణలు చేసిన ఈ ఇద్దరు కాంగ్రెస్ నేతలపై హరీశ్‌రావు తరఫు న్యాయవాదులు గురువారం నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ క్రిమినల్ వద్ద పరువు నష్టం దావా దాఖలు చేశారు. బీఎన్ఎస్ 2023 చట్టంలోని సెక్షన్ 356 కింద వారిపై కఠిన చర్యలు

మిగతా2లో...

## సెమీకండక్టర్ రంగంలో ముందడుగు

● నాలుగేండ్లలోనే లక్ష్యాన్ని సాధించాం :మోడీ ● 76వ ఏట అడుగుపెట్టిన ప్రధానికి పలువురి శుభాకాంక్షలు



**న్యూఢిల్లీ సెప్టెంబర్ 17 :** భారత సెమీకండక్టర్ రంగం రెండో దశలోకి అడుగుపెట్టిందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఈ స్థాయికి చేరుకోవడానికి ప్రపంచ దేశాలకు దశాబ్ద కాలం పట్టగా.. భారత్ మాత్రం కేవలం నాలుగేండ్లలోనే ఆ లక్ష్యాన్ని సాధించిందని తెలిపారు. సెమీకాన్ ఇండియా సమావేశంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."కమర్షియల్ చిప్‌ల ఉత్పత్తికి అవసరమైన సామర్థ్యాన్ని పెంచుకునే దిశగా భారత్ వేగంగా అడుగులు వేస్తోంది. ఈ రంగంలో ప్రపంచ దేశాల నమ్మకాన్ని భారత్ సాధించింది. అంతర్జాతీయ

మిగతా2లో...

## కేసీఆర్, రేవంత్‌రెడ్డి ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధం

ముఖ్యమంత్రికి దమ్ముంటే ఈ సవాల్‌ను స్వీకరించాలి

అసత్యాలతో అసెంబ్లీ పవిత్రతను దెబ్బతీస్తున్న సీఎం

మాపై సస్పెన్షన్ ఎత్తేసి నెలరోజులు సభ జరపాలి :జాతీయ సమైక్యతా దినోత్సవంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్,సెప్టెంబర్ 17 :** బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పుట్టిన నాటి నుంచి నేటి వరకు, సీఎం రేవంత్ రెడ్డి పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు ఇరు కుటుంబాల ఆస్తులపై హైకోర్టు లేదా సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణకు తాము సిద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు (కేటీఆర్) స్పష్టంచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఈ సవాల్‌ను స్వీకరించి వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణకు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17 - జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన

మిగతా2లో...




## డిసెంబర్ నుంచి 'హార్వర్డ్' కోర్సులు

## పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఓటర్ షెడ్యూల్ విడుదల

నవంబర్ 6 వరకు దరఖాస్తుల స్వీకరణ

డిసెంబర్ 30 న తుది ఓటర్ల జాబితా

ప్రకటన విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం




## కేసీఆర్ కుటుంబ ఆస్తులపై విచారణ జరగాల్సిందే..

- టీపీసీసీ చీఫ్ సంచలన వ్యాఖ్యలు



**ఢిల్లీ,సెప్టెంబర్ 17** ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో నిర్వహించిన 'ఆఫ్ ది రికార్డ్' సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబ ఆస్తుల పెరిగిపోవడంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ కుటుంబ భూముల గురించిన వివరాలను చాలా లోతుగా సభ దృష్టికి తీసుకువచ్చారని

మిగతా2లో...

## అడ్డంగా దొరికిన కెసిఆర్



**హైదరాబాద్,సెప్టెంబర్ 17 :** ఎన్నికల అఫిడవిట్‌తో కల్వకుంట్ల ముఠా అడ్డంగా దొరికిపోయిందని, సున్నా నుంచి వేల కోట్ల విలువైన ఆస్తులకు ఎదిగిన భూ బకాసురుడు కెసిఆర్ అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. తనకు ఒక్క ఎకరం కూడా భూమి లేదని 2004 కరీంనగర్ లోక్‌సభ ఎన్నికల అఫిడవిట్‌లో తెలిపిన కెసిఆర్‌కు ఇప్పుడు వేల కోట్ల విలువైన భూములు ఎలా వచ్చాయని మంత్రి పొంగులేటి ప్రశ్నించారు.

మిగతా2లో...

# తెలంగాణ నేలది ధిక్కార స్వరం

(మొదటి పేజీ తరువాయి)

భారతదేశంలో నిజాం ప్రాంతం అంతర్భాగం కావాలన్న ఆకాంక్షతో ఆంధ్రమహాసభ, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోరాటాలు జరిగాయని వివరించారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం ఆనాడు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిన పోరాటానికి రావి నారాయణరెడ్డి, భీంరెడ్డి నరసింహారెడ్డి, చిట్యాల ఐలమ్మ, ఆరుట్ల కమలాదేవి, మల్లు స్వరాజ్యం వంటి ఎందరో యోధులు నాయకత్వం వహించారని తెలిపారు. ఆపరేషన్ పోలోతో నిజాం ప్రభువు భారత ప్రభుత్వానికి లొంగిపోయారనీ, 1947 సెప్టెంబర్ 17 నిజాం రాచరిక పాలన నుంచి ప్రజాస్వామిక పాలనకు మార్గం తెరుచుకున్న చారిత్రాత్మక సందర్భమని చెప్పారు. అందుకే ప్రజా పాలన దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. సమస్యలకు పరిష్కారం చూపడం, హక్కులను కాపాడటం, ప్రభుత్వ వనరులు అందరికీ అందేలా చూడటం, ప్రతి మనిషీ ఆత్మగౌరవంతో జీవించే పరిస్థితి కల్పించడమే ప్రజా పాలన అని స్పష్టం చేశారు. **ప్రజాప్రభుత్వం రైతు పక్షపాతి** ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతి అనీ, రూ.20,616 కోట్లు విడుదల చేసి రుణమాఫీ ద్వారా 23.35 లక్షల రైతుల కుటుంబాలను అప్పుల ఊబి నుంచి బయపడేశామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమచేశామని గుర్తుచేశారు. రైతు సంక్షేమానికి, వ్యవసాయానికి రూ.1.72 లక్షల కోట్లు ఖర్చుచేశామని వివరించారు. భూభారతి చట్టం ద్వారా సంస్కరణలు తీసుకొచ్చామనీ, భూధార్, ఏఐ ఆధారిత భూమిత్ర సేవలు ప్రారంభించామనీ, 5.94 లక్షల మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందజేశామని చెప్పారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా కోసం న్యాయ పోరాటం చేస్తున్నామనీ, పాలమూరు రంగారెడ్డి, సీతారామ ఎత్తిపోతలు, ఎస్ఎల్‌బీసీ వంటి పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,931కి చేరిందనీ, ఇది దేశ తలసరి ఆదాయం కన్నా దాదాపు 91 శాతం అధికమని చెప్పారు. **ఆడబిడ్డ సగర్వంగా జీవించాలి...ఆర్థికంగా, స్వతంత్రంగా ఎదగాలి**రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డా ఆర్థికంగా, స్వతంత్రంగా ఎదిగి సగర్వంగా జీవించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఆడబిడ్డలకు రూ.12,385 కోట్ల ఖర్చు ఆదా అయిందని వివరించారు. 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 43 లక్షల కుటుంబాలకు రూ.500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా 1.68 లక్షల మంది ఆడబిడ్డలకు రూ.4,709 కోట్ల సహాయం చేశామని చెప్పారు. స్వయం సహాయక సంఘాలకు రూ.60,487 కోట్ల బ్యాంకు లింకేజి, రూ.1,900 కోట్ల వడ్డీ రాయితీ కల్పించామని వివరించారు. మహిళా మార్టులు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అద్దెబస్సులు, సోలార్ ప్లాంట్ల ద్వారా మహిళలను ఆర్థిక వ్యవస్థలో భాగస్వామిగా నిలబెడుతున్నామని సగర్వంగా చెప్పారు. **ప్రతి కుటుంబమూ ఆత్మగౌరవంతో జీవించాలి** రాష్ట్రంలోని ప్రతి కుటుంబమూ ఆత్మగౌరవంతో జీవించాలన్నదే తమ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 15 లక్షలకుపైగా కొత్త రేషన్‌కార్డులు జారీ చేశామనీ, ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా 3.42 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో 45 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామనీ, త్వరలో మరో 2.25 లక్షల మందికి ఇస్తామని ప్రకటించారు. ఇందిరమ్మ ఇండ్లకు తొలిదశలో రూ.22,500 కోట్లతో 4.50 లక్షల ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. రెండో దశలో మరో 2.50 లక్షల ఇండ్లు మంజూరు చేశామనీ, హైదరాబాద్ పరిధిలో ఇందిరమ్మ టవర్ల ద్వారా లక్ష ఇండ్లు కడుతామని తెలిపారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వేను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించామనీ, దాని ఆధారంగా విద్య, ఉపాధి, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును శాసనసభలో ఆమోదించి రాష్ట్రపతికి పంపామని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు తీర్పుననుసరించి దేశంలోనే తొలిసారి ఎస్సీ వర్గీకరణ చేపట్టామని తెలిపారు. అందుకే ప్రతి ఏటా ఫిబ్రవరి నాలుగో తేదీన తెలంగాణ సోషల్ జస్టిస్ డేను నిర్వహిస్తున్నామన్నారు. **విద్యా, వైద్యం రెండు కండ్లు** తమ ప్రజాప్రభుత్వానికి విద్యా, వైద్యం రెండు కండ్లలాంటివని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఒక్కో నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో యంగ్‌ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామన్నారు. విద్యార్థులకు అల్పాహారం, పాలు ఇచ్చేందుకు రూ.927 కోట్లు ఖర్చుచేస్తున్నామని చెప్పారు. 11 లక్షలమంది విద్యార్థులకు నేరుగా స్కాలర్‌షిప్పులు, ఫీజు రీయింబర్స్‌మెంట్లనే నేరుగా విద్యార్థుల ఖాతాల్లో జమ చేస్తున్నామని వివరించారు. విద్యారంగంలో తీసుకున్న చర్యలతో తెలంగాణ 28వ స్థానం నుంచి 18వ స్థానానికి చేరిందని తెలిపారు. అమెరికాకు చెందిన నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ, బ్రిటన్‌కు చెందిన యూనివర్సిటీ ఆఫ్ లండన్ ద్వారా ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను ఏర్పాటు చేయించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచామనీ, సీఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ.2,526 కోట్ల సహాయాన్ని అందించామని వివరించారు. గోషామహల్‌లో రూ.2,700 కోట్లతో నూతన ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం మొదలైందన్నారు. సనత్‌నగర్ టిమ్స్‌ను ప్రారంభించామనీ, అల్వాల్, ఎల్బీనగర్ టిమ్స్‌లను, వరంగల్ ఆస్పత్రిని త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని హామీనిచ్చారు. 72 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామనీ, ఆ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించామని తెలిపారు. యువతలో నైపుణ్యాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామన్నారు. ఐటీఐలను అడ్వాన్స్డ్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామనీ, పాలిటెక్నిక్ కాలేజీల్లో కొత్త కోర్సులను ప్రవేశపెడుతున్నామని చెప్పారు. **మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నాం** రాష్ట్రంలో మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నామనీ, రూ.38,595 కోట్లతో 122.9 కిలోమీటర్ల మెట్రో రెండో దశ విస్తరణకు ప్రతిపాదనలు పంపామనీ, ఆదిలాబాద్, మామునూరు ఎయిర్‌పోర్టులకు అనుమతులు సాధించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 55 కిలోమీటర్ల పరిధిలో మూసీని పునరుజ్జీవింపజేస్తున్నామన్నారు. ఆహార కల్తీని అరికట్టేందుకు టీజీసేఫ్, మాదకద్రవ్యాల నిర్మూలనకు ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేశామని చెప్పారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడం, దేశ జీడీపీలో 10 శాతానికి వాటాను పెంచాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నామని వివరించారు. దాదాపు 30 వేల ఎకరాల్లో ప్రత్యేక జోన్లతో భారత్ ఫ్యూచర్ సిటీని దేశంలోనే తొలి నెట్ జీరో స్మార్ట్ సిటీగా నిర్మిస్తున్నామన్నారు. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026లో ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరిస్తామని చెప్పారు. రీజినల్ రింగురోడ్డు, గ్రీన్‌ఫీల్డ్ హైవేలు, డ్రైపోర్టులు, పారిశ్రామిక కారిడార్లు తెలంగాణ ముఖచిత్రాన్ని మార్చుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్అండ్‌బీ పరిధిలో రూ.13 వేల కోట్లతో, పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.6,924 కోట్లతో రహదారుల పనులు సాగుతున్నాయన్నారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయనీ, ఈ నేపథ్యంలో తాగునీరు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు రాకుండా ముందస్తు ప్రణాళికలతో పనిచేస్తున్నామని తెలిపారు. దీనిపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించే విషయంలో జర్నలిస్టులు సహకరించాలని కోరారు.

# కేసీఆర్, రేవంత్‌రెడ్డి ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ తమకు న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉందనీ, కేసీఆర్‌పై రేవంత్ ప్రభుత్వం ఏర్పాటు చేసే సిట్‌లు, సెట్‌లు కాకుండా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తమ వైపు ఏ తప్పైనా బయటపడితే చట్టపరంగా ఎలాంటి శిక్షకైనా తాము సిద్ధమని ప్రకటించారు. **కాంగ్రెస్ హామీలన్నీ బోగస్** కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ ముమ్మాటికీ బోగస్ అని వెయ్యిరోజుల విఫల పాలన చూశాక తేలిపోయిందని కేటీఆర్ విమర్శించారు. వాటిపై నిలదీస్తామన్న భయంతోనే బీఆర్‌ఎస్‌ను సభ నుంచి సస్పెండ్ చేశారని అన్నారు. సభలో ప్రధాన ప్రతిపక్షం లేకుండా బీజేపీతో రేవంత్ రెడ్డి కుమ్మక్కై అసెంబ్లీని ఏకపక్షంగా నడిపించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "కళ్లల్లో కళ్లు పెట్టి చూసే ధైర్యం ప్రతిపక్షానికి లేదన్న రేవంత్‌రెడ్డికి సవాల్ విసురుతున్నా. ధైర్యముంటే శాసనసభ సమావేశాలను నెల రోజులపాటు పొడిగించి, మాపై సస్పెన్షన్లను ఎత్తేయండి. కళ్లల్లో కళ్లు పెట్టి చూడటం కాదు, 420 హామీల మోసంపై ప్రజల పక్షాన కాలర్ పట్టుకుని నిలదీస్తాం అని కేటీఆర్ హెచ్చరించారు. మహిళలకు రూ.2,500, వృద్ధులకు రూ. నాలుగు వేల పింఛన్లు, రైతులకు కరెంట్, సాగునీరు, రైతుబంధు, అర్ధాంతరంగా రద్దు చేసిన రైతుబీమాపై సభాముఖంగా నిలదీస్తామని చెప్పారు. **ముఖ్యమంత్రి పదవికే రేవంత్‌రెడ్డి కళంకం** చట్టసభల్లో అత్యున్నత రాజ్యాంగ పదవుల్లో ఉన్న వ్యక్తులు హుందాగా, పెద్దరికంతో మాట్లాడాలే తప్ప అసత్యాలు, అర్ధసత్యాలతో ప్రజలను, రాష్ట్రాన్ని, శాసనసభను తప్పుదోవ పట్టించడం అత్యంత బాధాకరమని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ పవిత్రతను దుర్వినియోగం చేశారనీ, ముఖ్యమంత్రి పదవికే తీవ్ర కళంకం తెస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను చూసి అతను కూడా నాలుగు పద్యాలు, కొటేషన్లు, పెద్దల పేర్లు చెప్తే గొప్ప నాయకుడిని అయిపోతానని శ్రీశ్రీ పేరును రేవంత్‌రెడ్డి ప్రస్తావించారని గుర్తు చేశారు. ఆ మహానుభావుడి పూర్తి పేరు కూడా రేవంత్‌రెడ్డికి తెలియదని ఎద్దేవా చేశారు. **సీఎం మాటల్లోనూ అంతే నిజం** పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి ఉన్నప్పుడు ప్రగతి భవన్‌లో 150 బెడ్రూములు ఉన్నాయనీ, బంగారు బాత్రూమ్‌లు కట్టారనీ, కొత్త సచివాలయం కింద నుంచి సొరంగం తవ్వుకుని లంకెబిందెలు తరలిస్తున్నారని చేసిన చిల్లర ప్రచారంలో ఎంత వాస్తవముందో, అసెంబ్లీలో సీఎం మాట్లాడిన మాటల్లోనూ అంతే నిజముందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ అభయహస్తం మ్యానిఫెస్టో, ఆరు గ్యారెంటీలు ఏ మేరకు అమలయ్యాయో, ముఖ్యమంత్రి ప్రసంగం కూడా అంతే వాస్తవరూపమని చెప్పారు. మైసూరు బజ్జీలో ఎంతైతే మైసూరు ఉంటుందో రేవంత్ రెడ్డి మాటల్లోనూ అంతే నిజముందని వివరించారు. రూ. 80,000 కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల కుంభకోణం జరిగిందని ఊరూరా ప్రచారం చేసి, ఢిల్లీ నుంచి ఆర్టిస్టులను, టూరిస్టులను రప్పించి, నాటకాలతో ప్రజలను బురిడీ కొట్టించి అధికారంలోకి వచ్చినట్టే, నేడు కూడా అదే అబద్ధాల వరద పారిస్తున్నారని చెప్పారు. **సిరిసిల్లలో కబ్జా భూములనడం దుర్మార్గం** సిరిసిల్ల పట్టణంలో నిరుపేదలకు, కార్మికులకు దశాబ్దాల క్రితం ఇచ్చిన భూములను కాంగ్రెస్ ప్రభుత్వం కబ్జా భూములుగా చిత్రీకరించడం అత్యంత దుర్మార్గమని కేటీఆర్ విమర్శించారు.

# అడ్డంగా దొరికిన కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

కెసిఆర్ పుట్టుకతోనే వందల ఎకరాలు భూస్వామ్య కుటుంబంలో జన్మించారంటూ బిఆర్ఎస్ పార్టీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలకు ఎక్స్ వేదికగా మంత్రి పొంగులేటి కౌంటర్ ఇచ్చారు. గతంలో కెసిఆర్ ఎన్నికల అఫిడవిట్ ను ఎక్స్‌లో షేర్ చేస్తూ తెలంగాణ ఉద్యమ సమయంలో, ఆ తరువాత అధికారంలో ఉన్న పదేళ్లలో కెసిఆర్‌కు భూములు భారీగా పెరిగిన విషయం,కెసిఆర్ సమర్పించిన ఎన్నికల అఫిడవిట్ల ద్వారా స్పష్టమవుతుందని మంత్రి పొంగులేటి తెలిపారు. బిఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు, తెలంగాణ ఉద్యమకారులకు అప్పులు మిగిలితే కెసిఆర్ కుటుంబానికి మాత్రం లక్షల కోట్ల విలువైన ఆస్తులు ఎలా వచ్చాయని మంత్రి పొంగులేటి నిలదీశారు. ఇదంతా ప్రభుత్వ, పేదల, దళితుల అసైన్డ్ భూములను దోచుకోవడం ద్వారానే కదా అని మంత్రి పొంగులేటి ప్రశ్నించారు. ఉద్యమకారుల త్యాగాల పునాదుల మీద కల్వకుంట్ల కుటుంబం లక్షల కోట్ల ఆస్తులను అక్రమంగా సంపాదించుకుంటే డ్రామారావు (కెటిఆర్) మాత్రం పుట్టుకతోనే కెసిఆర్‌కు వందల ఎకరాలు ఉన్నాయని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. మరీ కెసిఆర్ ఎన్నికల అఫిడవిట్‌లో తప్పులు రాసి మోసం చేసారా? లేక, ప్రజలకు అబద్దాలు చెబుతున్నారా అని మంత్రి పొంగులేటి నిలదీశారు.ఎన్నికల అఫిడవిట్‌లో ఎకరం భూమినే కెటిఆర్ చూపించారు ఏళ్ల తరబడి కెటిఆర్ తన అమెరికా సక్సెస్ గురించి గొప్పలు చెప్పుకుంటూ చిన్నప్పటి నుంచే తనకు వందల ఎకరాల భూములు ఉన్నాయని చెప్పుకున్నారని, కానీ, ఆయన స్వయంగా దాఖలు చేసిన 2009 ఎన్నికల అఫిడవిట్‌లో మాత్రం అసలు నిజాన్ని చెబుతోందని మంత్రి పొంగులేటి ఎద్దేవా చేశారు. మరీ కెటిఆర్‌కు ఒక ఎకరం ఉన్న భూమి, వందల ఎకరాలుగా, వేల కోట్ల విలువైన భూములుగా ఎలా మారాయని మంత్రి పొంగులేటి ప్రశ్నించారు. కుటుం బ పాలనలో అక్రమంగా ఆస్తులను కూడబెట్టుకున్న కెటిఆర్ ఇప్పుడు తెలంగాణకు నీతులు చెబుతున్నారని, దెయ్యాలు వేదాలు వల్లిస్తే ఇంతకంటే నమ్మశక్యంగా ఉండేదని ఆయన పేర్కొన్నారు.

## డిసెంబర్ నుంచి 'హార్వర్డ్' కోర్సులు

**హైదరాబాద్:సెప్టెంబర్ 17 :** ప్రపంచ ప్రఖ్యాత 'హార్వర్డ్ యూనివర్సిటీ' హైదరాబాద్‌లో ఔత్సాహికుల కోసం ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కోర్సులను డిసెంబర్ నుంచి అం దించనున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణను 'గ్లోబల్ నాలెడ్జ్ హబ్'గా తీర్చిదిద్దే దిశగా రా ష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని యూకే బిజినెస్ స్కూల్స్ బృందం భేటీలో ఆయన పేర్కొన్నారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో నిర్వహించిన భేటీలో యూకే హౌస్ ఆఫ్ లార్డ్ సభ్యుడు కరణ్ బిలిమోరియా, బ్రిటిష్ కౌన్సిల్ డైరెక్టర్ జనక పుష్పనాథన్, చార్టర్డ్ అసోసియేషన్ ఆఫ్ బిజినెస్ స్కూల్స్ సీఈఓఫ్లోరా హామిల్టన్, బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ ప్రతినిధులతో సహా 30 మంది వివిధ యూకే యూనివర్సిటీ ప్రతినిధులతో సిఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. వివిధ యూకే బిజినెస్ స్కూల్స్‌కు సంబంధిం చిన డీన్‌లు, ఉన్నత స్థాయి అధికారులతో చర్చిస్తూ, విశ్వ విద్యాలయాలకు అవసరాలకు తగ్గట్టు అన్ని రకాలుగా రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సిఎం రేవంత్‌రెడ్డి వారితో తెలిపారు.

# సెమీకండక్టర్ రంగంలో ముందడుగు

(మొదటి పేజీ తరువాయి)

భాగస్వామ్యాలతో సెమీకండక్టర్ విభాగంపై దేశ విశ్వాసం మరింత బలపడింది. ఈ రంగానికి యువతే కీలకం. వారి నైపుణ్యాలను మెరుగుపరచడంపైనే భారత్ ప్రత్యేక దృష్టి సారించింది. చిప్‌ల డిజైన్, తయారీలో యువతకు తగిన శిక్షణ ఇస్తున్నాం. సెమీకండక్టర్ లక్ష్యాలను నెరవేర్చడంలో వారే కీలకం" అని మోడీ అన్నారు. ఇటీవల జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు కూడా భారత్‌పై ప్రపంచ దేశాల విశ్వాసాన్ని ప్రతిబింబించిందని ఆయన గుర్తు చేశారు. సెమీకండక్టర్ ఇండియా-2026 ఈవెంట్ సెప్టెంబర్ 17 నుంచి 19 వరకు ఢిల్లీలో కొనసాగనుంది. 52 దేశాల నుంచి 600 పైగా కంపెనీలు ఈ కార్యక్రమంలో పాల్గొనున్నాయి. కాగా ప్రధాని మోడీ 76 వ ఏట అడుగుపెట్టడంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సహా పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# వచ్చేనెల 1న కృష్ణా బోర్డు సమావేశం

**హైదరాబాద్,సెప్టెంబర్ 17 :** తెలుగు రాష్ట్రాల మధ్య నీటి వాటాల పంపిణీపై కృష్ణా బోర్డు సమావేశం నిర్వహించనుంది. వచ్చేనెల 01వ తేదీన 21వ కృష్ణాబోర్డు సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ మేరకు రెండు రాష్ట్రాల అధికారులకు సమాచారం అందించింది. ఈ మీటింగులో నీటి వాటాలతో పాటు వివిధ ప్రాజెక్టులపై చర్చించే అవకాశం ఉంది. ఎల్ నినో నేపథ్యంలో ప్రాజెక్టుల్లో ప్రస్తుతం ఉన్న నీటిని కేవలం తాగునీటికే వాడుకోవాలని ఇప్పటికే బోర్డు స్పష్టం చేసింది. ఈ నెల 4న త్రీమెంబర్ కమిటీ మీటింగ్‌లో 50:50 నిష్పత్తిలో నీళ్లను పంచాలని మన రాష్ట్రం డిమాండ్ చేయగా ఎపి ఎప్పటిలాగానే 66:34 రేషియోలో పంచాలని సూచించింది.

# పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఓటర్ షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్,సెప్టెంబర్ 17 :** రాష్ట్రంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితా షెడ్యూల్ విడుదలైంది. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు హైదరాబాద్-రంగారెడ్డి, వరంగల్-ఖమ్మం ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఓటరు జాబితా షెడ్యూల్‌పై తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రెండు నియోజకవర్గాల్లో ఎమ్మెల్సీలు వాణిదేవి, తీన్మార్ మల్లన్న పదవి కాలం మార్చి 2027 నాటికి ముగియనుందని తెలిపారు. 2026 నవంబర్ 1ని ఓటరు నమోదుకు అర్హత తేదీగా పరిగణనలోకి తీసుకున్నామని చెప్పారు. పట్టభద్రుల ఓట్ల నమోదు కోసం ఈ నెల 20న ఎన్నికల కమిషన్ పబ్లిక్ నోటీసు ఇవ్వనుందనీ, నవంబరు 6 వరకు ఓటరు దరఖాస్తులు స్వీకరించనుందని తెలిపారు. డిసెంబర్ 30న పట్టభద్రుల తుది ఓటర్ల జాబితా విడుదల చేయనున్నామని తెలిపారు. గతంలో ఓటున్న వారు కూడా మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఫారం-18తో పాటు ధ్రువీకరించిన విద్యార్హత పత్రాలు సమర్పించాలన్నారు.ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు సీఈఓ తెలంగాణ వెబ్‌సైట్‌లో అవకాశం ఉందని చెప్పారు. ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, డిజిగ్నేటెడ్ అధికారుల వద్ద ఆఫ్‌లైన్‌లోనూ దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే పోస్టు ద్వారా కూడా ఫారం-18 దరఖాస్తుల సమర్పణకు అవకాశం కల్పించినట్టు పేర్కొన్నారు.**ఓటర్ షెడ్యూల్ వివరాలు...** 1). సెప్టెంబర్ 28న ఓటర్ల నమోదు ప్రక్రియకు నోటిఫికేషన్ 2). నవంబర్ 1, 2026 అర్హత తేదీగా ఓటర్ల జాబితా తయారీ 3).నవంబర్ 6 వరకు ఫారం-18 దరఖాస్తుల స్వీకరణ 4).నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల 5).నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు అభ్యంతరాల స్వీకరణ 6). డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రచురణ

# కేసీఆర్ కుటుంబ ఆస్తులపై విచారణ జరగాల్సిందే..

(మొదటి పేజీ తరువాయి)

మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. 2004, 2009 ఎన్నికల అఫిడవిట్లలో కేసీఆర్‌కు భూములు లేవని పేర్కొన్నారని, కానీ 2014 నాటికి 35 ఎకరాలు, 2018లో మరింత పెరిగి, 2023 నాటికి 53 ఎకరాలు ఉన్నట్లు చూపించారని వివరించారు.2023 నాటికి కేటీఆర్ కుటుంబ పేరిట 123 ఎకరాలు వచ్చాయని, 2026 నాటికి కేటీఆర్ 67 ఎకరాలు కొనుగోలు చేశారని తెలిపారు. సమర్పించిన అఫిడవిట్లకు, అసలు ఆస్తులకు ఎక్కడా పొంతన లేదని, తెలంగాణలో గజం భూమి లేని పేదలు ఎందరో ఉండగా కేసీఆర్ కుటుంబానికి ఇన్ని భూములు ఎక్కడి నుంచి వచ్చాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ కుటుంబం వద్ద ఉన్న భూములపై కచ్చితంగా సమగ్ర విచారణ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. తాము వారిని బదనామ్ (ప్రతిష్ట దిగజార్చడం) చేయడానికి ఈ విషయాలు మాట్లాడటం లేదని, సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడిన తర్వాత రాష్ట్రంలోని దళితులు, బీసీ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోందని అన్నారు.జన్వాడ ఫామ్‌హౌస్ తనది కాదని కేటీఆర్ అంటున్నారని, కానీ ఆయన అక్కడే ఉంటున్నట్లు తమకు సమాచారం ఉందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఆ ఫామ్‌హౌస్‌ను నిర్మించారని ఆరోపించారు. అయితే, ప్రభుత్వం ఎవరి ప్రైవేట్ ఆస్తులను లాక్కునే ఉద్దేశంతో లేదని స్పష్టం చేశారు.22ఏ నిషేధిత జాబితా విషయంలో ఎక్కడో ఒకచోట అధికారుల తప్పిదం ఉండి ఉండవచ్చని, దానిపై కూడా విచారణ జరుగుతోందని చెప్పారు. ఈ నిబంధనను ముఖ్యమంత్రిగానీ, మంత్రులుగానీ తమ స్వార్థం కోసం పెట్టలేదని స్పష్టం చేశారు.స్పీకర్ తల్లిపై బీఆర్ఎస్ నేతలు వాడిన భాష ఏమాత్రం మంచిది కాదని హితవు పలికారు. పోలీసుల పట్ల బీఆర్ఎస్ నాయకులు వ్యవహరించిన తీరును తప్పుబట్టారు. గతంలో కేసీఆర్ ఢిల్లీలో ఉన్న ఇంటికి, ప్రగతి భవన్‌కు బుల్లెట్ ప్రూఫ్ తలుపులు ఏర్పాటు చేసుకున్న తీరును గుర్తుచేశారు.అలాగే రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ గణనీయంగా పెరిగిందని, గతంలో పనిచేసిన ఇంచార్జ్‌లు కూడా బాగానే పనిచేశారని ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ కొనియాడారు.

# నా దేవాలయ సందర్శనను వక్రీకరించారు

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోవాలని న్యాయస్థానాన్ని కోరారు. ఇందుకు సంబంధించిన వీడియో ఆధారాలను, పత్రికల్లో వచ్చిన ప్రకటనలను పెన్‌డ్రైవ్‌ల ద్వారా న్యాయమూర్తికి అందజేశారు. గత నెలలో కుటుంబ సభ్యులతో కలిసి హరీశ్‌రావు కర్ణాటకలోని కొల్లూరు మూకాంబికా దేవి ఆలయాన్ని సందర్శించుకున్న విషయం తెలిసిందే. ఈ ఆధ్యాత్మిక పర్యటనను కాంగ్రెస్ నేతలు ఉద్దేశపూర్వకంగా వక్రీకరించారని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణలో వర్షాలు పడకూడదని కోరుకుంటూ క్షుద్రపూజలు చేశారంటూ మహేశ్‌గౌడ్, అద్దంకి దయాకర్‌లు గాంధీ భవన్ వేదికగా, మీడియాతోపాటు సోషల్ మీడియాలో పచ్చి అబద్ధాలు ప్రచారం చేశారని పేర్కొన్నారు.రాజ్యాంగబద్ధమైన, బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు, కేవలం రాజకీయ దురుద్దేశంతో వ్యక్తి వ్యక్తిత్వాన్ని, ఆయన విశ్వాసాలను కించపరిచేలా వ్యవహరించడాన్ని తీవ్రంగా పరిగణించామని తెలిపారు.పూజలను కూడా రాజకీయ బురద చల్లడానికి వాడుకోవడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కల్పిత ఆరోపణలపై గత నెలలోనే తన న్యాయవాదుల ద్వారా ఆ ఇద్దరు నేతలకు లీగల్ నోటీసులు పంపామని తెలిపారు. తాము చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, బేషరతుగా బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఆ నోటీసుల్లో డిమాండ్ చేశామని పేర్కొన్నారు. మహేశ్‌కుమార్ గౌడ్‌కు వచ్చిన నోటీసును కనీసం తీసుకోకుండా ఉద్దేశపూర్వ కంగా తిరస్కరించారనీ, అద్దంకి దయాకర్ వ్యాఖ్యలను సమర్థించుకుంటూ పొంతన లేని సమాధానం ఇచ్చారని వివరించారు. వారు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకునే అవకాశం ఇచ్చినా సద్వినియోగం చేసుకోలేదనీ, న్యాయస్థానం ద్వారానే తగిన గుణపాఠం చెప్పించాలనే ఉద్దేశంతో కోర్టును ఆశ్రయించామని తెలిపారు.

## ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుక ఘనంగా నిర్వహించిన బిజెపి శ్రేణులు



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం సెప్టెంబర్ 17**పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం భీమవరం గ్రామంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పుట్టినరోజు వేడుకలు మండల అధ్యక్షులు కరక పవన్ కుమార్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు దేశ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతూ 25 సంవత్సరాలు ప్రజాసేవను పూర్తి చేసుకున్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారికి దీర్ఘాయుష్షు ఆయు ఆరోగ్యాలు కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి జన్మ దిన సందర్భంగా ప్రజాసేవలో 25 ఏళ్ల పరిపాలన చారిత్రాత్మక ప్రస్థానానికి గుర్తుగా దేశవ్యాప్తంగా నెల రోజులపాటు సేవా సంకల్ప అభియాన్ పేరుతో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు జరిగే సేవా కార్యక్రమాల్లో బాగా స్వాముల కాలనీ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నోముల రామారావు. పాయం .వెంకయ్య హాజరయ్యారు గ్రామాలలో పార్టీ అభివృద్ధికి మన ఊరు మన జెండా కార్యక్రమం లో భాగంగా బిజెపి పతాక ఆవిష్కరణ జెండా ఎగరవేశారు కార్యకర్తలకు గ్రామాలలో పార్టీ అభివృద్ధి ఉద్దేశించి సంక్షేమ పథకాల గురించి గ్రామాలలో తెలియపరచాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు నోముల.సత్యనారాయణ జిల్లా కార్యదర్శి మహిళా మోర్చా అధ్యక్షురాలు సోయం. సుధారాణి .ప్రధాన కార్యదర్శి పాయం. వెంకన్న బాబు చూడబోయిన .వెంకన్న యువమోర్చా అధ్యక్షులు పూణెం .సురేష్ దళిత మోర్చా అధ్యక్షులు కొవ్వల రాజా బీవీఎస్ నారాయణ ఉపాధ్యాయులు పూణెం. ప్రసాద్. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## శాయంపేట మండల కేంద్రంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ ఉత్సవాలు



**ప్రజావాణి శాయంపేట** నాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి తోనే నేడు ప్రజాపాలన సాధించుకున్నామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. గురువారం ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా శాయంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుచ్చిరెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ ఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తికి త్యాగాలకు ప్రతీకగా సాధించుకున్న విజయం ఈరోజు మనం అనుభవిస్తున్న ప్రజాస్వామ్యం అని తెలిపారు. తెలంగాణలో ప్రజా పాలనను బలోపేతం చేస్తూ అభివృద్ధి సంక్షేమ కోసం ఐక్యంగా ముందుకు సాగుదాం అని అన్నారు మండల ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు , చిందం రవి, కుసుమ శరత్ బాసని ప్రకాష్ హైదర్ చింతల రవి పాల్, లడే రాజ్ కుమార్ మామిడిపల్లి సాంబయ్య శంకరాచారి బూర రమేష్ రాజేందర్, వరదరాజు, కట్టయ్య, , రఫీ, సుదర్శన్ అనిల్ మార్కండేయ, పత్తి శీను, దిలీప్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

## హుజురాబాద్ లో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ



**హుజురాబాద్ ప్రజావాణి న్యూస్ :** హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ సుహాసిని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రజా పాలన లక్ష్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,నర్సులు, ఆశా కార్యకర్తలు,కార్పొరేటర్లు,మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ పంట సర్వేలో రైతులు (డి సి ఎస్) నమోదు చేసుకోవాలి.

- మండల వ్యవసాయ శాఖ అధికారి బూరెల రామకృష్ణ



**మద్దూరు సెప్టెంబర్ 17, ప్రజా వాణి,**మండలంలోని రైతులందరూ తాము సాగు చేస్తున్న పంట వివరాలు తప్పనిసరిగా డిజిటల్ పంట సర్వేలో డి సి ఎస్ లో నమోదు చేసుకోవాలని మద్దూరు మండల వ్యవసాయ శాఖ అధికారి బూరెల రామకృష్ణ రైతులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని లద్నూరు గ్రామంలో డిజిటల్ క్రాఫ్ట్ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే నిర్వహించే సమయంలో రైతులందరూ తప్పకుండా స్థానికంగా అందుబాటులో ఉండి సర్వేలకు పూర్తి సమాచారం అందించాలన్నారు. సర్వేనెంబర్ ప్రకారంగా రైతులు ఏ పంట వేశారు డిజిటల్ గా ఆన్లైన్ లో నమోదు చేయబడుతుందన్నారు.. భవిష్యత్తులో ప్రభుత్వం చేపట్టే కొనుగోలులో ఇతర సంక్షేమ పథకాల అమలు చేసేందుకు ఈ పంట నమోదు వివరాలే ప్రమాణికంగా తీసుకోబడటం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు అందరూ సద్వినియోగం చేసుకుని తమ పంటలు కచ్చితంగా నమోదు చేసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో రైతులు, లక్ష్మారెడ్డి ,పద్మా రెడ్డి వీరన్న ప్రైవేట్ సర్వేయర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఖానాపూర్‌లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 17, ప్రజావాణి:**తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖానాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సంగెం అరుణ గట్టయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఖానాపూర్ గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని సర్పంచ్ అరుణ గట్టయ్య పేర్కొన్నారు.

# ఉద్దాన సమస్యలు పై ఉద్యమాలు నడిచాయి

- ప్రస్తుతం ఉద్యమాలు ఆగిపోయాయి
- కేంద్ర నిర్ణయాలతో ఇక్కడ నిలిచి పోయాయి..
- ఉద్దానపు జీడి పంటకు మద్దతు ధర ఏది?ఎక్కడ
- ఉద్యమ కారులు సత్తా లేదని తూతూ మంత్రపు చర్యలతో తప్పుకు తిరుగుతున్న పాలకులు..

**పలాస ప్రజావాణి ప్రతినిధి** ఉద్యమాలకు పుట్టినిల్లుగా ఉన్న ఉద్యాన వనము లాంటి ఉద్దానములో విప్లవ కారులుమౌనము ఎందుకో? అనీ ఇక్కడి చర్చ జరుగుతుంది. నిజానికి పీపుల్స్ వార్ పార్ట్ నించి మావోయిస్టు పార్టీగా మారిన.తర్వాత ఇక్కడ ఉద్దానం లో నీ జీడీ పంటకు మద్దతు ధర కోసము ఉద్యమాలు జరిగాయి . ఎందుకు ఆనాటి పీపుల్స్ వార్ పార్టీ అలాగే మావోయిస్టు పార్టీ ఇక్కడ ఉద్యమాలు చేసాయి.పాలుకు లు ఒత్తిళ్లకు అలాగా అర్ధిక ప్రలోభాలకు లొంగీ పోయారన్న విమర్శలు ఉన్నాయి. శ్రీకాకుళ నక్సల్బరీ ఉద్యములో వీరులు ఎందరో మృతి చెందినట్లు సర్కార్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అయితే పార్టీని అబాస్ పాలు చేయలేదని మాజీ విప్లవ కారులు తప్పు పడుతున్నారు.

ఆనాడు ఉద్దాన ప్రాంత ప్రజలకు ప్రధాన జీవనాధారమైన జీడి పంటకు తగిన మద్దత్తు ధర కోసం రెండు దశాబ్దాలుగా ఉద్యమాలు చేస్తున్నప్పటికీ పాలకులు

తూతూ మాత్రం చర్యలతో తప్పించుకుంటున్నారని రైతు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. 1986లో పీపుల్స్ వార్ పార్టీ నాయకత్వంలో ఉద్దానం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జీడి గిట్టుబాటు ఉద్యమం పెద్ద ఎత్తున జరిగింది. భారీ నిరసన కార్యక్రమాలకు స్పందించి అప్పటి ప్రభుత్వం గిట్టుబాటు ధరతో పాటు అక్కుపల్లి, రట్టి, బహడ పల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.. ఆపోరాట ఫలితం ఏడాది కే పరిమితం అయ్యిందని ఆనాటి ఉద్యమకారులు




తెలిపారు.అలాగే 1996 లో అదే పీపుల్స్ వార్ పార్టీ నేతృత్వంలో టెక్కలి డివిజన్ రైతాంగ కమిటీ ఆధ్వర్యంలో జీడి పిక్కల మద్దతు ధరపై పెద్ద ఉద్యమం జరిగింది.

ఆ పోరాటంలో భాగంగా కొందరు వ్యాపారస్థులు కాశీబుగ్గలోని రైస్ మిల్లు, సినిమాహాల్ లు నిరసనలో భాగంగా ధ్వంసం చేసిన సందర్భాలూ ఉన్నాయి

అయినా అటు ప్రభుత్వం గాని ఇటు జీడి వర్తకుల సంఘం గాని మద్దత్తు ధరపై న్యాయం చేయకపోవడంతో పలాస లోనే ఐదుగురు వ్యాపారస్తులను పీపుల్స్ వార్ పార్టీ కిడ్నాప్ చేసి మద్దతు ధరను సాధించుకున్నారని అప్పటి పోరాటంలో పాల్గొన్న రైతులు తెలిపారు. ఈ పోరాటంలో భాగంగా పలాస కాజ్యు అసోసియేషన్ హాల్లో జీడి వ్యాపారస్తులతో టెక్కలి డివిజన్ సంఘ నాయకులు గిట్టుబాటు ధరపై చర్చలు జరిపారు. ఈ సందర్భంలోనే 53 మంది రైతులను అప్పటి ప్రభుత్వము అదుపులోకి తీసుకుంది. ఆ సంఘములో పీపుల్స్ వార్ కు చెందిన కొందరు ఉన్నారన్న అనుమానంతో అరెస్టు చేశారని ఆనాటి ఉద్యమలో పాల్గొన్న వారు తెలిపారు. అయితే ఆ పోరాట ఫలితం ఏడాది కే పరిమితం అయ్యిందని చెప్పక తప్పదు.

ఉద్దానములో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి

మావోయిస్టు పార్టీ కార్య కలపాలు. నిలిచి పోయాయి




శ్రీకాకుళం జిల్లాలో దాదాపు 60 వేల ఎకరాల్లో జీడి సాగు జరుగుతుండగా, అందులో ఉద్దాన ప్రాంతమైన వజ్రపుకొత్తూరు, పలాస, మందస, కవిటి, కంచిలి, సోంపేట, ఇచ్ఛాపురం మండలాల్లోనే 45 వేల ఎకరాల్లో జీడి తోటలున్నాయని జిల్లా ఉద్యానవనశాఖ లెక్కలు తెలుపుతున్నాయి.ఎకరాకు కనిష్ఠంగా 250.. గరిష్ఠంగా 400 కిలోల పిక్కల దిగుబడి ఉంటుందని అంచనా.జీడి పంటపై ఆధారపడి కనీసం లక్ష కుటుంబాలు జీవిస్తున్నాయి. జీడి పంట చేతికి రావాలంటే నవంబర్ నుంచి మే నెల వరకు కష్టపడాలి. తోట వేసింది మొదలు ఎరువులు, క్రిమి సంహారక మందులు, ప్రోనింగ్ (కొమ్మలు కత్తిరించడం), పిక్క ఏరడం వంటి పనులు చేయాలి. వాటన్నింటికి కూలీలు అవసరమవుతారు. వీటన్నింటికి లెక్కలేస్తే ఎకరాకు రూ. 30 వేలకు పైగానే పెట్టుబడి అవుతుందని రైతులు తెలిపారు.. అన్ని సవ్యంగా జరిగితే ఎకరాకు మూడు నుంచి నాలుగు బస్తాల జీడిపిక్క చేతికొస్తుందిని చెప్పారు..ఆరుగాలము ఇంటిల్ల పాది శ్రమ పడిన శ్రమకు తగిన ఫలితం లేకుండా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.80 కేజిల జీడి పిక్కల బస్తా 16 వేలు రూపాయలకు కొనుగోలు చేయాలని అలాగే ఇక్కడ జీడి బోర్డు ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతు సంఘాలు కోరుతున్నాయి.ఇప్పటికైనా జీడి పంటకు మద్దత్తు ధర లభిస్తుందో లేదో వేచి చూడాల్సి ఉంది...

# రైతుద్రోహి చంద్రబాబు..

- తీవ్ర కరువుతో రైతుల వలసలు..
- రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకా ష్ రెడ్డి
- జలదీక్షకు పోలీసుల అడ్డంకి... వైఎస్సార్‌సీపీ కార్యాలయానికి తరలిన దీక్ష.
- వేలాదిగా తరలివచ్చిన రైతులు...సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్) మద్దతు
- పేరూరు డ్యాంతో పాటు నియోజ కవర్గంలోని చెరువులన్నింటికీ నీళ్లివ్వాలని డిమాండ్

**అనంత పురం బ్యూరో సెప్టెంబర్ 17 ప్రజా వాణి** రాప్తాడు నియోజకవర్గంలో రైతుల సమస్యలపై రాజకీయ పోరాటం మళ్లీ వేడెక్కింది. పేరూరు డ్యాంతో పాటు నియోజకవర్గంలోని చెరువులన్నింటినీ నింపాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం అనంతపురంలో జలదీక్ష నిర్వహించారు. హంద్రీనీవా సీఈ కార్యాలయం ఎదుట దీక్షకు ఏర్పాట్లు చేయగా పోలీసులు అడ్డుకున్నారు. అనుమతులు లేవని, టెంట్లు ఏర్పాటు చేయవద్దని పోలీసులు పేర్కొన్నారు.

దీంతో దీక్షా శిబిరాన్ని పక్కనే ఉన్న వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయానికి తరలించారు. అక్కడే దీక్ష కొనసాగించారు. కార్యక్రమానికి రాప్తాడు నియోజకవర్గం నుంచి రైతులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వామపక్ష పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. పేరూరు నింపితే.. మేం ఎన్నికల్లో పోటీ చేయం జలదీక్షలో ప్రకాష్ రెడ్డి చేసిన సవాల్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పేరూరు డ్యాంతో పాటు రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీళ్లిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో తాము పోటీ చేయబోమని ప్రకటించారు. ప్రభుత్వానికి, ఎమ్మెల్యే పరిటాల సునీతకు ఈ సవాల్ చేస్తున్నట్లు తెలిపారు. 'మాట తప్పం.. మేము వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వారసులం' అని అన్నారు. రైతులపై ప్రేమ ఉంటే పేరూరు డ్యాంను నింపాలని కోరారు.నియోజకవర్గంలోని ప్రతి చెరువుకూ నీళ్లివ్వాలని డిమాండ్ చేశారు. అలా చేస్తే రాజకీయంగా తాము ఎక్కడా అడ్డురామని స్పష్టం చేశారు.రైతుల సమస్య పరిష్కారమే తమ ప్రధాన డిమాండ్ అని పేర్కొన్నారు.ఉమ్మడి అనంతపురం జిల్లాలో బోర్లు, చెరువులు ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రకాష్‌రెడ్డి అన్నారు. పంటలు నష్టపోతున్నాయని, పొలాలు బీటలు వారుతున్నాయని తెలిపారు. పశుగ్రాసం అందుబాటులో లేక పశువులను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. చెరువుల్లో నీళ్లు లేకపోతే భూగర్భ జలాలు ఎలా పెరుగుతాయని ప్రశ్నించారు.రైతులకు సాగునీరు,




పశువులకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళిక అవసరమన్నారు. పేరూరు డ్యాంకు నీటిని విడుదల చేయడంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారానికి నీటి లభ్యతను పెంచాలని కోరారు.హంద్రీనీవా కాలువకు చేపట్టిన లైనింగ్ పనులపై ప్రకాష్‌రెడ్డి విమర్శలు చేశారు. లైనింగ్ కారణంగా భూగర్భ జలాలపై ప్రతికూల ప్రభావం పడుతోందని ఆరోపించారు. గతంలో తాము ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. నీటి విడుదల, వినియోగంపై సమగ్రంగా సమీక్ష చేయాలని కోరారు. గతేడాది జిల్లాకు 56 టీఎంసీల నీటిని తీసుకొచ్చామని ప్రజాప్రతినిధులు చెబుతున్నారని గుర్తుచేశారు. అయితే పేరూరు డ్యాంకు ఎందుకు నీటిని విడుదల చేయలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో పేరూరు డ్యాంకు రెండు టీఎంసీల నీటిని కేటాయిస్తూ జీవో ఇచ్చారని తెలిపారు. ఆ నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తుంగభద్ర డ్యాం నుంచి పీఏబీఆర్ డ్యాంకు నీటిని విడుదల చేయాలని ప్రకాష్



రెడ్డి కోరారు. అక్కడి నుంచి కుడికాలువ కింద ఉన్న చెరువులకు నీటిని అందించాలని డిమాండ్ చేశారు. హంద్రీనీవా ద్వారా పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకురావాలని కోరారు. హంద్రీనీవా కాలువ కింద ఉమ్మడి జిల్లాలోని చెరువులన్నింటినీ నింపాలని అన్నారు. ఈ డిమాండ్లతోనే శాంతియుతంగా జలదీక్ష చేపట్టినట్లు తెలిపారు. రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. నీటి లభ్యత పెరిగితే వ్యవసాయంతో పాటు పశుపోషణకు కూడా ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాల కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నందుకే తనకు దీక్షలు గుర్తొచ్చాయని పరిటాల సునీత చేసిన విమర్శలను ప్రకాష్‌రెడ్డి తిప్పికొట్టారు. రైతుల సమస్యలపై గత రెండున్నరేళ్లుగా పోరాటాలు చేస్తున్నామని చెప్పారు. పెనుకొండలో జరిగిన ఘటనల నుంచి ఇప్పటివరకు వివిధ సమస్యలపై ఆందోళనలు కొనసాగిస్తున్నామని తెలిపారు.తనపై, తన కుటుంబ సభ్యులపై 19 కేసులు నమోదయ్యాయని ఆరోపించారు. ప్రజల తరఫున గొంతెత్తుతున్నందుకే కేసులు పెట్టారని విమర్శించారు. అయినా రైతుల సమస్యలపై వెనక్కి తగ్గేది లేదన్నారు.జలదీక్షకు సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్) నాయకులు మద్దతు తెలిపారు.

రాప్తాడు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు కూడా భారీగా హాజరయ్యారు. దీక్షా శిబిరం రైతులు, నాయకులతో కిక్కిరిసింది.రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. పేరూరు డ్యాం, హంద్రీనీవా, పీఏబీఆర్ నీటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. రైతుల సమస్యలపై ఐక్యంగా పోరాడాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. పోరాటాల ద్వారానే ప్రభుత్వం దృష్టికి సమస్యలను బలంగా తీసుకెళ్లగలమని వారు పేర్కొన్నారు. హంద్రీనీవా సీఈ వెంకటరత్నంను కలిసి వినతిపత్రం అందజేశారు. పేరూరు డ్యాంకు నీటిని విడుదల చేయాలని కోరారు. రాప్తాడు నియోజకవర్గంలోని చెరువులను నీటితో నింపాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య...

- జనగామ జిల్లా కేంద్రంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు.

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 17 జిల్లా ప్రతినిధి**జనగామ జిల్లా కేంద్రం లోని కలెక్టర్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గురువారం రోజున నిర్వ హించిన కార్యక్రమంలో ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య పాల్గొని జాతీయజెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. దేశం , రాష్ట్రం కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులను స్మరించు కుంటూ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన విద్యార్థినీ విద్యార్థుల యొక్క సాంస్కృతిక కార్య క్రమాలను బీర్ల ఐలయ్య వీక్షించారు. తెలంగాణ సంస్కృతి , సంప్ర దాయాలు , చరిత్ర , ప్రజల జీవన విధానాన్ని ప్రతి బింబించేలా




కళా కారులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్య క్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి , సంక్షేమ కార్య క్రమాలను వివరించారు. ప్రజలకు మెరుగైన పాలన అందించడంతో పాటు పేదలు , రైతులు , మహి ళలు , యువత , విద్యా ర్థులు , బడుగు బల హీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తూ పలు కార్యక్రమాల ను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలు , సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కారం చూపే విధంగా ప్రజా పాలన కొనసాగు తోందని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు



సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిం చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి , ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడు తున్న కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందని బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. ప్రజల భాగ స్వామ్యంతో తెలంగాణను మరింత అభివృద్ధి పథం లో ముందుకు తీసుకె ళ్లేందుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికారులు , ప్రజాప్రతినిధులు , పోలీసు అధికారులు , సిబ్బంది , వివిధ శాఖల అధి కారులు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ,స్వాతంత్ర్యాల కోసం ఉద్యమ చరిత్రను భావితరాలకు అందించాలి...

● గండ్ర జ్యోతి



**ప్రజావాణి శాయంపేట భూపాలపల్లి** తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో వరంగల్ జిల్లా మాజీ జడ్పీ చైర్‌పర్సన్, భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు జాతీయ సమైక్యతా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ
సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక చారిత్రాత్మకమైన రోజని అన్నారు.నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడానికి ప్రజలు చేసిన పోరాటాలు, త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్వేచ్ఛ, హక్కుల కోసం పోరాడిన అమరవీరులకు ఈ సందర్భంగా నివాళు లర్పించారు.మరి ఆనాడు పరకాల గడ్డపై జరిగిన పోరాటంలో అమరులైన వీరుల త్యాగాలను గుర్తుచేస్తూ, పరకాల పోరాటాన్ని రెండో జలియన్ వాలాబాగ్‌గా అభివర్ణిస్తారని తెలిపారు. తెలంగాణ సాధన కోసం 1969లో జరిగిన ఉద్యమం, 2001లో కేసీఆర్ నాయకత్వంలో ప్రారంభమైన మలిదశ ఉద్యమం, తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పోరాటాన్ని, వారి స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఏకమై రాష్ట్రాన్ని సాధించుకున్న విషయాన్నీ గుర్తు చేశారు.ప్రజలు చైతన్యవంతులై తలుచుకుంటే ఏ ఉద్యమమైన బలపడుతుందని,ప్రజా ఉద్యమాల స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందా..?,
ఇవ్వాళా ఈ ప్రజాపాలనలో రైతులకు సంతోషం ఉందా..? మహిళలకు భద్రత, స్వావలంబన కలుగుతున్నాయా...? యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయా. పేదలకు సంక్షేమం అందుతోందా గ్రామాల్లో అభివృద్ధి జరుగుతోందా ఒక్కసారి ప్రజలు గమనించాలని కోరారు.
బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకగా నిలిచి, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం నిరంతరం పోరాడుతుందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని అన్నారు.అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ,యువతలో చైతన్యాన్ని పెంపొందించి ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.

## హుజూరాబాద్‌లో షాకింగ్ ఘటన.. అర్ధరాత్రి ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లో గురుకుల విద్యార్థులు కలకలం



**హుజురాబాద్ ప్రజావాణి న్యూస్ :** హుజురాబాద్ పరిధిలోని బోర్నపల్లి శివారులో కొనసాగుతున్న వీణవంక మహాత్మా జ్యోతిబా ఫూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల పర్యవేక్షణా లోపాలు, భద్రతా వైఫల్యాలకు నిలయంగా మారింది. విద్యార్థులు వరుసగా బయటకు వెళ్లిపోతున్నా యాజమాన్యం తీరు మారకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.మంగళవారం అర్ధరాత్రి ఇద్దరు విద్యార్థులు గేటు దాటి పట్టణంలోని ఓ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ వద్ద తిరుగుతుండగా కొందరు స్థానికులు గమనించారు. గురుకులంలో రాత్రి భోజనం పెట్టలేదా? లేక పెట్టిన తిండి బాగోలేక ఆకలి తాళలేక అర్ధరాత్రి వేళ ఫాస్ట్‌ఫుడ్ కోసం బయటకు వచ్చారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాల్సిన యాజమాన్యం, నాసిరకం భోజనంతో విద్యార్థుల కడుపు మారుస్తోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వారిని గమనించిన స్థానికులు ఆరా తీసి, తిరిగి గురుకులానికి తీసుకొచ్చి అప్పగించారు. పాఠశాల ఆవరణలోని సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలిస్తే విద్యార్థులు బయటకు వెళ్లింది, తిరిగి వచ్చింది స్పష్టమవుతుందని తల్లిదండ్రులు చెబుతున్నారు. నిఘా నేత్రాల ఆధారంగా బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. "కాపలా కాయాల్సిన భద్రతా సిబ్బంది నిద్రిస్తున్నారా? అర్ధరాత్రి వేళ విద్యార్థులు బయటకు ఎలా వెళ్లారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.రాత్రి 11 గంటల సమయంలో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ వద్ద కనిపించిన విద్యార్థులను స్థానికులు తీసుకొచ్చి గురుకులంలో అప్పగించిన ఘటనపై ప్రిన్సిపాల్ సంపత్‌ను " వివరణ కోరగా.. ఆయన దాటవేత ధోరణి ప్రదర్శించారు. "అలాంటిదేమీ లేదు.. వారు మా విద్యార్థులు కారు" అంటూ బాధ్యతారాహిత్యంగా సమాధానమిచ్చి చేతులు దులుపుకునే ప్రయత్నం చేశారువరుస ఘటనలతో ఆందోళన..గన్ముక్కుల గ్రామానికి చెందిన ఆరో తరగతి విద్యార్థి బొంగోని స్నితన్ వేకువజామున పాఠశాల నుంచి తప్పించుకుని రోడ్డుపై వాహనదారులను లిఫ్ట్ అడిగి ఇంటికి వెళ్లిపోతుండగా తల్లిదండ్రులు గుర్తించి చేరదీశారు. సిబ్బంది వేధింపులు తాళలేక పదో తరగతి విద్యార్థి శశాంక్ పాఠశాల నుంచి పారిపోయి పట్టణంలోని బస్టాండ్ వద్ద కనిపించాడు. గతంలో సీసీ కెమెరాల పేరిట విద్యార్థులను వేధించారని, ప్రిన్సిపాల్ విద్యార్థులతో కాళ్లు మొక్కించుకున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.
హెచ్ఆర్ఏ తీసుకుంటూ.. విధులు గాలికొదిలేసి!
నిబంధనల ప్రకారం రాత్రివేళల్లో గురుకులంలోనే ఉండి పర్యవేక్షించాల్సిన వార్డెన్, ఉపాధ్యాయులు ఇళ్లకు వెళ్లిపోతున్నారని తల్లిదండ్రులు మండిపడుతున్నారు. ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో ఇంటి అద్దె భత్యం (హెచ్ఆర్ఏ) పొందుతూ బాధ్యతలు విస్మరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రహరీ గోడ లేదంటూ సాకులు చెప్పడం మానుకొని, నిరంతర పర్యవేక్షణ చేపట్టడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

● పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ప్రజా పాలన దినోత్సవం వేడుకలు.
● జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్





**రాజన్న సిరిసిల్ల, ప్రజావాణి** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి. గితె కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ భారతదేశంలో విలీనమైన సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.జిల్లాలో రైతు భరోసా కింద రూ.149 కోట్లకు పైగా, రైతు రుణమాఫీ కింద రూ.370 కోట్లకు పైగా నిధులు అందించినట్లు తెలిపారు. కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి, మహాలక్ష్మి వంటి పథకాలతో ప్రజలకు ప్రయోజనం కల్పిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద 7,088 ఇళ్లు మంజూరు కాగా, 3,797 గృహాలు పూర్తయ్యాయని తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులకు భారీగా నిధులు మంజూరు చేసి పనులు వేగంగా కొనసాగిస్తున్నామన్నారు.
సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఊతమిస్తూ ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తి ఆర్డర్ల ద్వారా వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు. నేతన్న పొదుపు, భద్రత పథకాల ద్వారా కార్మికులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులు, వైద్య రంగంలో మెరుగైన సేవలు, యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు సిబ్బంది, మీడియా ప్రతినిధులు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో చేస్తున్న కృషిని అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ చైర్మన్లు జిందం కళ, పుల్కం రాజు, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్వో జయశ్రీ, ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కేఎస్‌బీ కుమారి, డీఎస్పీలు నాగేంద్రాచారి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సింహ గర్జన సభను విజయవంతం చేయాలి

● తంగళ్లపల్లి మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం సమావేశం



**తంగళ్లపల్లి ప్రజావాణి సెప్టెంబర్ 17** ముదిరాజులను ప్రస్తుతం ఉన్న బీసీ (డి) నుంచి బీసీ (ఏ )లోకి మార్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న సిరిసిల్లలో నిర్వహించనున్న ముదిరాజ్ సింహ గర్జన సభను విజయవంతం చేయాలని తంగళ్లపల్లి మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల అధ్యక్షుడు శ్రీశైలం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి సభకు పెద్ద సంఖ్యలో ముదిరాజులు తరలిరావాలని కోరారు.ఈ సమావేశానికి జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చొక్కాల రాము, మాజీ జెడ్పీటీసీ కోడి అంతయ్య, జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు పబ్బాల దేవరాజు, జిల్లా ఫిషరీస్ డైరెక్టర్ కూనవేని పరుశరాములు, తంగళ్లపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రంగు అంజయ్యతో పాటు ముదిరాజ్ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలి

● దండేపల్లి పోలీస్‌స్టేషన్‌లో అంబేద్కర్‌వాదుల ఫిర్యాదు



**దండేపల్లి, సెప్టెంబర్ 17 (సక్రమ ప్రజావాణి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్న హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ దండేపల్లి మండల అంబేద్కర్ వాదులు గురువారం దండేపల్లి పోలీస్‌స్టేషన్‌లో సబ్‌ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్‌పై అవమానకర వ్యాఖ్యలు చేయడం, ఆయనపై తప్పుడు ప్రచారం చేయడం ఖండనీయమన్నారు. ఈ నెల 18న అంబేద్కర్ రాజ్యాంగం రాయలేదంటూ తప్పుడు కథనాలతో పుస్తకాన్ని విడుదల చేయనున్నట్లు పేర్కొంటూ, దాని వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజల ఆత్మగౌరవం దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా బాధ్యులపై, వారికి మద్దతు ఇస్తున్న వారిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.ఫిర్యాదు చేసిన వారిలో ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు గోళ్ల రాజమల్లు, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు లింగంపల్లి బాపు, రజక సంఘం జిల్లా అధ్యక్షులు కట్టుకూరి రాజన్న, నేతకాని సంఘం మండల అధ్యక్షులు జాడి ఇసాకర్ శేఖర్, ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, మాల సంఘం మండల అధ్యక్షులు మ్యాడ దయాకర్, బచ్చల సుభాష్, దూట సాయికుమార్, రాపల్లి వసంత్, మల్యాల శ్రీనివాస్, తాళ్లపల్లి నందన్, తగరపు సత్తయ్య, మంతెన నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడే కార్యకర్తలకు కాంగ్రెస్‌లో గుర్తింపు

● రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా అరెల్లి కిరణ్ గౌడ్





**మంథని నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 17, ప్రజావాణి:** కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో అరెల్లి కిరణ్ గౌడ్‌ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ బలోపేతానికి సోషల్ మీడియా కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని కోరారు.అనంతరం అరెల్లి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ.. తాను గతంలో కార్ డ్రైవర్‌గా పనిచేస్తున్న సమయంలో కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి, మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పనిచేసే అవకాశం కల్పించారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించి తనపై నమ్మకం ఉంచిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గిరిజనులకు స్వర్ణయుగం కేసీఆర్ పాలనలో....

● బీఆర్ఎస్ యువజన రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్







**డోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి , సెప్టెంబర్ 17, ప్రజావాణి:** కేసీఆర్ పాలన గిరిజనులకు స్వర్ణయుగం లాంటిదని బీఆర్ఎస్ యువజన రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్ అన్నారు. లంబాడీల రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచిన కేసీఆర్‌ను గిరిజనులు జీవితాంతం మరువకూడదన్నారు.
తండాలకు గ్రామపంచాయతీ హోదా
కురవి మండలంలోని ఎలుకచెట్టు తండా, బాల్యతండా గ్రామపంచాయతీల్లో గురువారం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. లంబాడీలకు రిజర్వేషన్ పెంచి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా తండాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 'మా తండాలో మా రాజ్యం' అనే నినాదంతో గిరిజనులు చేసిన పోరాటాన్ని గుర్తించి 3,146 తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.
బంజారా భవన్ నిర్మాణం
హైదరాబాద్ బంజారాహిల్స్‌లో బంజారా భవన్ నిర్మించి లంబాడీల ఆత్మగౌరవాన్ని పెంచారని రవినాయక్ పేర్కొన్నారు. రాష్ట్రంలో నాలుగు లక్షల ఎకరాలకు పైగా పోడు భూములకు పట్టాలు ఇచ్చి గిరిజనులను ఆదుకున్నారని అన్నారు.
మిషన్ భగీరథతో తాగునీరు
కిలోమీటర్ల దూరం నడిచి తాగునీరు తెచ్చుకునే గిరిజన మహిళల ఇబ్బందులను గుర్తించి మిషన్ భగీరథ పథకాన్ని అమలు చేశారని తెలిపారు. కళ్యాణలక్ష్మి పథకంతో గిరిజన కుటుంబాలకు అండగా నిలిచారని అన్నారు.
రిజర్వేషన్లు కల్పించిన ఘనత
వ్యవసాయ మార్కెట్లలో, మద్యం దుకాణాల్లో ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని రవినాయక్ అన్నారు. సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించిన ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు.
ఎస్టీ డిక్లరేషన్ అమలు చేయాలి
చేవెళ్లలో ప్రకటించిన ఎస్టీ డిక్లరేషన్‌ను అమలు చేయకుండా ప్రభుత్వం జాప్యం చేస్తోందని రవినాయక్ విమర్శించారు. సేవాలాల్ కార్పొరేషన్‌కు ఇప్పటివరకు సరైన కార్యాచరణ లేదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లిస్తున్నారని ఆరోపించారు.కార్యక్రమాల్లో ఎలుకచెట్టు తండా సర్పంచ్ మాలోత్ రమేష్ నాయక్, బాల్యతండా సర్పంచ్ బానోత్ సునీత రాందాస్, ఉపసర్పంచ్ బానోత్ యాకయ్య, వార్డు సభ్యులు, తండా పెద్దలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛతలో బస్వాపూర్ సంచలన ముందడుగు

● జిల్లాలోనే తొలిసారిగా ఇంటింటికీ నాలుగు చెత్తబుట్టల పంపిణీ



**లితంగళ్ళపల్లి ప్రజావాణి సెప్టెంబర్ 17** బస్వాపూర్ గ్రామ స్వచ్ఛత లో,చెత్త నిర్వహణలో వినూత్న ముందడుగు వేసింది. జిల్లాలోనే తొలిసారిగా ప్రతి ఇంటికీ నాలుగు చొప్పున చెత్తబుట్టలను పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి చొరవతో అధికారులు గ్రామస్థులకు చెత్తబుట్టలను పంపిణీ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఘన వ్యర్థాల నిర్వహణ--2026 విధానంలో భాగంగా ఇంటి వద్దే చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని అధికారులు సూచించారు. వేరు చేసిన చెత్తను మాత్రమే సిబ్బంది సేకరిస్తారని, నిబంధనలు పాటించని వారికి జరిమానాలతో పాటు చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. చెత్తను మూలస్థాయిలోనే వేరు చేయడం ద్వారా గ్రామ పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు మేలు జరుగుతుందని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డీపీఓ, డీఆర్‌డీఓ, ఎంపీడీఓ, ఎంపీవో, ఉపసర్పంచ్ అనిల్, ప్రవీణ్, రాజు, ప్రశాంత్, భవాని, నవీన్, రమ్య, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్: దండె సత్తయ్య

- పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ దండె సత్తయ్య
- ప్రజాపాలన, గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత
- మిఠాయిల పంపిణీ





**కొముురంభీమ్/ కౌటాల, సెప్టెంబర్ 17, ప్రజావాణి ప్రతినిధి** కౌటాల: మండలంలోని సాండ్గాం గ్రామపంచాయతీలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దండె సత్తయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని సర్పంచ్ తెలిపారు. అనంతరం గ్రామస్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇందిర, ఏఈఓ శ్రీ రాజేష్, ప్రధానోపాధ్యాయులు మిలీధర్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కోదాడ లో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు..



**కోదాడ, సెప్టెంబర్ 17/ ప్రజావాణి** విశ్వకర్మ జయంతి సందర్భంగా కోదాడ పట్టణంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కన్వీనర్ అనంతుల సతీష్, జిల్లా కో–కన్వీనర్ మండవ మధు హాజరై విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సృష్టికర్త అయిన విశ్వకర్మ జయంతిని ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకోవాలని అన్నారు. విశ్వకర్మ వారసులం అయిన మనమంతా ఐక్యంగా ఉండి మన హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. విశ్వకర్మలకు ప్రభుత్వం నుండి రావాల్సిన సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం నాయకులు, సభ్యులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈపీఎఫ్ వేతన పరిమితి పెంపుపై బీఎంఎస్ హర్షం..

- సూర్యాపేట జిల్లా కన్వినర్ అనంతుల సతీష్..



**కోదాడ, సెప్టెంబర్ 17/ ప్రజావాణి** ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) తప్పనిసరి వేతన పరిమితిని నెలకు రూ.15,000 నుంచి రూ.25,000కు పెంచుతూ కేంద్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం పట్ల భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా కన్వీనర్ అనంతుల సతీష్ హర్షం వ్యక్తం చేశారు. ఇది బీఎంఎస్ పోరాటాల ఫలితమేనని పేర్కొని గురువారం రోజున పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ నిర్ణయం ద్వారా దేశవ్యాప్తంగా 51 లక్షలకు పైగా అదనపు ఉద్యోగులు తప్పనిసరి ఈపీఎఫ్ఓ పరిధిలోకి వస్తారని, ఉద్యోగులకు భవిష్య నిధి, పెన్షన్, భీమా రక్షణ మరింత విస్తృతంగా లభిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం 'వికసిత్ భారత్ 2047' లక్ష్యాన్ని సాధించే దిశలో పెరుగుతున్న వేతనాలకు అనుగుణంగా కార్మికులకు దీర్ఘకాలిక పదవీ విరమణ భద్రత కల్పించే దిశగా ఇది కీలక అడుగు పడిందన్నారు.

# ఉద్యోగాల హామీ నెరవేర్చాలి.. ధూంధాం కళాకారుల ఆవేదన

- కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చి మోసం చేసిందని కళాకారుడి ఆరోపణ



**దండేపల్లి, సెప్టెంబర్ 17 (సక్రమ ప్రజావాణి):** తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ధూంధాం కళాకారులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని నెరవేర్చకుండా మోసం చేసిందని దండేపల్లి మండలం చింతపల్లి గ్రామానికి చెందిన డప్పు కళాకారుడు ఆవునూరు సత్తయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కళాకారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో కళాకారుల సేవలను గుర్తించి వారికి న్యాయం చేయాలని కోరారు.

# మోదీ జన్మదినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన శాయంపేట మండల బీజేపీ నాయకులు



**ప్రజావాణి శాయంపేట:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవం సందర్భంగా బీజేపీ శాయంపేట మండల శాఖ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో శాయంపేట మండల తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో చెట్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నరహరిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా శాయంపేట మండలంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పర్యావరణ పరిరక్షణతోనే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించగలమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సేవాభావాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని నరహరిశెట్టి రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, కార్మిక విభాగం జిల్లా కన్వీనర్ ఉప్పు రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి, సీనియర్ నాయకులు బూర ఈశ్వరయ్య, బాసని విద్యాసాగర్, వనం దేవరాజు, మండల కార్యదర్శి మేకల సుమన్, భూత్ అధ్యక్షులు కోడేపాక సంజీవరావు కన్నెబోయిన రమేష్, బాసాని నవీన్, కొంగర సుధాకర్, కుక్కల సతీష్ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్‌పై అవమానకర వ్యాఖ్యలు సహించం

- హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.. జాతీయ రహదారిపై అంబేద్కర్ యువజన సంఘం నిరసన







**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, భైంసా, సెప్టెంబర్ 17:–** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కించపరిచే విధంగా పోస్టులు చేసిన హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. భైంసా మండలం వానల్పాడ్ గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కమిటీ పిలుపు మేరకు వివిధ మండలాల నుంచి నాయకులు, సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎంపెల్లి నాగ లక్ష్మి – వినోద్ ఉప సర్పంచ్ సాయిరెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌పై ప్రభుత్వం, పోలీసులు వెంటనే స్పందించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ విలువలను కించపరిచే విధంగా ఎలాంటి వ్యాఖ్యలు చేసినా ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తారని పేర్కొన్నారు. ఈ నెల 18న విడుదల చేయనున్నట్లు ప్రకటించిన 'కల్పిత నాయకుడు' పుస్తకాన్ని ప్రభుత్వం వెంటనే అడ్డుకోవాలని వారు కోరారు. అనంతరం ఆందోళనకారులు 'హమారా ప్రసాద్ ఖబర్దార్' అంటూ నినాదాలు చేస్తూ నిర్మల్––భైంసా జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. అంబేద్కర్ గౌరవాన్ని కాపాడేందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్యం రెడ్డి రామ్‌కుమార్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రాహుల్, జనార్ధన్, అంబదాస్, జి. నారాయణతో పాటు మండల, గ్రామస్థాయి నాయకులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

- ప్రజా పాలనలో పారదర్శక పాలన, అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
- నిజాం పాలన నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థకు పరివర్తన చెందిన చారిత్రక రోజు
- ముఖ్య అతిథి గా విచ్చేసిన కార్మిక ,గనుల భూగర్భ శాఖల, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి
- స్వాగతం పలికిన కలెక్టర్ ప్రతిమా సింగ్ అదనపు కలెక్టర్ ( రెవిన్యూ ) నగేష్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు
- జాతీయ పతకాన్ని ఆవిష్కరించి, అమరవీరుల స్తూపనికి నివాళులు







**మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి. సెప్టెంబర్ 17.** గురువారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కలెక్టరెట్ లో వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకలకు మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా విచ్చేయగా.. కలెక్టర్ ప్రతిమా సింగ్ అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు పూల బొకే ను అందించి ఘన స్వాగతం పలికిన అనంతరం...... పోలీస్ అధికారుల నుండి ముఖ్య అతిథి గౌరవ వందనం స్వీకరించారు మంత్రి వివేక్ వెంకటస్వామి జాతీయ జెండా ను ఆవిష్కరించిన పిమ్మట ముఖ్య అతిథి తో పాటు, మెదక్ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు,కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్ , జిల ఎస్పీ శ్రీనివాసరావు, జిల్లా అధికారులు అమర వీరుల స్తూపనికి నివాళులు అర్పించారు అనంతరం మంత్రి వివేక్ వెంకటస్వామి జిల్లా లోని వివిధ శాఖల ద్వారా జరిగిన అభివృద్ధి గురించి సందేశం ద్వారా వివరించారునిజాం పాలన నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థకు పరివర్తన చెందిన చారిత్రక రోజు అని అన్నారు. ప్రజా పాలనలో పారదర్శక పాలన, అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు ఈ కార్యక్రమం మెదక్ మున్సిపల్ ఛైర్పర్సన్ రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్,ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు

# అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తెలంగాణ...!

- రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు స్థానిక పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటి సీఎం మాట్లాడుతూ, సెప్టెంబర్ 17న భారతదేశంలో అంతర్భాగంగా మారి ప్రజాస్వామ్య పాలనలోకి అడుగుపెట్టిన తెలంగాణ 1,000 రోజుల ప్రజా పాలనలో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. ప్రజాస్వామిక స్వేచ్ఛ కోసం ఉద్యమించిన యోధుల వెలకట్టలేని త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం పూర్తి చేసుకున్న పాలనలో పేదలు, రైతులు, మహిళలు, యువత, విద్యార్థుల సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యతనిచ్చామని డిప్యూటీ సీఎం తెలిపారు.

మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రూ. 500 కే గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో మహిళలు ఉచిత ఆర్టీసీ ప్రయాణాల ద్వారా రూ. 343.44 కోట్లు ఆదా చేసుకున్నారని వివరించారు.

రైతు భరోసా ద్వారా ఖమ్మం జిల్లాలోని 3,41,913 మంది రైతులకు రూ. 427.96 కోట్లు అందించామని, పంట రుణమాఫీ కింద 1,31,760 మంది రైతులకు రూ. 912.61 కోట్ల రుణభారం నుంచి విముక్తి కల్పించామని తెలిపారు.

గృహజ్యోతి కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే 2.49 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. 2030 నాటికి 20,000 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యమే లక్ష్యంగా తెలంగాణను హరిత ఇంధన రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం, పాలేరు లింక్ కాలువ, మున్నేరు–పాలేరు లింక్ కాలువ, జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వేగవంతం చేశామని తెలిపారు. ఖమ్మం నగరాన్ని వరదల నుంచి రక్షించేందుకు రూ. 525.36 కోట్లతో వరద రక్షణ గోడ నిర్మిస్తున్నామన్నారు. జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, ఇంజినీరింగ్, నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేస్తూ ఆసుపత్రులలో అత్యాధునిక వైద్య వసతులను కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లాలో తొలి దశలో 16,597 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి రూ. 491.8 కోట్ల ఆర్థిక సాయం అందించామన్నారు. అలాగే పేదలకు ప్రతి నెలా ఉచిత సన్నబియ్యం సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. టీ–ఐపాస్, పీఎమ్ఈజీపీ ద్వారా రూ. 577 కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించి యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రతి కుటుంబ సంక్షేమం, ప్రతి ప్రాంత సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వేడుకల్లో భాగంగా పీఎంశ్రీ జెడ్పీహెచ్ ఎస్, పందిళ్లపల్లి విద్యార్థినులు ప్రదర్శించిన ప్రజాపాలన పాట, ఎంజేపీటీబిసి, డబ్ల్యూఆర్జేసి, లంకపల్లి, దానవాయిగూడెం విద్యార్థినులు ప్రదర్శించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ పాట, టీజీఎస్డబ్ల్యూఆర్ఎస్, జేసి టేకులపల్లి విద్యార్థులు ప్రదర్శించిన పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న గానమా పాటపై నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. తెలంగాణ అమరవీరులు జర్పుల సురేష్, మీనా వేణు, వెంపడి రామకృష్ణ, ఎస్కే. మహమూద్ పాషా, యన్మందుల వేణుగోపాల్ ల కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు. అనంతరం వ్యవసాయ, ఉద్యానవన, డిఆర్డిఎ, సంక్షేమం, వైద్య ఆరోగ్య, అటవీ, విద్యా, ఎస్సీ/ఎస్టీ/బిసి/మైనారిటీ సంక్షేమం, విద్యుత్, సైబర్ నేరాలు, టిజి ఆర్టీసీ, పౌరసరఫరాలు, మోడల్ స్కూల్స్ శాఖలచే ఏర్పాటుచేసిన స్టాళ్లను డిప్యూటీ సిఎం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి రాంమూర్తి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గణపయ్యకు ప్రత్యేక పూజలు.. భక్తులకు అన్నదానం

- దండే విఠల్ ఆధ్వర్యంలో గణనాథుని ప్రతిష్ఠాపన
- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న దంపతులు
- భక్తులకు అన్నదానం
- పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, భక్తులు



**కొముురంభీమ్/కాగజ్‌నగర్, సెప్టెంబర్ 17, ప్రజావాణి ప్రతినిధి** కాగజ్‌నగర్: పట్టణంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తా ఎస్‌బీఐ బ్యాంక్ సమీపంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన త్రివర్ణ జనశక్తి మండలి గణనాథుని వద్ద గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రఘువీర్‌సింగ్ దంపతులు, అనిల్ పుప్పాలియా దంపతులు పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కౌన్సిలర్ దుర్గం సూరజ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎమ్మాజీ సంతోష్, రత్నం శ్రీకాంత్, రాణా ప్రతాప్‌సింగ్, పొన్న రమేష్, రవి పటేల్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్స వెంకటేష్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం, పారదర్శక పరిపాలనే ప్రజా పాలన యొక్క ప్రధాన లక్ష్యం....!

● స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పతాకావిష్కరణ చేశారు. అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగించిన పోరాటంలో విజయం సాధించి, ప్రజాస్వామ్య పాలనకు నాంది పలికిన ఈ చారిత్రక రోజును తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా "ప్రజా పాలన దినోత్సవం"గా నిర్వహిస్తోందన్నారు. ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటమే ప్రజా పాలన ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు, వినతులు, అభ్యర్థనలను సానుభూతితో పరిశీలించి, నిబంధనల ప్రకారం పారదర్శకంగా పరిష్కరించడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యతని అన్నారు. బాధ్యత, పారదర్శకత, జవాబుదారీతనం, సేవాభావంతో పనిచేయాలని, సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పిస్తూ, అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేయాలని తెలిపారు. ప్రజల సంక్షేమం, సుపరిపాలన, సమర్థవంతమైన సేవలందించేందుకు అందరం మరింత అంకితభావంతో పని చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి రాంమూర్తి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం

● ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి - BLR






**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం సెప్టెంబర్ 17**వేములపల్లి మండల అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి, ప్రజలకు మెరుగైన పాలన, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి – BLR గారు సూచించారఈరోజు వేములపల్లి మండల కార్యాలయంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించిన మండల అభివృద్ధి కార్యక్రమాలు మరియు సామర్థ్య వృద్ధి కార్యక్రమాలపై మండల సమీక్షా సమావేశానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి – దీూ= ముఖ్య అతిథిగా పాల్గొన్నారు...
ఈ సందర్భంగా మండలంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు...గ్రామాల వారీగా అభివృద్ధి పనుల పరిస్థితిని తెలుసుకుని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు...అలాగే ప్రజల సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. మండల అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకుంటూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే విధంగా పరిపాలన కొనసాగించాలని పేర్కొన్నారు ఈ సమావేశం లో మండల అధికారులు, సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# ధర్మారం గ్రామంలోని కిరాణా దుకాణాల్లో అక్రమంగా మద్యం విక్రయాలపై సమగ్ర విచారణ చేపట్టి, అనుమతులు లేని బెల్ట్ షాపులపై తక్షణ చర్యలు తీసుకోవాలి

**ప్రజావాణి -- ఖానాపూర్ నియోజకవర్గం**
జిల్లా: మంచిర్యాల
మండలం: జన్నారం
గ్రామం: ధర్మారం
గౌరవనీయులైన అధికారులకు మనవి:జన్నారం మండలం ధర్మారం గ్రామంలో కొన్ని కిరాణా దుకాణాల్లో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు గ్రామస్తుల నుండి ఫిర్యాదులు వస్తున్నాయి. సంబంధిత దుకాణాల్లో నిర్ణీత సమయపాలన పాటించకుండా మద్యం విక్రయిస్తున్నారని, ప్రభుత్వ ధరల కంటే అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.
ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా బెల్ట్ షాపుల తరహాలో మద్యం విక్రయాలు కొనసాగుతున్నట్లయితే, దీనివల్ల గ్రామంలో ప్రజా శాంతిభద్రతలకు, యువత మరియు కుటుంబాలపై ప్రతికూల ప్రభావాలకు, ఇతర సామాజిక సమస్యలకు అవకాశం ఏర్పడే పరిస్థితి ఉంది.
ఈ వ్యవహారంపై స్థానిక పోలీస్ శాఖ మరియు ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, వాస్తవ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.
ప్రధాన డిమాండ్లు:
1. ధర్మారం గ్రామంలో అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న దుకాణాలపై తక్షణ తనిఖీలు నిర్వహించాలి.
2. అక్రమ బెల్ట్ షాపులుగా నిర్వహిస్తున్న దుకాణాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి.
3. మద్యం విక్రయాలకు సంబంధించి ఆయా దుకాణాలకు చెల్లుబాటు అయ్యే లైసెన్స్/అనుమతి ఉందా లేదా పూర్తిస్థాయిలో పరిశీలించాలి.
4. ప్రభుత్వ నిర్ణయించిన ధరలకు విరుద్ధంగా అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారనే ఆరోపణలపై విచారణ చేపట్టాలి.
5. నిర్ణీత సమయానికి విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయా అనే అంశంపై సీసీ కెమెరాలు, స్థానిక సమాచారం మరియు తనిఖీల ఆధారంగా పరిశీలన చేయాలి.
6. ధర్మారం గ్రామంలో అక్రమ మద్యం విక్రయాలపై గతంలో వచ్చిన ఫిర్యాదులు ఉంటే వాటి వివరాలను పరిశీలించి తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలి.
7. జన్నారం మండలంలోని సంబంధిత గ్రామాల్లో కూడా అక్రమ బెల్ట్ షాపులపై ప్రత్యేక తనిఖీ కార్యక్రమం నిర్వహించాలి.
8. అక్రమ మద్యం విక్రయాలకు సహకరిస్తున్న లేదా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు విచారణలో తేలిన అధికారులపై నిబంధనల ప్రకారం బాధ్యత నిర్ణయించాలి.
9. ధర్మారం గ్రామంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పోలీస్ మరియు ఎక్సైజ్ శాఖల సమన్వయంతో నిరంతర తనిఖీలు, పర్యవేక్షణ చేపట్టాలి.
10. ఈ ఫిర్యాదుపై చేపట్టిన విచారణ, గుర్తించిన అక్రమ విక్రయ కేంద్రాలు మరియు తీసుకున్న చర్యలపై ప్రజావాణి ఫిర్యాదుదారులకు లిఖితపూర్వకంగా సమాచారం అందించాలి.
కాబట్టి, ధర్మారం గ్రామంలో అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఫిర్యాదులపై జిల్లా ఎక్సైజ్ శాఖ, జన్నారం పోలీస్ శాఖ మరియు సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, నిష్పక్షపాతంగా విచారణ జరిపి, తప్పు చేసినట్లు నిర్ధారణ అయితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల తరఫున కోరుతున్నాము.

# అమరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలకు పునరంకితం కావాలి

- సాయుధ పోరాట చరిత్రను భావితరాలకు తెలియజేయాలి
- సిపిఎం హన్మకొండ సౌత్ మండల కమిటీ ఆధ్వర్యంలో ముగింపు ర్యాలీ ప్రదర్శన
- సిపిఎం జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్‌రెడ్డి









**ప్రజావాణి హనుమకొండ నవీన్ బ్యూరో** హనుమకొండ: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలకు పునరంకితం కావాలని సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం సిపిఎం హనుమకొండ దక్షిణ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు. ఏకశిలా పార్కు నుంచి అదాలత్ అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద ముగింపు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జి. ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంతో భారతీయ జనతా పార్టీకి ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం దేశ చరిత్రలో కీలక ఘట్టమని అన్నారు. హిందూ, ముస్లిం, లౌకిక, ప్రజాస్వామ్యవాదులంతా ఐక్యంగా ముందుకు వచ్చి ప్రజా సమస్యలపై ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. పోరాట చరిత్రను వక్రీకరించకుండా వాస్తవాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రజాస్వామ్యవాదులపై ఉందన్నారు.
పేదలు, రైతులు, కూలీల హక్కుల కోసం సాగిన మహత్తర పోరాటమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ పోరాట ప్రభావంతోనే దేశంలో భూ సంస్కరణలు, 'దున్నేవాడికే భూమి', సామాజిక న్యాయం వంటి అంశాలు ప్రభుత్వ విధానాల్లోకి వచ్చాయని అన్నారు. స్వాతంత్ర్యానంతరం కమ్యూనిస్టులు చేపట్టిన ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయాకరణ, ప్రభుత్వ రంగ పరిశ్రమల అభివృద్ధి వంటి అనేక కీలక చర్యలు జరిగాయని తెలిపారు. సాయుధ పోరాట చరిత్రను ముఖ్యంగా యువతకు విస్తృతంగా తెలియజేయాలని సూచించారు. రాజకీయ ప్రయోజనాల కోసం చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను తిప్పికొట్టి వాస్తవ చరిత్రను భావితరాలకు అందించేందుకు ప్రజాస్వామ్యవాదులంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.
పాల్గొన్న నాయకులు
ఈ కార్యక్రమంలో సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, మంద సంపత్, దక్షిణ మండల కమిటీ సభ్యులు ఇస్లావత్ రవీందర్, జగనాల ఉప్పలయ్య, నకర కంటి సుకర్ణ, యజ్ఞం స్రవంతి, సప్పిడి మనోహర్, శాఖ కార్యదర్శులు నేతగాని భారతి, రేణిగుంట్ల చందర్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, పీఎన్ఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సిరిమల్ల సుభద్ర, తుపాకుల సుధాకర్, డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సముద్రాల అనిల్, ఉపాధ్యక్షులు చిలుక జంపన్న, సీఐటీయూ నాయకులు సమ్మయ్య, దాసరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనా దినోత్సవం ఘనంగా.. పతాకావిష్కరణ

- పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ రాజక్క
- గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం
- ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా కృషి
- పాల్గొన్న ఉపసర్పంచ్ శారద, కార్యదర్శి రాహుల్



**కొమురంభీమ్/సిర్పూర్ (టీ), సెప్టెంబర్ 17, (ప్రజావాణి ప్రతినిధి)**సిర్పూర్(టి): మండలంలోని గ్రామపంచాయతీలో ప్రజాపాలనా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజక్క జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం జెండాకు గౌరవ వందనం సమర్పించారు. సర్పంచ్ రాజక్క మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. గ్రామ సమస్యల పరిష్కారంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామన్నారు. అనంతరం గ్రామస్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శారద, పంచాయతీ కార్యదర్శి రాహుల్, అంగన్వాడీ కేంద్ర సిబ్బంది, చన్కపురే సంధ్య,డి. మంద, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మోదీ జన్మదినోత్సవం సందర్భంగా ప్రత్యేక అభిషేకం



**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా (ప్రజా వాణి )మంచాల, సెప్టెంబర్ 17 :** దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంచాల గ్రామంలోని శ్రీ హరిహర మహా క్షేత్రంలో బీజేపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పేరు మీద ప్రత్యేక అభిషేకం చేపట్టారు. దేశం సుభిక్షంగా, శాంతిసౌభాగ్యాలతో వర్ధిల్లాలని, ప్రధాని నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో ఉండాలని నాయకులు ఆకాంక్షించారు. దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రధాని మరింత కాలం సేవలందించాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు నారెడ్డి నరసింహారెడ్డి, జక్క హరీష్, వార్డు సభ్యులు మల్గ శ్రీశైలం, రచన బాలరాజ్, గడ్డం రాజేందర్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, జక్క చంద్రశేఖర్, ఓరుగంటి శేఖర్ గౌడ్, ఏరుకొండ మహేష్, నరేందర్ గౌడ్, నీళ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు....

# కమలాపూర్ లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

● ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఝాన్సీ రాణి



**ప్రజావాణి సెప్టెంబర్ 17** కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి తెలంగాణ విమోచన దినం ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించినైనది ఈ సందర్భంగా తెలంగాణ విమోచన కోసం పోరాటం చేసిన అమరుల త్యాగాలను కొనియాడారు ప్రజా పాలన పారదర్శక పాలన అన్ని వర్గాలకు స్వేచ్ఛ సామాజిక న్యాయం సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి జన్ను యాకయ్య జనగాని శివకృష్ణ ఆంకిన పెల్లి బిక్షపతి గట్టు శ్రీధర్ కిన్నెర కృష్ణమూర్తి దయాకర్ లింగయ్య యాకూబ్ పాషా మరియు మార్కెట్ సిబ్బంది హమాలీలు పాల్గొన్నారు

# తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ



**ప్రజావాణి -- ఇల్లంతకుంట:**తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇల్లంతకుంట మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సింగిరెడ్డి రచన, వెంకటరామిరెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ విమోచన దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుక రామస్వామి ఫ్యాక్స డైరెక్టర్ వెంకటరామిరెడ్డి కార్యదర్శి తిరుపతిరెడ్డి గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

● గాయపడిన జిపి సిబ్బంది కృష్ణ



**డోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి,సెప్టెంబర్ 16, ప్రజావాణి :** విధి నిర్వహణలో ఇటీవల ప్రమాదానికి గురై గాయపడిన కురవి మేజర్ గ్రామపంచాయతీ సిబ్బంది పాక కృష్ణను గురువారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. సుమారు 20 రోజుల క్రితం విద్యుత్ స్తంభం ఎక్కే క్రమంలో స్తంభం విరిగి కిందపడటంతో కృష్ణ రెండు చేతులకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న కురవి టౌన్ అధ్యక్షుడు నారాయణ రాజేందర్ కుమార్, గార్లపాటి భరద్వాజ్, మండల ఉపాధ్యక్షుడు ఆవిరి మోహన్‌రావు కృష్ణను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కురవి మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు దైద భద్రయ్య, మండల నాయకులు శ్యామల శ్రీనివాస్, బండి మల్లయ్య, బీఎల్‌ఏ సంగెం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పబ్లిక్ స్కూల్ఆరుట్ల . విద్యార్థులకు షు . ఎక్కువ సైజులో ఇవ్వడం వల్ల ఇబ్బంది పడుతున్నారు.స్కూల్ పిల్లలు.

- మా పిల్లలకు కావలసింది. ఉచిత విద్య ఉచిత వైద్యం. ఈ తెలంగాణ మోడల్ స్కూల్ లో విద్యా వైద్యం ఉందా అని తల్లిదండ్రులు నిలదీస్తున్నారు స్కూల్ యజమానిని
- అసలు తెలంగాణలో విద్యాశాఖ మంత్రి ఉన్నాడా? ఉంటే ఆ విద్యా శాఖ మంత్రి కి స్కూల్ బాగోగులు తెలియదా, రంగారెడ్డి జిల్లా డిఓఈ గారు ఏం చేస్తున్నారు? ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని స్కూల్ యజమాన్యం.








**మంచాల, సెప్టెంబర్ 17 (ప్రజావాణి)ఆరుట్ల :** తెలంగాణ మోడల్ స్కూల్లో చదువుతున్న ప్రాథమిక స్కూల్ చిన్నారులు కనీస సౌకర్యాల లేనీచో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మొదటి తరగతి విద్యార్థులకు పంపిణీ చేసిన షూస్ సరైన సైజులో లేకపోవడంతో నడవడానికి ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు, విద్యార్థుల నుంచి ఆవేదన వ్యక్తమవుతోంది.పాఠశాల ప్రారంభ సమయంలో కొంతమంది విద్యార్థులకు షూస్ అందించినప్పటికీ, పలువురికి సరైన సైజులు అందకపోవడంతో అవి ఉపయోగించుకోలేని పరిస్థితి నెలకొందని సమాచారం. ఈ విషయాన్ని పాఠశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రభుత్వ స్థాయిలో సరఫరా జరిగిందని, తమ పరిధిలో ఏమీ చేయలేమని పాఠశాల యాజమాన్యం చెబుతున్నట్లు వారు పేర్కొంటున్నారు.ఇదిలా ఉండగా, మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులకు తగినంతగా తాగునీరు అందుబాటులో లేకపోవడంతో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అవసరమైన ప్రాథమిక వైద్య సదుపాయాలు, మెడికల్ కిట్ లేకపోవడం గురి అవుతున్నారు పిల్లలు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమం



**ప్రజావాణి / ఇల్లంతకుంట:**ఇల్లంతకుంట మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో సర్పంచ్ సింగిరెడ్డి రచన ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం ద్వారా పోషకాహార లోపాన్ని నివారించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇనుగుర్తిలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

- పలు కార్యాలయాలలో త్రివర్ణ పతాకాల ఆవిష్కరణ..



**ప్రజావాణి,ఇనుగుర్తి:** మండల కేంద్రం ఇనుగుర్తితో పాటు మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రభుత్వ ఆఫీసులతోపాటు ఆఫీసుల తో పాటు గ్రామపంచాయతీ కార్యాలయాలు, పాఠశాలలల్లో ప్రజాపాలన దినోత్సవం గురువారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సుంకరి శ్రీనివాసులు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బండారి పార్థసారథి, పోలీస్ స్టేషన్లో ఎస్సై పి.నరేష్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. రైతు వేదికలో ఏఈఓ భాస్కర్, పిహెచ్సిలో మండల వైద్యాధికారి డా.సురేష్,హైస్కూల్లో ఇన్చార్జి హెచ్ఎం ప్రవీణ్ పలువురితో కలిసి త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు.మిఠాయిలు పంపిణీ చేశారు. జనగణమనతో పాటు, జయ జయహే తెలంగాణ గీతం ఆలపించారు.ఆయా కార్యాలయాలలో బాధ్యులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలన ప్రజల కు పారదర్శకంగా ప్రభుత్వ సేవలు అందించడానికి ప్రజల ముంగిట్లోకి పాలన ను తీసుకు వెళ్లిందన్నారు. ఆయా కార్యక్రమాలలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ బషీర్,పంచాయితీ కార్యదర్శి విజయలక్ష్మి, దిశా కమిటీ సభ్యులు గుజ్జునూరి బాబురావు, ఏఎంసీ డైరెక్టర్ కొట్టం రాము, వార్డు సభ్యులు వేముల శ్రీనివాస్, గోపందాస్ కృష్ణ, నద్దునూరి ప్రశాంత్,దేవులపల్లి వెంకటేశ్వర్లు వివిధ గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులు, పాఠశాలల్లో ప్రధాన ఉపాధ్యాయులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజా పాలన దినోత్సవం జరుపుకున్నారు.

# ప్రజా పాలనా దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ



**పెద్దవంగర, సెప్టెంబర్ 17 ప్రజావాణి** ప్రజా పాలనా దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దవంగర మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రం (ఎం.ఆర్.సి ) లో గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి బి. శ్రీనివాస్ పథకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పెద్దవంగర సర్పంచ్ పారిజాత సురేష్ పాల్గొని ప్రజా పాలన, విద్యాభివృద్ధి మరియు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ఈ సందర్భం గా ఎం ఈ ఓ బి. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా, సమర్థవంతంగా అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. విద్యా రంగంలో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని సూచించారు.ప్రజా పాలన యొక్క ప్రధాన లక్ష్యం ప్రజల అవసరాలను గుర్తించి, వారికి ప్రభుత్వ సేవలు మరియు సంక్షేమ పథకాలను చేరువ చేయడమేనని, ఈ దిశగా అధికారులు, ఉపాధ్యా యులు మరియు ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారులు, సి ఆర్ పి , ఉపాధ్యాయులు, ఎం ఆర్ సి సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఏడుస్తోంది... సమాజం కన్నీరుపెడుతుంది!

- కలికాలం ప్రజావాణి కథనం: అమ్మ కంటకన్నీరు!
- కన్న పేగు రోదనపు కదలని మనుషుల మనస్సులు
- ఆస్తులపై ఉన్న ప్రేమ... అనురాగాలపై ఏది?
- ఆస్తులపై మక్కువ... ఆప్యాయతలకు తూట్లు
- ఆకలి తీర్చడానికీ వాటాలు... జన్మనిచ్చిన వారిపై స్వార్థపు నీడలు
- రోడ్డున పడుతున్న వృద్ధాప్యంపై ప్రజావాణి ప్రత్యేక కథనం




**చెన్నారావుపేట సెప్టెంబర్ 17 ప్రజావాణి**
ఉరుకుల పరుగుల జీవితం... యంత్రంలా మారిన మనుషుల ప్రవర్తన! ఒకప్పుడు అమ్మానాన్న అంటే అపారమైన గౌరవం, భయం, భక్తి ఉండేవి. కన్నవారి సేవలోనే పరమార్థం వెతుక్కునే ఆప్యాయతలు ఉండేవి. కానీ, ఈనాటి సమాజంలో స్వార్థం రాజ్యమేలుతోంది. రాత్రనక, పగలనక రెక్కలు ముక్కలు చేసుకుని, పొట్ట కట్టుకుని పిల్లలను ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులు... నేడు వృద్ధాప్యంలో ఆదరణ కరువై కంటనీరు పెడుతున్నారు.

తిండికి లెక్కలు... ఆస్తులకు హక్కులు!

నవమాసాలు మోసి, కంటికి రెప్పలా కాపాడిన అమ్మ కడుపు నింపడానికి నేడు కొందరు కొడుకులు లెక్కలు కడుతున్నారు. తల్లిదండ్రులు కష్టపడి సంపాదించిన ఆస్తులు, భూములపై వారసత్వ హక్కులు చూపే కొడుకులు, కూతుళ్లు... ఆ కన్నవారికి రోజుకు మూడు పూటల అన్నం పెట్టడానికి మాత్రం వాటాలు వేసుకుంటూ గొడవలకు దిగుతున్నారు. "నాకు తిండి పెట్టకపోయినా పర్వాలేదు, నేను బతికుండగానే నా అన్నం కోసం మీలో మీరు గొడవపడకండి" అంటూ ఆ వేదనను దిగమింగుకుని అమ్మ ఏడుస్తున్న దృశ్యాలు కంటతడి పెట్టిస్తున్నాయి. ఆస్తులు పంచుకోవడంలో ఉన్న వేగం, తల్లిదండ్రుల బాధ్యతను పంచుకోవడంలో కనిపించడం లేదు. పక్కవారి మంచిచెడులు అడిగే రోజులు పోయి, పక్కవారిని ఎలా ముంచాలనే ఆలోచనలు ఎక్కువవుతున్నాయి.

సమాజంలో మార్పు కోసమే..ఈ ప్రజావాణి కథనం

పిల్లలు ఆస్తులు లాక్కొని తరిమేశారని, అన్నం పెట్టడం లేదని కన్నవారే ఫిర్యాదులు చేస్తూ కన్నీరు మున్నీరవుతున్న ఘటనలు పెరుగుతున్నాయి.అయితే, ఈ సమాజంలో తల్లిదండ్రులను కంటికి రెప్పలా చూసుకునే ఉత్తమ కొడుకులు, కూతుళ్లు, కోడళ్ళు కూడా ఉన్నారు. కానీ కన్నవారిని రోడ్డుపై వదిలేస్తున్న కొద్దిమంది ప్రవర్తన ఇటు సమాజానికి, అటు కుటుంబ వ్యవస్థకే చేటు తెస్తోంది.ఎవరినీ కించపరచడానికి కాకుండా... కన్నవారు లేకపోతే మనకు జన్మే లేదనే నిజగ్రహింపు అందరిలో కలగాలనేదే ఈ ప్రజావాణి కథనం ముఖ్య ఉద్దేశం. తల్లిదండ్రుల సంరక్షణ ప్రతి ఒక్కరి చట్టబద్ధమైన, నైతిక బాధ్యత. వృద్ధాప్యంలో ఉన్న అమ్మానాన్నలను రోడ్డున పడేయకుండా, వారికి ప్రేమ, గౌరవం అందించి కాపాడుకుందాం.. వృద్ధాప్యానికి అండగా నిలుద్దాం!

# మట్టిమనుషులను పోరాట యోధులుగా మార్చింది 'ఎర్రజెండా'నే

- తెలంగాణ సాయుధ పోరాటం గురించి మాట్లాడి నైతిక హక్కు బిజెపికి లేదు
- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు
- కాజీపేట ఫాతిమా సెంటర్ లో చాకలి ఐలమ్మకు నివాళులు




**ప్రజావాణి, సెప్టెంబర్ 17 హన్మకొండ**కాజీపేట : సాయుధ పోరాటంలో పాల్గొని త్యాగాలు చేసిన సమర యోధులకు పెన్షన్లు నిరాకరించిన బిజెపి ప్రభుత్వం, చరిత్రను వక్రీకరించి రాజకీయ లబ్ధి పొందుదామనుకుంటుందని, సాయుధ పోరాటంలో ఇసుక రేణువంత పాత్ర కూడా బిజెపికి లేదని, మట్టి మనుషులను పోరాట యోధులుగా మార్చింది 'ఎర్రజెండా'నేనని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో జరుగుతున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు బహిరంగ సభకు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, సీపీఐ హనుమకొండ జిల్లా శ్రేణులు తరలి వెళుతూ కాజీపేట ఫాతిమా జంక్షన్ లోని తెలంగాణ వీరనారి చిట్యాల(చాకలి) ఐలమ్మ విగ్రహంకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సిపిఐ నాయకత్వం వహించిన తెలంగాణ సాయుధ పోరాటం గురించి మాట్లాడే నైతిక హక్కు బిజెపికి లేదని, సాయుధ పోరాటంలో ఇసుక రేణువంత పాత్ర కూడా బిజెపికి లేదని మండిపడ్డారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, భూస్వాముల అరాచకాలు ఆగడాలు సహించలేని సాధారణ ప్రజల సైతం బందూకులు చేతబట్టి సాయుధ పోరాటం చేసి భూస్వామ్య వ్యవస్థ మెడలు వంచారని గుర్తు చేశారు. ప్రజలను పీడించిన దొరలు, దేశ్ ముఖ్ లకు నిజాం సర్కారు అండగా ఉండడం వల్లనే నిజాం సర్కారు పై సాయుధ పోరాటానికి సిపిఐ పిలుపునిచ్చిందన్నారు. ఆ మహత్తరమైన సాయుధ రైతాంగ పోరాటంలో తెలంగాణలో పది లక్షల ఎకరాల భూమి పంచబడిందని, మూడు వేల గ్రామాలను విముక్తి చేయడం జరిగిందని చెప్పారు. నాటి పోరాటంలో నాలుగున్నర వేల మంది వీరులు అమరులయ్యారని, నేడు తెలంగాణలో గ్రామ గ్రామాన నాటి నెత్తుటి ఆనవాళ్ళు ఉన్నాయని అన్నారు. కమ్యూనిస్టు పోరాటాల ఫలితంగానే వెట్టిచాకిరీ రద్దు, భూ సంస్కరణ చట్టం అమలు జరిగిందని అన్నారు. ఇంతటి సాహసం, అమరత్వంతో కూడిన తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను ఉద్యమంలో పాల్గొనని బిజెపి నేడు దానిని హిందూ, ముస్లిం మధ్యల జరిగిన సంఘర్షణగా చిత్రీకరించి భవిష్యత్తు తరాలకు తప్పుడు చరిత్రను అందిస్తే తెలంగాణ ప్రజలు సహించరని ఆగ్రహం వ్యక్తం చేసారు. తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని, ట్యాంక్ బండ్ పై సాయుధ పోరాట యోధుల విగ్రహాలు పెడతామని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట పోరాట చరిత్రను చేర్చుతామని చెప్పిన ప్రభుత్వం ఎందుకు ఆ హామీలను నెరవేర్చలేదని ప్రశ్నించారు. తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు సిరబోయిన కరుణాకర్, అదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి,మద్దెల ఎల్లేష్, నాయకులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, ఎన్ ఎ స్టాలిన్, యేషబోయిన శ్రీనివాస్, మునిగాల బిక్షపతి, జక్కు రాజు గౌడ్, మాలోతు శంకర్ నాయక్, మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి, కొట్టె వెంకటేష్, రమా, లలిత, రాజు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిజాంకు వణుకు పుట్టించిన చరిత్ర తెలంగాణ ప్రజలది

- తెలంగాణ యోధుల చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ ఎ స్టాలిన్, బత్తిని సదానందం
- సిపిఐ కార్యాలయంలో తెలంగాణ విలీన దినోత్సవ వేడుకలు






**ప్రజావాణి, సెప్టెంబర్17 హన్మకొండ హనుమకొండ :** నిజాంకు వణుకు పుట్టించిన చరిత్ర తెలంగాణ కమ్యూనిస్టు ప్రజలదని, నిజాం రాచరికాన్ని ఓడించిన చరిత్ర ముమ్మాటికి కమ్యూనిస్టులదేనని, తెలంగాణ సాయుధ పోరాటాన్ని, అమరుల జీవిత చరిత్రలను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాఠ్యాంశాలుగా చేర్చడంతో పాటు తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ ఎ స్టాలిన్, బత్తిని సదానందం డిమాండ్ చేశారు. గురువారం బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విలీన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎన్ఎ స్టాలిన్, సిపిఐ జెండాను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బత్తిని సదానందం ఎగురవేశారు. అనంతరం సాయుధ పోరాట అమరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించినా కూడా తెలంగాణ ప్రాంతం నైజాం రాజు ఆధీనంలో ఉండి నియంత, నిరంకుశ పాలన వల్ల భూస్వాములు, పటేల్, పట్వారి లు గ్రామాలలో తమ ఆగడాలు పెట్రేగి పోతున్న సందర్భంగా సిపిఐ భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, వెట్టి చాకిరి, బానిసత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి బద్దం ఎల్లారెడ్డి,రావి నారాయణరెడ్డి, మఖ్దూం మొయినుద్దీన్ పిలుపునిచ్చారని తెలిపారు. ఆ పిలుపునందుకొని నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, భూస్వాముల అరాచకాలు ఆగడాలు సహించలేని సాధారణ ప్రజల సైతం బందూకులు చేతబట్టి సాయుధ పోరాటం చేసి భూస్వామ్య వ్యవస్థ మెడలు వంచారని గుర్తు చేశారు.ప్రజలను పీడించిన దొరలు, దేశ్ ముఖ్ లకు నిజాం సర్కారు అండగా ఉండడం వల్లనే నిజాం సర్కారు పై సాయుధ పోరాటానికి సిపిఐ పిలుపునిచ్చిందన్నారు. 1947 సెప్టెంబర్ 11 నుండి 1948 సెప్టెంబర్ 17 వరకు కమ్యూనిస్టుల తెలంగాణ రైతాంగ సాయుధ మహత్తర పోరాట ఫలితంగా 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని, అంతేగానీ పటేల్ సైన్యం వల్ల కాదని, తెలంగాణలో పది లక్షల ఎకరాల భూమి పంచబడిందని, మూడు వేల గ్రామాలను విముక్తి చేయడం జరిగిందని చెప్పారు. నాటి పోరాటంలో నాలుగున్నర వేల మంది వీరులు అమరులయ్యారని, కమ్యూనిస్టు పోరాటాల ఫలితంగానే వెట్టిచాకిరీ రద్దు, భూ సంస్కరణ చట్టం అమలు జరిగిందని అన్నారు.తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని, తెలంగాణ సాయుధ పోరాట పోరాట చరిత్రను, అమరుల జీవిత చరిత్రలను పాఠ్యాంశాల్లో చేర్చాలని, ట్యాంక్ బండ్ పై సాయుధ పోరాట యోధుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని పాలక ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు గుంటి రాజేందర్, కండె నర్సయ్య, మండల నాయకులు పూజారి అమృతయ్య, కోడెపాక బాబు, మామునూరి దామోదర్, తాటికంటి మమత, పెనుకుల మధు, జెట్టి కృష్ణ, మోరపాక రాజు, కల్లేపల్లి రాజు, గోవింద్ మనోహర్ రావు, ఈదునూరి కళ్యాణి, ఈర్ల లావణ్య, బోడ రజిత, మనుగొండ శిరీష, దామెర సరిత, కవిత, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా జేపీసీ జిల్లా అధ్యక్షుడు--రవి నాయక్ !



**కేసముద్రం సెప్టెంబర్ 17,ప్రజావాణి.**ఆయన ఎక్కడుంటే అక్కడ ప్రజాప్రతినిధుల కోలాహలం ఉంటుంది.. ఆయన అడుగుపెడితే ఆ వేడుకకు కొత్త కళ వస్తుంది. ఆయనే తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వాంకుడోత్ రవినాయక్. పదవులకు అతీతంగా తోటి ప్రజాప్రతినిధుల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, ప్రతి ఒక్కరి కుటుంబంలో ఒకడిగా నిలిచే రవినాయక్ .. ఉప్పరపల్లి సర్పంచ్ నివాసంలో జరిగిన శుభకార్యంలో మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు.ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ ఎర్రుల సునీత – కుమారస్వామి దంపతుల ముద్దుల కుమార్తె మేఘన నూతన వస్త్రాలంకరణ, ఒడినింపు మహోత్సవానికి వాంకుడోత్ రవినాయక్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.వేడుకకు హాజరైన రవినాయక్ కి సర్పంచ్ కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు. సాంప్రదాయ వస్త్రధారణలో మహాలక్ష్మిలా మెరిసిపోతున్న మేఘనను రవినాయక్ ఆత్మీయంగా ఆశీర్వదించారు. సర్పంచ్ సునీత కుమార్తె మేఘన భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి అని ఆకాంక్షిస్తూ వేద ఆశీర్వచనాలతో పాటు అక్షతలు వేసి దీవించారు. జిల్లా అధ్యక్షుడి హోదాలో కాకుండా, తమ ఇంటి పెద్ద దిక్కులా వచ్చి ఆశీర్వదించడంతో సర్పంచ్ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.రవినాయక్ కి ప్రజాప్రతినిధుల్లో ఉన్న ఆదరణకు ఈ వేడుకే ఒక నిదర్శనంగా నిలిచింది. ఆయన పిలుపుతో బిచ్యనాయక్ తండ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ వీరన్న, వార్డు సభ్యులు సంతోష్, సురేష్ లతో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రవినాయక్ నాయకత్వంలో తోటి నాయకులంతా ఒకే తాటిపైకి వచ్చి, సర్పంచ్ కుటుంబంలో జరిగిన వేడుకను తమ ఇంటి పండుగలా భావించి విజయవంతం చేయడం విశేషం. రవినాయక్ రాకతో ఉప్పరపల్లిలో రాజకీయ కోలాహలంతో పాటు పండుగ వాతావరణం నెలకొంది.

శుక్రవారం,
సెప్టెంబర్ 18, 2026
మన సమగ్ర ప్రజావాణి
తెలుగు డైలీ



# ఆపదలో ఉన్న కార్యకర్తకు అండగా నిలిచిన యంగ్ డైనమిక్ లీడర్

● డా. మైనంపల్లి రోహిత్ రావు గారు



**మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 17.** ఏషియన్ పిసిఎల్ రైట్ సైడ్ లెగ్ సర్జరీ అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న మెదక్ టౌన్ సోషల్ మీడియా కన్వీనర్ చిన్నారుల భువన చెంద్రను పరామర్శించిన మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు గారు మెదక్ టౌన్ సోషల్ మీడియా కన్వీనర్ భువన చెంద్రకు ఏషియన్ పిసిఎల్ రైట్ లెగ్ సర్జరీ జరిగిన విషయం తెలుసుకున్న యంగ్ డైనమిక్ లీడర్, మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు గారు ఆయనను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు గారు "ధైర్యంగా ఉండండి... అండగా నేనున్నాను, నేను చూసుకుంటాను" అంటూ భువన చెంద్రకు ధైర్యం చెప్పారు. కార్యకర్త కష్ట సమయంలో ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు. కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న డా. మైనంపల్లి రోహిత్ రావు గారి ఆప్యాయతకు కార్యకర్తలు కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్ గారు, మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారు, మెదక్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్ గారు, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్ గారు, 27 వార్డు కౌన్సిలర్ అస్తర్‌గల్ల రాణి బాలరాజ్ గారు, వార్డు ఇన్చార్జులు లక్ష్మణ్ శిబిరాములు రమేష్ గణేష్ పరమేష్ బలరాం శ్రీకాంత్ చాదల్ నవీన్ గారు, యాదవ్ గారు తదితరులు పాల్గొన్నారు.

# ప్రలోభాలకు లొంగకుండా హక్కులను కాపాడుకోవాలి

● సింగరేణి కార్మిక సంఘం సీఐటీయూ.
● సింగరేణిలో ఏకపక్ష ఆధిపత్యానికి స్వస్తి పలకాలి.



**రామగుండం, మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 17** సింగరేణి బొగ్గు గని కార్మికులు ఎవరి ప్రలోభాలకు లొంగకుండా, తమ ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ చైతన్యవంతంగా నిర్ణయం తీసుకోవాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ బ్రాంచ్ సెక్రటరీ కుంట ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం రామగుండం టు ఏరియాలోని వకీల్ పల్లి మైన్ వద్ద కార్మికులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కుంట ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో కొన్ని సంఘాలు కార్మికుల ఓట్లను ఆకర్షించేందుకు మద్యం, విందులు, డబ్బు వంటి తాత్కాలిక ప్రలోభాలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. ఎన్నికలు రాకముందుకే ఇప్పటి నుండే కార్మికులను ప్రలోభాలకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. తాత్కాలిక ప్రయోజనాల కోసం ఆశపడితే దశాబ్దాల పోరాటాలతో సాధించుకున్న హక్కులను తాకట్టు పెట్టినట్లవుతుందని హెచ్చరించారు. దశాబ్దాలుగా ఒకే గుర్తింపు పొందిన యూనియన్ నిరంతరం అధికారంలో ఉండటం వల్ల ఏకపక్ష ఆధిపత్యం పెరిగి, కార్మికుల ప్రయోజనాలకు నష్టం జరుగుతోందన్నారు. యాజమాన్యంతో లోపాయికారీ ఒప్పందాలు చేసుకుంటూ కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసే విధానాలకు ఎవరూ మద్దతు ఇవ్వకూడదని కోరారు. కార్మికుల శ్రమను దోచుకునే విధానాలకు వ్యతిరేకంగా గళమెత్తాల్సిన సంఘాలే యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరించడం శోచనీయమన్నారు. యువ కార్మికులే మార్పుకు నాంది పలకాలని, సింగరేణిలో నూతనంగా చేరిన యువ కార్మికులు సంస్థ చరిత్రను, కార్మిక సంఘాల పోరాటాలను, నైతిక విలువలను తెలుసుకోవాలని సూచించారు. ఎవరికీ భయపడకుండా, స్వేచ్ఛగా ఆలోచించి హక్కుల కోసం పోరాడే సంఘానికి అండగా నిలవాలన్నారు. వేతనాలు, అలవెన్సులు, మెరుగైన వైద్యం, భద్రతా హక్కుల సాధనతో పాటు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడే సంఘాన్ని బలపరచాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పిట్ సెక్రెటరీ తిరుపతి, బ్రాంచ్ నాయకులు శివకుమార్, రాజేందర్, నరేష్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో యువ కార్మికులు పాల్గొన్నారు.

# ఒకరే టీచరమ్మ .. నలుగుతున్న నలుగురు క్లాసుల పిల్లలు!

■ కట్టుగూడెం బడిలో అరకొర చదువులు.. అధికారుల నిర్లక్ష్యానికి పేద విద్యార్థులు బలి!
■ ఒకే గది.. నాలుగు తరగతులు.. ఒకే ఉపాధ్యాయురాలు !
■ పాఠాలు చెప్పాలా? వంటలు చూడాలా? హెచ్ఎం షమీమ్ బాను అగచాట్లు!
■ కూలీ పనులకు వెళ్తూ పిల్లలను బడికి పంపుతున్న తల్లిదండ్రుల కన్నీటి ఆవేదన.






**కేసముద్రం, సెప్టెంబర్ 17, ప్రజావాణి.** రెక్కాడితే గాని డొక్కాడని బతుకులు వారివి. రెక్కల కష్టం చేసి అయినా సరే, తమకు లాంటి కష్టం తమ పిల్లలకు రాకూడదని, చదువుకుని పెద్ద సార్లవ్వాలని ఆ పేద తల్లిదండ్రులు కలలు గన్నారు. 'మన ఊరు – మన బడి' అంటూ ప్రభుత్వం ఇచ్చిన భరోసాని నమ్మి, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల గడప ఎక్కించారు. తీరా అక్కడికి వెళ్తే.. ఆ పిల్లల భవిష్యత్తు అంధకారంలో కొట్టుమిట్టాడుతోంది. పెనుగొండ గ్రామపంచాయతీ పరిధిలోని కట్టుగూడెం ప్రాథమిక పాఠశాల నేడు విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది.

**ఒక్కరే టీచర్.. 'కమలాంకం'గా మారిన విద్యాబోధన!**

ఈ పాఠశాలలో ఒకటి నుండి నాలుగు తరగతుల వరకు విద్యార్థులు ఉన్నారు. కానీ, వీరందరినీ చదివించడానికి, బడిని నడిపించడానికి ఉన్నది ఒక్కరంటే ఒక్కరే ప్రధానోపాధ్యాయురాలు (హెచ్ఎం) షమీమ్ బాను ఒక్కరే ఇక్కడ సర్వస్వం. ఆమె ఒకే సమయంలో నాలుగు క్లాసుల విద్యార్థులను ఒకేచోట కూర్చోబెట్టి పాఠాలు చెప్పాల్సి వస్తోంది. ఒక క్లాసుకు బోర్డు మీద రాస్తుంటే.. మరో క్లాసు పిల్లలు అల్లరి చేస్తుంటారు. ఇంకో క్లాసు పిల్లలకు ఏం చదవాలో అర్థం కాదు. ఏ క్లాసు విద్యార్థికి ఏ సమయంలో న్యాయం చేయాలో తెలియక, ఏ పాఠం చెప్పాలో అర్థం కాక ఆ ఉపాధ్యాయురాలు మానసిక ఆందోళనకు గురవుతున్నారు.

**పాఠాలా? వసతుల పర్యవేక్షణలా?**

ఆమె బాధ్యత కేవలం పాఠాలు చెప్పడంతోనే ముగిసిపోవడం లేదు. బడికి వచ్చే పిల్లలకు మధ్యాహ్న భోజనం సరిగ్గా అందుతుందా లేదా చూడాలి, పాఠశాల వసతులను పర్యవేక్షించాలి, ప్రభుత్వానికి నివేదికలు పంపాలి. ఇలా అన్ని పనులూ ఒక్కరే చూసుకోవడంతో విద్యాబోధన గాలికెగిరిపోతోంది. విద్యార్థుల భవిష్యత్తుతో విద్యాసంస్థలు చదరంగం ఆడుతున్నాయని గ్రామ ప్రజలు నిప్పులు చెరుగుతున్నారు. అకాడమిక్ ఇయర్ ప్రారంభమై రోజులు గడుస్తున్నా, ఈ పాఠశాల వైపు కన్నెత్తి చూసిన అధికారి లేదు. పేదవాళ్లం.. ప్రైవేట్ స్కూళ్లకు పంపి వేలల్లో ఫీజులు కట్టే స్తోమత మాకు లేదు. నమ్మి ప్రభుత్వ బడికి పంపితే మా పిల్లల చదువులు అరకొరగా సాగుతున్నాయి అని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఒక వైపు ప్రభుత్వం విద్య కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని ప్రకటనలు గుప్పిస్తుంటే, క్షేత్రస్థాయిలో కట్టుగూడెం లాంటి బడుల పరిస్థితి దానికి భిన్నంగా ఉంది. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, కట్టుగూడెం పాఠశాలకు అదనపు ఉపాధ్యాయులను నియామకం చేయాలి. తల్లిదండ్రుల గుండెల్లో ఉన్న భయాన్ని పోగొట్టి, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశం

● కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేసిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి
● చాకలి యాదయ్య కుటుంబాన్ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే
● ఆతిథ్యం స్వీకరించిన నర్సాపూర్ ఎమ్మెల్యే







**చిలిపిచెడ్.సెప్టెంబర్ 17 ప్రజావాణి** చిలిపిచెడ్ మండలం ఫైజాబాద్ గ్రామంలో చాకలి యాదయ్య ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చాకలి యాదయ్య కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి కలిసి కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కటింగ్ చేసి కుడి కాలితో గృహ ప్రవేశం చేశారు. అనంతరం దేవుని చిత్రపటానికి బొట్టు పెట్టి పూలమాల వేశారు. అనంతరం చాకలి యాదయ్య కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డిని శాలువాతో సత్కరించారు. అలాగే వచ్చిన బీఆర్ఎస్ పార్టీ నాయకులను, గ్రామ పెద్దలను శాలువాలతో సత్కరించారు. ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి కూడా చాకలి యాదయ్య కుటుంబాన్ని శాలువాతో సత్కరించి, నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. చాకలి యాదయ్య కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి, వచ్చిన అధికారులకు అతిథి మర్యాదలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్ రెడ్డి, సొసైటీ చైర్మన్ ధర్మారెడ్డి, ఫైజాబాద్ గ్రామ ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, సెక్రెటరీ నాగరాజు, సంగ గౌడ్, ఎంపీ విఠల్, రాజు, లక్ష్మీనరసింహారెడ్డి, గోపాల్ రావు, యాదేశ్, రాజేందర్, జనార్దన్, కిరణ్, షాపి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# మాజీ సీఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

● బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం సెప్టెంబర్ 17** ఈరోజు అడవిదేవులపల్లి మండలం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాలనలో మిర్యాలగూడ అభివృద్ధి ప్రదాత నల్లమోతు భాస్కరరావు సాధ్యంలో నూతనంగా ఏర్పడిన బంగారికుంట తండా గ్రామపంచాయతీలో 6% నుండి 10% కు పెంచినందుకు గాను కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను బీఆర్ఎస్ నాయకులు కారంతోట్ రవి మాజీ ఉపసర్పంచ్ రంగా అజ్మీరా శ్రీను మూడవత్ బాలు కారంటోత్ రంగా గాగ్య నేనావత్ బాలు వార్డ్ నెంబర్లు కుర్ర నరేష్ కుర్ర రంగా మూడవత్ రాహుల్ రంగా సక్రు మహేందర్ రంగా అజ్మీరా గోల విష్ణు నేనావత్ దంజ్య రామా కుర్ర రవి లక్మ జవహర్ లాల్ శంకర్ రామచంద్ర సురేష్ మూడవత్ రంగా లక్ష్మణ్ నరసింహ మహిళలు నానుకు శాంతి సావిత్రి బిచ్చలి రూపాలి లక్ష్మి సుగుణ తదితరులు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం సెప్టెంబర్ 17** దామరచర్ల: దామరచర్ల మండలంలోని వాచ్య తండా గ్రామానికి చెందిన లావూరి భద్రి (వృద్ధాప్యంలో), కల్లేపల్లి గ్రామానికి చెందిన ధీరావత్ సునీల్ లు వివిధ కారణాలతో మృతి చెందిన వారి పార్థివదేహాలను మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు సందర్శించి నివాళులు అర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పిస్తూ, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ఎండి. యూసుఫ్, అంగోతు హతిరాం నాయక్, లావూరి మేగ్యా నాయక్, కుందూరు వీరకోటి రెడ్డి, ధీరావత్ పాచు నాయక్, సోము సైది రెడ్డి, లావూరి శ్రీను నాయక్, కందుల నాగిరెడ్డి, లక్కిసింగ్, సుజాత రవి నాయక్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి కి సన్మానం



**ప్రజావాణి, ఇనుగుర్తి:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలంలో నూతనంగా ఆవిర్భవించిన ప్రెస్ క్లబ్ కు కొత్తగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కుంభం మహేందర్ రెడ్డిని మండలంలోని చిన్ననాగారంలో ఘనంగా సన్మానించారు. బీఆర్ఎస్ మండల యువ నాయకులు వడపల్లి సందీప్ గౌడ్, బింగి శరత్ కుమార్ గౌడ్, కార్తీక్ మెడికల్ స్టోర్స్ ప్రొప్రైటర్ జొన్నలగడ్డ కార్తీక్ రెడ్డి, మెడికల్ రిప్రజెంటేటివ్ వైదుగుల సంతోష్ కుమార్ రెడ్డి ప్రభృతులు మహేందర్ రెడ్డికి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సందీప్ గౌడ్, కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ తెలిపారు. ప్రభుత్వాలకు, ప్రజలకు, వివిధ రాజకీ యపక్షాలకు విమర్శలు సద్విమర్శలతో వారధులుగా ఉంటూ చైతన్య పరుస్తూ, సమస్యలను వెలుగులోకి తెస్తూ వార్తలు ప్రచురించడంలో కీలక భూమిక పోషించాలని ఆకాంక్షించారు.

# తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహణ



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** ఈరోజుమంథని మండల మరియు పట్టణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా చంద్రుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ, 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ నిజాం సంస్థానం పరిధిలో తెలంగాణ ప్రాంతం కొనసాగిందని, అనంతరం సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆధ్వర్యంలో చేపట్టిన 'ఆపరేషన్ పోలో' ద్వారా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం అయిందని పేర్కొన్నారు. ఈ చారిత్రక ఘట్టాన్ని తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అన్నారు. అలాగే భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జన్మదినం మరియు విశ్వకర్మ జయంతి సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. విశ్వకర్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో ఉండాలని, దేశాన్ని మరింత సుభిక్షంగా పరిపాలించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్, మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్, పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బోగోజు శ్రీనివాస్, కో-కన్వీనర్ నంపెల్లి రమేష్, ప్రధాన కార్యదర్శులు సామల అశోక్, ఎడ్ల సాగర్, ఉపాధ్యక్షుడు రేపాక శంకర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఎల్కా సదానందం, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కరెంగుల రాజశేఖర్, మాజీ పట్టణ అధ్యక్షుడు బుడిద తిరుపతి తదితర సీనియర్ నాయకులు, సీనియర్ నాయకులు రాపర్తి సంతోష్, బోయిని నారాయణ, చిలివేరు సతీష్, నరమల్ల కృష్ణ, మణుగు కొమురయ్య, దొడ్డిపట్ల శంకర్, పార్వతి విష్ణు, అయింటి మల్లేశ్, కొరవేన సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

## ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ



**బెజ్జంకి, సెప్టెంబర్ 17 (ప్రజావాణి)** సెప్టెంబర్ 17 ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు లింగాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లింగాల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాం నిరంకుశత్వానికి, అణిచివేతకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ ఒగ్గు దామోదర్, జిల్లా కార్యదర్శి అక్కరవేణి పోచయ్య, టౌన్ అధ్యక్షుడు కత్తి రమేష్, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి ధోనే వెంకటేశ్వరరావు, వార్డు సభ్యులు, డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డా. విశారదన్ మహారాజ్ గారికి పాలాభిషేకం నిర్వహించిన పరిగి కాడ్లపూర్ రైతులు.

- ఉద్యమ స్ఫూర్తిని నింపింది విశారదన్ మహారాజ్ గారే.



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,సెప్టెంబర్ 17:** పరిగి కాడ్లపూర్ గ్రామంలో ఇండస్ట్రియల్ పార్క్ భూసేకరణలో భాగంగా కాడ్లపూర్ గ్రామానికి చెందిన 160 ఎకరాల పట్టా భూమిని ప్రభుత్వం తీసుకోమని,అసైన్డ్ భూములకు బదులుగా మరో చోట భూములు ఇప్పిస్తాం అని ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి, అసెంబ్లీ లో మాట్లాడటం జరిగింది. ఈ విజయానికి కారకుడైన బీసీ ఎస్ సి,ఎస్ టీ జేఏసీ చైర్మన్ డా విశారదన్ మహారాజ్ కి గ్రామస్తులు పాలాభిషేకం ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. విశారదన్ మహారాజ్ ఉద్యమ స్ఫూర్తితోనే తాము విజయం సాధించాం అని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్, బీసీ ఎస్ సి,ఎస్ టీ జేఏసీ జిల్లా కో కన్వీనర్ ఆమేర్ ఖురేషి, మల్లికార్జున్, వెంకటేష్, రాజు,శివ,బాలు, మల్లేష్ మహారాజ్ గ్రామ ఉప సర్పంచ్ రమేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ



**బెజ్జంకి, సెప్టెంబర్ 17 (ప్రజావాణి)** బెజ్జంకి మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు కొలిపాక రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు జెండాకు వందనం చేసి తెలంగాణ విమోచన దినోత్సవ ప్రాధాన్యతను స్మరించుకున్నారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా నియమితులైన పార్టీ నాయకులు, వివిధ మోర్చాల బాధ్యులను కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, కొలిపాక రాజు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కరివేద మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజని, నిజాం పాలన నుంచి విముక్తి పొందిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకోవాలని అన్నారు. కొలిపాక రాజు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, వివిధ మోర్చాల బాధ్యులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వితంతు పెన్షన్‌లపై పరిశీలన



**ప్రజావాణి / ఇల్లంతకుంట:** వితంతు పెన్షన్‌ల వెరిఫికేషన్‌లో భాగంగా సంబంధిత అధికారులు గ్రామంలో పరిశీలన చేపట్టారు. పెన్షన్ పొందుతున్న లబ్ధిదారుల వివరాలను పరిశీలించి, అర్హతలు మరియు సంబంధిత పత్రాలను సరిచూశారు. ఈ సందర్భంగా పెన్షన్ లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలక రామస్వామి కార్యదర్శి తిరుపతిరెడ్డి గ్రామ శాఖ అధికారులు పాల్గొన్నారు

## బిజెపి ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం..

- జెండా ఆవిష్కరించిన మండల అధ్యక్షులు సందీప్



**ప్రజావాణి,ఇనుగుర్తి:** మండల కేంద్రం ఇనుగుర్తిలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ మండల అధ్యక్షులు దుంపల సందీప్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిజాం ముస్లిం పాలన లో ఎన్నో అవమానాలు,బాధలు అనుభవించిన తెలంగాణ సమాజం సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో విముక్తి చెందిందన్నారు. తెలంగాణకు నిజమైన స్వాతంత్రం సెప్టెంబర్ 17న సిద్ధించిందని తెలిపారు. అందుకే ఈ రోజున అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం జరపాలని పదేపదే కోరినప్పటికీ ప్రభుత్వాలు ఎందుకు భయపడుతున్నాయో తెలవడం లేదని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వచ్చే సెప్టెంబర్ 17న ప్రభుత్వం విమోచన దినం జరపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాలేరు నేతాజీ, పటేల్ రవి గౌడ్,డా.వెంకటేశ్వర్లు,గాయపు సురేందర్ రెడ్డి, మండల నాయకులు వివిధ గ్రామాల అధ్యక్షులు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# తండాలనుపంచాయతీలు చేసిన ఘనత కేసీఆర్ దే : ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

- గన్యాతండాలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం
- ఎస్టీ రిజర్వేషన్ 6% నుంచి 10%కి పెంచింది కేసీఆరే
- చిలిపిచెడ్ మండలంలో ఘనంగా పాలాభిషేక కార్యక్రమం





**చిలిపిచెడ్, సెప్టెంబర్ 17 - ప్రజావాణి** చిలిపిచెడ్ మండలం గన్యాతండాలో సర్పంచ్ నీల్యాపాండు నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరై కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎస్టీల రిజర్వేషన్ ను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. రిజర్వేషన్ పెంచి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా పాలాభిషేకం చేయడం గర్వకారణంగా ఉందన్నారు. 3,146 తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని, హైదరాబాద్ బంజారాహిల్స్ లో బంజారా భవన్ నిర్మించి లంబాడీల ఆత్మగౌరవాన్ని పెంచారని పేర్కొన్నారు. రాష్ట్రంలో నాలుగు లక్షల ఎకరాలకు పైగా పోడు భూములకు పట్టాలు ఇచ్చి గిరిజనులను ఆదుకున్నారని అన్నారు. తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా మార్చి అభివృద్ధికి బాటలు వేసిన ఘనత కూడా కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కేసీఆర్ పాదయాత్ర సమయంలో ఒక గిరిజన ఇంట్లో బస చేసినప్పుడు జరిగిన సంఘటన ఆధారంగా, ఎన్నికల మేనిఫెస్టోలో లేకపోయినా పేదలకు ఉపయోగపడుతుందనే ఆలోచనతో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలను ప్రవేశపెట్టి పేద కుటుంబాల ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించారని తెలిపారు. విదేశీ విద్యను అభ్యసించే విద్యార్థులకు స్కాలర్ షిప్ లు పెంచి ప్రోత్సహించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, ఉపాధ్యక్షుడు బెస్త లక్ష్మణ్, సర్పంచులు నీలా పాండు, కున్యా, దరియా, మాజీ సర్పంచులు రాకేష్, శంకర్, యాదగిరి, గోపాల్ రెడ్డి, నాయకులు సంగా గౌడ్, ఎంసీ విఠల్, షఫీ, ధర్మారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ముకుందరెడ్డి, శంకరయ్య, బాల్ రెడ్డి, విభీషణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సాక్షిగా మహా మోసం! బాధితుల కన్నీళ్లకు విలువ లేదా? అధికారుల నిర్లక్ష్యానికి కలెక్టర్ చరమగీతం పాడాలి!

- అర్పణపల్లి సర్వే నెంబర్ 24/2, 24/3 లలో 'సద్గురు' మైనింగ్ మాఫియా మృత్యుఘోష!
- కూలిన పాత బావి.. అప్పు ల ఊబిలో తవ్విన కొత్త బావికి మళ్లీ 'చీలికలు'.. అన్నదాతల ఆక్రందన!
- మే నెలలో ప్రజావాణి పిటిషన్.. జూన్ 9న కంటితుడుపు సర్వే.. 3 నెలలు దాటినా అంగుళం కదలని ఫైల్!
- కలెక్టరేట్ మెట్లెక్కుతున్నా చుక్కలు చూపిస్తున్న అధికారులు.. ప్రజావాణి వ్యవస్థకే మచ్చ!
- కలెక్టర్ .. తక్షణమే క్షేత్రస్థాయికి రండి.. అక్రమ 'సద్గురు' క్రషర్‌ను సీజ్ చేయండి?










**కేసముద్రం సెప్టెంబర్ 17,ప్రజావాణి.** ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించి న్యాయం చేయాలనే ఉన్నత ఆశయంతో ప్రభుత్వం ప్రతి సోమవారం 'ప్రజావాణి' కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. కానీ, మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో జరుగుతున్న ప్రజావాణి మాత్రం అధికారుల నిర్లక్ష్యం వల్ల కేవలం ఒక 'ప్రహసనం'గా మారిపోతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నలుమూలల నుండి వందలాది రూపాయలు ఖర్చు పెట్టుకుని, ఎన్నో ఆశలతో వచ్చే సామాన్య ప్రజలకు అధికారులు నామమాత్రపు సర్వేల పేరుతో కాలయాపన చేస్తూ చుక్కలు చూపిస్తున్నారు. ప్రజావాణి అర్జీలను బుట్టదాఖలు చేస్తూ, బాధితుల కన్నీళ్లను అపహాస్యం చేస్తున్న అధికారుల తీరుకు కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలోని 'సద్గురు క్రషర్ మిల్లు' అరాచకాలే సజీవ సాక్ష్యం!

**రైతు గుండె పగులుతోంది.. కొత్త బావి 'చీలికలు' ఇస్తోంది!**

అర్పణపల్లి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 24/2, 24/3 లలో ఉన్న సాగు భూముల్లో ఇప్పుడు పచ్చని పంటలకు బదులు అన్నదాతల కన్నీరే ప్రవహిస్తోంది. సద్గురు క్రషర్ యాజమాన్యం తమ జేబులు నింపుకోవడమే పరమావధిగా, నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కి జరుపుతున్న భారీ హై-డెసిబెల్ బ్లాస్టింగ్స్ (పేలుళ్ల) ధాటికి భూములు వణికిపోతున్నాయి. గతంలోనే ఈ అక్రమ పేలుళ్ల తీవ్రతకు ఓ నిరుపేద రైతు వ్యవసాయ బావి పూర్తిగా కుప్పకూలిపోయింది. ఆ ఘోర నష్టం నుండి కోలుకోకముందే, చేతికందిన పంటను కాపాడుకోవడానికి సదరు రైతు తనకున్న కొద్దిపాటి భూమిని తాకట్టు పెట్టి, చుట్టుపక్కల వారి దగ్గర వడ్డీలకు లక్షలాది రూపాయలు అప్పు తెచ్చి ఎంతో ఆశతో ఓ నూతన బావిని నిర్మించుకున్నాడు. కానీ అక్రమార్కుల గుండె కరగలేదు! క్రషర్ యాజమాన్యం మళ్లీ అడ్డగోలుగా జరిపిన భారీ పేలుళ్ల ధాటికి ఆ నూతన బావి సైతం నిలువునా చీలికలు (భారీ పగుళ్లు) ఇచ్చింది. ఏ క్షణంలోనైనా ఆ కొత్త బావి కూడా మళ్లీ కూలిపోతుందోనని, అప్పుల ఊబిలోనే తన ప్రాణం కూడా కలిసిపోతుందేమోనని ఆ రైతన్న గుండె పగిలిపోతోంది. ఇటు బావి దెబ్బతిని, అటు క్రషర్ నుండి వెలువడే విషపూరితమైన డస్ట్ (ధూళి) పంట పొలాలపై పేరుకుపోయి, ఎకరాల కొద్దీ పంట పూర్తిగా నాశనమైపోయింది.

**కంటిముందే విధ్వంసం.. 3 నెలలుగా మైనింగ్ శాఖ ' మౌన' వ్రతం!**

ఈ ఘోర అన్యాయంపై, పంట నష్టంపై బాధితులు అన్ని సాక్ష్యాధారాలతో సహా గత మే నెలలోనే ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు స్వయంగా మొరపెట్టుకున్నారు. కలెక్టర్ ఆదేశాలతో జూన్ 9న మైనింగ్ మైనింగ్ బృందం క్షేత్రస్థాయికి వచ్చి సర్వే నిర్వహించారు. సర్వే నెంబర్ 24/2, 24/3 లలో రైతు బావి దెబ్బతినడం, పంట నష్టపోవడం, అక్రమ మైనింగ్ జరుగుతుండటం అధికారుల కంటికి స్పష్టంగా కనిపించింది! అయినా సరే.. నేటికీ 3 నెలలు దాటినా ఆ ఫైల్ అంగుళం కూడా ముందుకు కదల్లేదు. కనీస చర్యలు తీసుకోకపోవడం వెనుక మర్మమేమిటి? రైతు కన్నీటి కంటే.. క్రషర్ యాజమాన్యం అధికారులకు ఎక్కువైందా? కళ్లముందే ఇంత అన్యాయం జరుగుతుంటే నివేదికలను తొక్కిపెట్టి, ఫైళ్లను అటకెక్కించడం వెనుక ఉన్న ఆ 'అదృశ్య హస్తం' ఎవరిది? అని జిల్లా ప్రజలు, రైతు సంఘాలు తీవ్రంగా నిలదీస్తున్నాయి. ప్రజావాణిలో కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను సైతం క్రింది స్థాయి అధికారులు బేఖాతరు చేస్తున్నారనడానికి ఈ ఘటనే స్పష్టమైన నిదర్శనం.

**కలెక్టర్ .. ప్రజావాణి గౌరవాన్ని కాపాడండి.. 'సద్గురు'ను సీజ్ చేయండి!**

అధికారులను నమ్మి కలెక్టరేట్ చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా న్యాయం దొరకడం లేదు. అన్ని ఆధారాలున్నా పట్టించుకోకపోతే ఇక మేము ఎవరికి చెప్పుకోవాలి? ఈ ప్రజావాణి ఎందుకు? అంటూ బాధిత రైతు కలెక్టరేట్ ఆవరణలోనే కంటతడి పెట్టడం ప్రతి ఒక్కరిని కదిలించింది. అధికారులు తూతూమంత్రంగా సర్వేలు చేస్తూ చుక్కలు చూపిస్తుంటే, అటు క్రషర్ యాజమాన్యం మాత్రం తమ లాభాల కోసం పగలు, రాత్రి అనే తేడా లేకుండా అధిక లోడ్‌తో పేలుళ్లు జరుపుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఈ వ్యవహారంలో తక్షణమే జోక్యం చేసుకోవాలి. ప్రజావాణి వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలగాలంటే, క్షేత్రస్థాయికి వచ్చి కూడా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన మరియు నివేదికలను తొక్కిపెట్టిన మైనింగ్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. నిబంధనలను ఉల్లంఘిస్తూ, సర్వే నెంబర్ 24/2, 24/3 లలో రైతుల జీవనాధారమైన వ్యవసాయ బావులను, పంటలను ధ్వంసం చేస్తున్న 'సద్గురు క్రషర్ మిల్లు'ను వెంటనే సీజ్ చేయాలి. నష్టపోయిన రైతాంగానికి తగిన నష్టపరిహారం అందించి, అన్నదాతలకు న్యాయం జరిగేలా చూడాలని ప్రజలు, రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్ ది

- గిరిజనులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం





**చిన్నశంకరంపేట,సెప్టెంబర్17, మన ప్రజావాణి:** గిరిజన జీవితాల్లో వెలుగులు నింపిన అభివృద్ధి ప్రదాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని కెసిఆర్ ప్రభుత్వం గిరిజనులకు పెద్దపీట వేసిందని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు గూగ్లోత్ సుధాకర్ అన్నాడు. గిరిజనుల రిజర్వేషన్లు 6 శాతం నుంచి 10 శాతానికి పెంచడంతోపాటు తాండాలను గ్రామపంచాయతీలుగా మార్చి అనేక వసతులు కల్పించిందనీ అన్నారు. చిన్నశంకరంపేట మండల పరిధిలోని మాందాపూర్ తండాలో మండల నాయకుడు కుమార్ గౌడ్ తో కలిసి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కుమార్ గౌడ్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం గిరిజనుల ఆత్మగౌరానికి పెద్దపీట వేసిందన్నారు రిజర్వేషన్ల పెంపుతో పాటు, తాండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి తాగునీరు విద్యుత్ విద్యా లాంటి మౌలిక వసతులు కల్పించిందన్నారు. సంతు సేవాలాల్ జయంతిని కూడా అధికారికంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్న ఘనత కేసిఆర్ ప్రభుత్వాన్ని దాన్ని తెలిపారు. ఎన్నికల సమయంలో గిరిజనులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ప్రభుత్వం అనేకమైన హామీలు ఇచ్చి అధికారం చేపట్టిందని ప్రస్తుతం గిరిజనులకు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని, అన్నారు. ప్రభుత్వం స్పందించి గిరిజనులకున్న సమస్యలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మండలం నాయకుడు గూగ్లోత్ సుధాకర్ నాయక్, మాజీ ఎంపిటిసి ప్రసాద్ గౌడ్,pacs వైస్ చైర్మన్ బీమరి యాదగిరి, గ్రామ శాఖా అధ్యక్షుడు శ్రావణ్ నాయక్, నునావత్ లాలూ నాయక్, భద్ర నాయక్, మోహన్ నాయక్, పీర్ సింగ్, ఈశ్వర్, భాస్కర్, పవన్, రాజు,నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, తీగుళ్ళ స్వామి, తోట రమేష్, పేరూరీ శంకర్, మెంతంగారి పాండు, బందేల సుధాకర్, రమేష్ కార్యకర్తలు మండల నాయకులు యువజన విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**● బీజేపీ రాష్ట్ర నాయకులు పెద్దోళ్ల గంగారెడ్డి**




**ఆర్మూర్ టౌన్, సెప్టెంబర్17(మన సమగ్ర ప్రజావాణి):** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఆర్మూర్ పట్టణంలోని జిరాయత్‌నగర్ బూత్‌లో బీజేపీ కార్యకర్తలతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు పెద్దోళ్ల గంగారెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పెద్దోళ్ల గంగారెడ్డి మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనలో తెలంగాణ ప్రజలు అనేక రకాల అణచివేతలు, అరాచకాలను ఎదుర్కొన్నారని అన్నారు. రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రజలు ధైర్యంగా పోరాడారని, తమ హక్కులు, స్వేచ్ఛ కోసం రైతులు, యువకులు, మహిళలు, విద్యార్థులు సహా అనేక మంది ఉద్యమించారని పేర్కొన్నారు.తెలంగాణ విమోచనం కోసం ఎందరో తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాల ఫలితంగానే 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని గంగారెడ్డి తెలిపారు. నాటి అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, ముఖ్యంగా యువతకు తెలంగాణ విమోచన పోరాట చరిత్రను తెలియజేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.
స్వేచ్ఛ కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి దేశభక్తి, ధైర్యం నేటి తరానికి స్ఫూర్తిగా నిలవాలని పెద్దోళ్ల గంగారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి పొల్కం వేణు, కౌన్సిలర్ బొట్టు నాగరాజు, దొండి ఈశ్వర్, బారడి ఈశ్వర్, చాకలి గంగారాం, జి.వి. దత్తాద్రి, చిలివేరి లింబాద్రి, బారడి శ్యామ్, వినోద్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వెంకటాపురంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు!

**● ఆలయంలో ఆశీర్వాద దీపోత్సవం, ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ... రక్తదాన, సేవా కార్యక్రమాలు నిర్వహించిన బీజేపీ నాయకులు**









**వెంకటాపురం (నూగూరు), సెప్టెంబర్ 17 (ప్రజావాణి):** వెంకటాపురం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం మరియు భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.
జాతీయ జెండా ఆవిష్కరణ:
మండల కేంద్రంలో పార్టీ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించి, విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ కార్యకర్తలకు, ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు.
ఆశీర్వాద దీపోత్సవం -- పూజలు:
ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని చేపట్టిన 'ఆశీర్వాద దీపం' కార్యక్రమంలో భాగంగా స్థానిక శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాని ఆయురారోగ్యాలతో, క్షేమంగా ఉండాలని కోరుకుంటూ ఆయన పేరు మీద ప్రత్యేక అర్చన నిర్వహించి, ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించారు.
ఆసుపత్రిలో పండ్ల పంపిణీ -- కేక్ కటింగ్:
అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి, అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. ఆ తర్వాత నాయకులు, కార్యకర్తల సమక్షంలో బర్త్‌డే కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రామెల్ల రాజశేఖర్, సీనియర్ నాయకులు ఉప్పల కృష్ణమూర్తి, జల్లిగంపల లక్ష్మీపతి, జిల్లా కౌన్సిలర్ సభ్యులు బొల్లె సునీల్, మండల ప్రధాన కార్యదర్శి నోముల శ్రీకిషన్, కోయిల శ్రీను, అంకాల దుర్గ, (బీజేవైఎం) మండల అధ్యక్షుడు ముడుంబా లోకేష్ మరియు పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ధ్యేయంగా ఇందిరమ్మ ప్రభుత్వం...!

**● రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల కాలంలో పేద ప్రజల సంక్షేమమే ప్రధాన అజెండాగా పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కూసుమంచిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం నాడు లబ్ధిదారులకు నివాస స్థలాల పట్టాలు, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. 173 మంది లబ్ధిదారులకు రూ. 50.86 లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులు, మల్లెపల్లి గ్రామంలో 16 మంది లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇళ్లు, మునిగేపల్లి గ్రామంలో 12 మందికి ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ ని మంత్రి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదవాడి భద్రత, భరోసాయే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రతికూలంగా ఉన్నప్పటికీ, ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటున్నామని స్పష్టం చేశారు.
రాష్ట్ర విభజన తర్వాత ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా ఇప్పటివరకు సుమారు రూ. 3,250 కోట్ల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర వ్యాప్తంగా పేదల వైద్య సహాయం కోసం అందించామని మంత్రి అన్నారు. వైద్యాన్నే కాకుండా పేద పిల్లలకు ప్రైవేట్ రంగానికి దీటుగా ప్రభుత్వ రంగంలో మెరుగైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో మొదటి విడత కింద 4.5 లక్షలు, రెండో విడతలో 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, పాలేరు నియోజకవర్గంలోని అర్హులైన పేదలందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో సగం నిర్మించి వదిలేసిన ఇళ్లను పూర్తి చేసేందుకు ప్రస్తుత ప్రభుత్వం రూ. 1,100 కోట్లు వెచ్చించిందని, ప్రజాధనం వృథా కాకుండా పేదలకు ఇళ్లను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ హయాంలో పేదల కోసం సేకరించి, ఆ తర్వాత ఆక్రమణలకు గురైన నివాస స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకోవాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చామని మంత్రి తెలిపారు. ఆక్రమణల నుంచి విడిపించిన స్థలాలను అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దక్కేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. పేద నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడంలో ఈ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు చేరేలా నిరంతరం శ్రమిస్తామని మంత్రి తెలిపారు. అంతకుముందు మంత్రి తిరుమలాయపాలెం మండలం మేడిదేపల్లి లో రూ. 220 లక్షల వ్యయంతో మెడిదేపల్లి ఆర్ అండ్ బి రోడ్ నుండి బీరోల్ ఆర్ అండ్ బి రోడ్డు వరకు నిర్మించనున్న బీటీ రోడ్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, కూసుమంచి మండల తహసీల్దార్ సైదులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# 1 లక్ష 5 వేల రూపాయలకు విఘ్నేశ్వరుని లడ్డూని దక్కించుకున్న మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 17 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** బీరప్ప గడ్డ డివిజన్లోని ధర్మపురి కాలనీలో శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గణనాధుని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు గుడి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని లడ్డు వేలం పాట కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు. లడ్డు వేలం పాటలో చిలుక నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఎంతో ఉత్కంఠ భరితమైన పోటీలో ఆ విఘ్నేశ్వరుడు తో పాటు పూజించబడిన పవిత్రమైన లడ్డుని 1 లక్ష 5 వేల రూపాయలకు వేలం పాటలో దక్కించుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అనంతరం వారు మాట్లాడుతూ ధర్మపురి కాలనీ సాయిబాబా ఆలయంలో నవరాత్రులు పూజింపబడిన పవిత్రమైన విఘ్నేశ్వర లడ్డూని పొందడం నా పూర్వజన్మ సుకృతమని తెలుపుతూ గతంలో కార్పొరేటర్ గా సాయిబాబా ఆలయమునుండే నా ప్రస్థానం ప్రారంభమైందని తెలుపుతూ ఎంతో ప్రతిష్ట గాంచిన మరియు శక్తివంతమైన సాయిబాబా ఆలయం ఏ కోరికలు అడిగినా తీర్చే ఈ సాయిబాబా ఆలయంలో విఘ్నేశ్వరులు పొందడం నిజంగా కూడా చాలా అదృష్టంగా భావిస్తున్నాను అని తెలుపుతూ వారు చేజిక్కించుకున్న లడ్డుని అందరి భక్తులకు పంచాలని విజ్ఞప్తి చేశారు.
అనంతరం పలు వినాయక మండపాలలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ గణనాధుని నవరాత్రి మహోత్సవాలు ఎంతో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయని వినాయకుడి మండపాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అలంకరణ లైటింగ్ లు ప్రజలను ఎంతో ఆకట్టుకుంటున్నాయని తెలుపుతూ, బస్తీలలో కాలనీలలో ప్రజలు ఈ నవరాత్రి ఉత్సవాలలో ఎంతో ఆనందంగా పాల్గొంటున్నారని పిల్లాపాపలతో ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో నిత్య జీవన శైలిలో ఎంతో బిజీ బిజీగా ఉండే వాతావరణం నుండి ఈ నవరాత్రి ఉత్సవాలలో కాలనీలో బస్తీల్లో కుటుంబాలన్నీ ఒక్క దగ్గరికి చేరి ఎంతో ఆనంద ఉత్సవాలతో గడుపుతున్నారని అన్నారు. ఈ వినాయక మండపాలు కుటుంబాల మధ్య ఆప్యాయత పెరగడానికి దోహదపడతాయని అన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు. కార్యక్రమంలో ధర్మపురి కాలనీ కమిటీ సభ్యులు, మధుకర్ రెడ్డి ,మాణిక్ ప్రభు, ప్రవేశ సింగ్ , భాస్కర్ రెడ్డి, ఒజ శర్మ , శ్రీనివాస్ రెడ్డి,మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని అన్నారు.

# ఘనంగా శాలిగౌరారంలో నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**శాలిగౌరారం సెప్టెంబర్ 17( మన ప్రజావాణి)** శాలిగౌరారం మండల కేంద్రములోని అంబేద్కర్ చౌరస్తాలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా నాయకుడు జమ్ము రమేష్ పాల్గొన్ని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టినారు. పేదలకు ప్రతి మనిషికి ఐదు కేజీలు ఉచితంగా బియ్యం, రైతులకు ఎరువుల సబ్సిడీ, అర్హత కలిగిన ప్రతి రైతుకు పిఎం కిసాన్ సన్మానిధి కింద సంవత్సరానికి ఆరు వేల రూపాయలు,అదే కాకుండా రాష్ట్రాలకు అభివృద్ధికి భారీగా నిధులు ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు అయితగోని గణేష్,బోడ రాజు,యమగాని వీరేందర్,ఎదుల భాస్కర్ రెడ్డి,రచమల్ల శ్రీనివాస్,బీమనబోయిన సైదులు,రెబ్బ ఉమేష్,దేవరకొండ అల్లయ్య,చిలుకూరి వెంకన్న,దోరపల్లి రవి,చిప్పలపల్లి అంజయ్య,గంట యాదగిరి,ఈశ్వర చారి,దేవరకొండ రవి, దేవరకొండ శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# దయర్ గూడా యూత్ ఫోర్స్ గణేష్ మహారాజ్ ని దర్శించుకున్న అంబేద్కర్ క్రికెట్ జట్టు సభ్యులు





**కూకట్‌పల్లి (ప్రజావాణి) సెప్టెంబర్ 17**కూకట్‌పల్లిలో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి,దయర్ గుడాలోని యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడిని జూనియర్ అంబేద్కర్ క్రికెట్ జట్టు సభ్యులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యనిర్వహణ అధ్యక్షులు బొట్టు విష్ణు జట్టు సభ్యులను ఆహ్వానించి సన్మానం చేసి స్వామి వారి తీర్ద ప్రసాదలను అందించారు,ఈ సందర్బంగా జట్టు సభ్యులు మాట్లాడుతు వినాయక చవితి వేడుకలతో ఈ ప్రాంతమంత ఆధ్యాత్మిక శోభను సంతరించుకుందని అన్నారు. కార్యక్రమంలో వినయ్, అఖిల్, ధను, శ్రీనాద్, సోను తదితరులు పాల్గొన్నారు.

# దయర్ గూడా అంబేద్కర్ పార్క్ లో ఘనంగా నాస్తిక దీరుడు

**● EV పెరియార్ రామస్వామి నాయకర్ గారి 147వ జయంతి వేడుకలు**



**కూకట్ పల్లి న్యూస్ ప్రజావాణి (17సెప్టెంబర్ 2026)**కార్యక్రమనీకి ముఖ్య అతిధిలుగా అంబేద్కర్ వాదులు జిహెచ్ఎంసి విశ్రాంతి ఉద్యోగి ఏ.ఈ గుంటూరు రేణు కుమార్ పాల్గోని అంబేద్కర్ విగ్రహనీకి జ్ఞానమాలలు వేసి నివాళులు అర్పించరు. అనంతరం కార్య నిర్వాహకులు కన్వినర్ సింగూరు పాండు మాట్లాడుతూ తమిళ ఆత్మ గౌరవ ప్రతీక పెరియార్ గారు అణిచివేత ఏ స్దయిలో ఉన్న అది నా శత్రువే అనీ గర్జించిన ద్రావిడ సూర్యుడు బాపోనోల దోపిడీ వ్యవస్థను కూల్చి అడుగంటిన ఆత్మగౌరవం కోసం చివరి శ్వాస వరకు పోరాడిన మహనీయులు నాయకర్ గారు అలాగే విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టి రాజకీయాని విప్లవంగా మలచిన దీరుడు అన్ని అన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సభ్యులు బచ్చలి వినోద్ రావు సభ్యులు మీర్ దొడ్డి ఝాను మరియు జ్ఞానమాల నిర్వహణ సలహాదారులు బేగారి నర్సింలు పోతురాజు రమేష్ పసులది రాములు కార్యదర్శి మద్దెల గిరి తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్‌లో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**● జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ ఇప్ప రవళి--సురేందర్**



**దండేపల్లి, సెప్టెంబర్ 17 (సక్రమ ప్రజావాణి):** దండేపల్లి మండలం కొండాపూర్ గ్రామపంచాయతీలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఇప్ప రవళి--సురేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.
1948 సెప్టెంబర్ 17న భారత ప్రభుత్వం చేపట్టిన సైనిక చర్య అనంతరం నిజాం పాలన ముగిసిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలు, సామాజిక సమానత్వం, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దర్శనల నాగేష్ వి బి జి రామ్ జి ఫీల్డ్ అసిస్టెంట్ కొల్లూరి సతీష్ అంగన్వాడి ఉపాధ్యాయురాలు గంధం భాగ్యమ్మ ఆశ కార్యకర్తలు కొల్లూరి సువర్ణ మన్నే సుమలత అంగన్వాడి ఆయా బండారి స్రవంతి వార్డు సభ్యులు సుమన్ బుమరావు శ్రీధర్ గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# బీర్కూర్ పీహెచ్‌సీలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



**బీర్కూర్:** ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని బీర్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ బాపురెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వైద్య సిబ్బంది జాతీయగీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి బాపురెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వ ఆరోగ్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# విమోచన దినాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం



**శాలిగౌరారం సెప్టెంబర్ 17 ( మన ప్రజావాణి)** ఆనాడు నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిన 17 సెప్టెంబర్ చారిత్రాత్మక రోజు అని జమ్ము రమేష్ అన్నారు.శాలిగౌరారం మండల కేంద్రములోని బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ విమోచన దినోత్సవంలో బిజెపి జిల్లా నాయకుడు జమ్ము రమేష్ పాల్గొన్ని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జమ్ము రమేష్ మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినాన్ని కాదని ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను ఆగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం ఎందుకు జరుపుతుందో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు.ప్రజా పాలకాదని ప్రజలు అనుభవిస్తున్న రోదన అని దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు అయితగోని గణేష్,బోడ రాజు,యమగాని వీరేందర్,ఎదుల భాస్కర్ రెడ్డి, రచమల్ల శ్రీనివాస్,బీమనబోయిన సైదులు,రెబ్బ ఉమేష్, దేవరకొండ అల్లయ్య, చిలుకూరి వెంకన్న, దోరపల్లి రవి,ఈశ్వర చారి, దేవరకొండ రవి, దేవరకొండ శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే...

- ప్రత్యేక పూజల నిర్వహణ-అన్నప్రసాద వితరణ.
- పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 17 జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఇందిరా నగర్‌లో అరుంధతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని , అలాగే గంజ్ లోని మార్కెట్ ఏరియా బజరంగ్ వ్యాయామశాల వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గురువారం రోజు దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించి , అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి , మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ , సీనియర్ నాయకులు , స్థానిక కౌన్సిలర్లు , కో-ఆప్షన్ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# చిన్ననాగారంలో ఘనంగా విశ్వకర్మ జయంతి



**ప్రజావాణి,ఇనుగుర్తి:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్ననాగారంలో ప్రపంచ సృష్టికర్త విశ్వకర్మ జయంతిని ఆ గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం పోలోజు ఈశ్వర చారి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా విశ్వకర్మ కు ప్రత్యేక పూజలు చేశారు.సంఘం అధ్యక్షులు ఈశ్వర చారి మాట్లాడుతూ విశ్వకర్మ స్వయంభువుగా, శ్రీకృష్ణునికి ద్వారకా నగరాన్ని, పాండవులకు ఇంద్రప్రస్థ పురాన్ని, దేవతలకు అనేక ఆయుధాలను తయారుచేసి ఇచ్చిన దైవిక శిల్పి సృష్టికర్త అన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చెడుపాక సుజాత యాకయ్య, మాజీ సర్పంచ్ బైరు చిన్న బాలయ్య గౌడ్,వార్డు సభ్యులు మునిగంటి సరిత రాజు చారి, గుండాల మంగమ్మ ధర్మయ్య, చెడుపాక అలివేలు వెంకన్న,రిటైర్డ్ ఏఎస్ఐ పోలోజు మదనాచారి,విశ్రాంత ఆర్టీసీ డ్రైవర్ కొయ్యడి ఏకాంతం గౌడ్,బైరు శ్రీనివాస్ గౌడ్, పోలోజు సోమ సత్యనారాయణ చారి,బ్రహ్మచారి, మునిగంటి డిష్ వెంకన్న,జొన్నలగడ్డ కార్తీక్ రెడ్డి, వట్టె తిరుమల్ రెడ్డి, మహిళా భక్తులు పోలోజు భారతమ్మ,వజ్రమ్మ,పుష్పలీల, నిర్మల,జయమ్మ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డుల పంపిణీ.



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంతని మండలం మల్లెపల్లి గ్రామంలో ఈరోజు ప్రజాపాలన దినోత్సవం చాలా ఘనంగా జరుపుకున్నామని గ్రామ సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ అన్నారు గ్రామ సర్పంచ్ జెండా ఎగురవేసి వేడుకలు నిర్వహించారు ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వ సేవలను సమర్థవంతంగా అందేలా చేస్తానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ కార్యదర్శి ప్రజలు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గణపయ్య పూజలు...

- పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.





**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 17 జిల్లా ప్రతినిధి** భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గురువారం రోజు క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన వినాయక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి , విఘ్నేశ్వరుడి ఆశీస్సులు తీసుకున్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో , ఆయు రారోగ్యాలతో ఉండాలని, నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత అభి వృద్ధి సాధించాలని గణనాథుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి , జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి , మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ పోతంశెట్టి మంజుల , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్ , సీనియర్ నాయకులు , కౌన్సిలర్లు, కో అప్షన్ సభ్యులు , పార్టీ కార్యకర్తలు , అభి మానులు , క్యాంప్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు...

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.





**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 17 జిల్లా ప్రతినిధి** గురువారం రోజు కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ ప్రజా పాలన రాష్ట్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం మహనీయుల చిత్ర పటాలకు , తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళాలు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని జరుపు కుంటున్న ఈ శుభ సందర్భంగా , రాచరిక వ్యవస్థ నుండి ప్రజాపాలన వ్యవస్థ ఆవిర్భావానికి నాంది పలికిన అమరు లైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధు లకు , స్వాతంత్ర్య సమర యోధులందరికీ నా జోహార్లు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక కీలకమైన రోజు. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమై (78) రాలు పూర్తిచేసుకుని 79వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఈ ప్రజాపాలన దినోత్సవాన్ని జరుపు కుంటున్నాము. ఈ కార్య క్రమానికి హాజరైన ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారులు , పాత్రి కేయులు , ఉద్యమ కారులు , కార్మికులు , కర్షకులు , విద్యార్థినీ విద్యార్థులు , మేధావులు మరియు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలందరికీ నా హృదయ పూర్వక శుభాకాంక్షలు. సెప్టెంబర్ 17 అనేది కేవలం ఒక తేదీ కాదు. ఇది ఒక చరిత్ర , ఒక పోరాటం , ఒక త్యాగం , ఒక స్ఫూర్తి. ప్రజల స్వేచ్ఛ , ఆత్మగౌరవం , హక్కుల కోసం సాగిన మహత్తర ఉద్యమానికి ఇది ప్రతీక.

దేశమంతా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య సంబ రాలు జరుపుకుంటున్న సమయంలో హైదరాబాద్ సంస్థాన ప్రజలు మాత్రం స్వేచ్ఛ కోసం పోరాడుతూ నే ఉన్నారు. హైదరాబాద్ సంస్థానంలో భూ స్వాములు , జమీందార్లు , జాగీర్దార్లు , దేశ్‌ముఖ్‌ల ఆధిపత్యం , వెట్టిచాకిరి , అధిక పన్నులు , ప్రజలపై అణచివేత కొనసాగాయి. స్థానిక భాషలకు , ప్రజల హక్కులకు తగిన గుర్తింపు లేకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి పెరిగింది. మరో వైపు రజాకార్ల దమనకాండ ప్రజల పై మరింత భయాందోళనలు కలిగించింది. ప్రజలను చైతన్య వంతులను చేయడంలో గ్రంథాలయ ఉద్యమం , పత్రికలు , ఆంధ్ర మహాసభలు కీలక పాత్ర పోషించాయి. శ్రీ కొమర్రాజు వెంకట లక్ష్మణ రావు కృషితో 1901లో హైదరాబాద్‌లో శ్రీ కృష్ణ దేవరాయ ఆంధ్రభాషా నిలయం స్థాపించబడింది. గోల్కొండ , నీలగిరి వంటి పత్రికలు ప్రజల్లో చైతన్యా న్ని పెంపొందించాయి.

1930 లో జోగిపేటలో జరిగిన ఆంధ్ర మహా సభతో తెలంగాణలో ప్రజా చైతన్యానికి మరింత బలం చేకూరింది. 1930 నుంచి 1946 వరకు జరిగిన ఆంధ్ర మహా సభలు తెలంగాణ జాతీయోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించాయి. 1944లో భువనగిరిలో జరిగిన 11వ ఆంధ్ర మహాసభకు భువనగిరి ముద్దుబిడ్డ శ్రీ రావి నారాయణరెడ్డి అధ్యక్షత వహించడం మన ప్రాంతానికి ప్రత్యేక గౌరవాన్ని తీసుకు వచ్చింది. రాచరిక వ్యవస్థ కు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో మగ్దూం మోహియొద్దీన్ , రాజ్ బహదూర్ గౌర్ , రామానంద తీర్థ , మాడ పాటి హనుమంతరావు , బూర్గుల రామకృష్ణారావు, కొండా వెంకట రంగారెడ్డి, రావి నారాయణరెడ్డి తది తరులు ప్రజలను చైతన్య పరిచారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ఈ ప్రజా పోరాటంలో కీలక పాత్ర పోషించింది. రావి నారాయణరెడ్డి , భీంరెడ్డి నర్సింహారెడ్డి , బొమ్మ గాని ధర్మభిక్షం , ఆరుట్ల రామ చంద్రారెడ్డి , ఆరుట్ల కమలా దేవి , చాకలి ఐలమ్మ , మల్లు స్వరాజ్యం తదితరులు ప్రజా ఉద్య మానికి విశేష సేవలు అందించారు. దొడ్డి కొమురయ్య అమరత్వం తో తెలంగాణ సాయుధ పోరాటం మరింత ఉధృత మైంది. బండి యాదగిరి రచించిన "బండెనక బండి కట్టి..." వంటి పాటలు ప్రజల్లో పోరాట స్ఫూర్తిని రగిలించాయి. గుండ్రాం పల్లి , కడవెండి , రావుల పెంట వంటి ప్రాంతాలు ఉద్యమానికి కేంద్రాలుగా నిలిచాయి. 1948 ఆగస్టు 27న జరిగిన బైరాన్‌పల్లి కాల్పుల సంఘటన తెలంగాణ పోరాట చరిత్ర లో మరచిపోలేని విషాద ఘట్టం. హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేపట్టింది. నిజాం అంగీక రించకపోవడంతో 1948 సెప్టెంబర్ 13న భారత సైన్యం ఆపరేషన్ పోలోను ప్రారంభించింది. చివరకు 1948 సెప్టెంబర్ 17న నిజాంభారత యూనియన్ లో చేరుతున్నట్లు ప్రకటించడంతో హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీన మైంది. ఆ తరువాత ప్రజాస్వామ్య పరి పాలనకు మార్గం ఏర్పడింది. 1952లో జరిగిన ఎన్నికల అనంతరం బూర్గుల రామ కృష్ణారావు ముఖ్య మంత్రిగా హైదరాబాద్ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. అయితే 1956 లో భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా తెలంగాణ ప్రాంతం ఆంధ్ర ప్రాంతంతో కలసి ఆంధ్ర ప్రదేశ్‌గా ఏర్పడింది. కాల క్రమంలో తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయాలపై ప్రజల్లో అసంతృప్తి పెరిగి 1969లో తొలిదశ తెలంగాణ ఉద్యమం ప్రారంభమైంది. అనంతరం మలిదశ ఉద్యమం కూడా సుదీర్ఘంగా కొనసాగింది. నీళ్లు , నిధులు , నియామ కాలతో పాటు తెలంగాణ ఆత్మగౌరవం కోసం సాగిన ఉద్యమం అనేక మంది అమరవీరుల త్యాగాల అనంతరం 2014 జూన్ 2న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంతో విజయవంతమైంది.

తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. ప్రజల సంక్షేమం , పేదల ఆర్థిక భద్రత , రైతుల అభివృద్ధి, మహిళలు , యువత సాధి కారత లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్య క్రమాలను అమలు చేస్తోంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో పరి పాలనను ప్రజలకు చేరువగా తీసుకెళ్ళి , అభివృద్ధి ఫలాలను ప్రజలందరికి అందేటట్లు చేయడానికి సహకరిస్తున్న గౌరవ ప్రజాప్రతినిధులు , జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ భాస్కర్ రావుకి , జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ కి ఇతర జిల్లా అధికారు లకు , అనధికారులు , పాత్రికేయులు , బ్యాంకర్ల కు శాంతి భద్రతలు పరి రక్షిస్తున్న పోలీస్ అధికారు లకు ఈ సందర్బంగా కృతజ్ఞతలు మరియు విద్యార్థిని విద్యార్థులకు శుభాశీస్సులు తెలియ చేస్తూ ఇదే స్ఫూర్తితో అందరము కలిసికట్టుగా పనిచేసి మన జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పాటుపడదాశీ. ఆ దిశలో మనమశీదరం అంకితమై శ్రమిస్తూ. తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి భువనగిరి జిల్లాను అగ్రగామి గా నిలుపుదాం. ఈ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , ఇంచార్జీ కలెక్టర్ భాస్కర్ రావు , ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ , అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి , మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేజ్ చిస్తీ , అడిషనల్ ఎస్పీ లక్ష్మీ నారాయణ , డి.ఆర్.ఓ జయమ్మ , జెడ్పీ సీఈఓ శోభారాణి , ఆర్డీఓ కృష్ణా రెడ్డి , జె.ఏ.సి చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, జిల్లా అధికారులు , ప్రజా ప్రతినిధులు , ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాల స్ఫూర్తితో సమైక్యతను కాపాడుకుందాం





**చిన్నశంకరంపేట,సెప్టెంబర్17, మన ప్రజావాణి:** తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద బీఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు.అనంతరంతెలంగాణ రాష్ట్ర ప్రజలకు జాతీయ సమైక్యతా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మండల నాయకుడు కుమార్ గౌడ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక చారిత్రాత్మకమైన రోజని అన్నారు.నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడానికి ప్రజలు చేసిన పోరాటాలు, త్యాగాలను స్మరించుకో వాల్సిన అవసరం ఉందన్నారు. స్వేచ్ఛ, హక్కుల కోసం పోరాడిన అమరవీరులకు ఈ సందర్బంగా నివాళులర్పించారు.తెలంగాణ సాధన కోసం 1969లో జరిగిన ఉద్యమం,2001లో కేసీఆర్ నాయకత్వంలో ప్రారంభమైన మలిదశ ఉద్యమం,తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పోరాటాన్ని,వారి స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఏకమై రాష్ట్రాన్ని సాధించుకున్న విషయాన్నీ గుర్తు చేశారు.ప్రజలు చైతన్యవంతులై తలుచుకుంటే ఏ ఉద్యమమైన బలపడుతుం దని,ప్రజా ఉద్యమాల స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందా..?,ఇవ్వాళా ఈ ప్రజాపాలనలో రైతులకు సంతోషం ఉందా..? మహిళలకు భద్రత, స్వావలంబనకలుగుతున్నాయా...? యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయా. పేదలకు సంక్షేమం అందుతోందా గ్రామాల్లో అభివృద్ధి జరుగుతోందా ఒక్కసారి ప్రజలు గమనించాలని కోరారు.బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకగా నిలిచి, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం నిరంతరం పోరాడుతుందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. అమరవీరుల త్యాగాలనుస్మరించుకుంటూ,యువతలో చైతన్యాన్ని పెంపొందించి ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకుడు మాజీ సర్పంచ్ సుంకరి కుమార్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్,మాజీ ఎంపీటీసీ ప్రసాద్,మండల నాయకులు తీగుళ్ళ స్వామి, సుధాకర్ నాయక్,పేరూరీ శంకర్,తోట రమేష్,నునావత్ లాలూ నాయక్,మెంతంగారి పాండు, ఆకుల దుర్గయ్య,తాళ్ల రాజు,బందెల సుధాకర్, సుంకరీ వెంకట్, అతెల్లి నాగరాజు, చాకలి శేఖర్, ఆకాష్, రాజు, వినోద్ నాయక్, శ్రీనివాస్ గౌడ్ మరియు నాయకులు విద్యార్థి యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలకు తీవ్ర నిరసన

- హమారా ప్రసాద్ దిష్టిబొమ్మ దగ్ధం
- కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్
- విద్యార్థుల తరగతుల బహిష్కరణ



**నంగునూరు, సెప్టెంబర్ 17:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నంగునూరు మండల కేంద్రంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హమారా ప్రసాద్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఆయన వ్యాఖ్యలను నాయకులు తీవ్రంగా ఖండించారు. అంబేద్కర్ ఆశయాలను, రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని కోరారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరసనలో భాగంగా విద్యార్థులు తరగతులను బహిష్కరించారు. పాఠశాలల బంద్ నిర్వహించారు. హమారా ప్రసాద్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అనంతరం హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ నంగునూరు తహసీల్దార్ ప్రవీణ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. రాజగోపాలపేట పోలీస్ స్టేషన్‌లోనూ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు సర్పంచ్ సానాదుల బాలపోచయ్య, నంగునూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి, తెలంగాణ ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి రాజేందర్ పాల్గొన్నారు.అలాగే మండల దళిత సంఘం నాయకులు అల్లిబిల్లి నరసింగరావు, దేవులపల్లి రాజమౌళి, దేవులపల్లి అయిలయ్య, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు దేవులపల్లి బాలరాజు, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పాపిగాని నరేశ్, నాయకులు దాసరి రమేశ్, బడే రాజయ్య, జెల్ల మహేందర్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దిన వేడుకలు ఘనంగా

- అమరవీరుల త్యాగాలను స్మరించుకున్న బీజేపీ నాయకులు



**నంగునూరు, సెప్టెంబర్ 17 (ప్రజావాణి):** నంగునూరు మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు చౌడచర్ల వెంకటరామిరెడ్డి, సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు రజనీకర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ విమోచన దిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నిజాం పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన పోరాటం చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందన్నారు. తెలంగాణ విమోచన కోసం ఎందరో ఉద్యమకారులు, ప్రజలు చేసిన త్యాగాలను స్మరించుకోవాలని పేర్కొన్నారు. అమరవీరుల పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలంగాణ చరిత్రను యువత తెలుసుకొని, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు కృషి చేయాలని సూచించారు.

అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని బీజేపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పేదల సంక్షేమం, రైతులు, యువత, ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్ వంటి అంశాలను నాయకులు ప్రస్తావించారు. ప్రజా సేవ, దేశాభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోందని వారు పేర్కొన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధానమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని బీజేపీ నాయకులు జిల్లా పార్టీ ఆఫీసులో రక్తదానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జీడిపల్లి రజనీకర్ రెడ్డి, మద్దూర్ శ్రీనివాస్ గౌడ్, సతీష్ గౌడ్, యాదగిరి, కృష్ణ ప్రసాద్ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం




**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** సెప్టెంబర్ 17, 2026: తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్ర గ్రంథాలయం, ఖమ్మంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ, ఖమ్మం చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక ముఖ్యమైన రోజని, ప్రజాస్వామ్య పాలనకు సంబంధించిన చారిత్రాత్మక పరిణామాలను స్మరించుకోవడంతో పాటు, ప్రజాస్వామ్య విలువలు, ప్రజల హక్కులు మరియు బాధ్యతలపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలిపారు. మహ్మద్ ఖాదర్ బాబా మాట్లాడుతూ, ప్రజలకు విజ్ఞానం మరియు సమాచారాన్ని అందించడంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. విద్యార్థులు, యువతలో చరిత్ర, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం మరియు సామాజిక బాధ్యతలపై అవగాహన పెంపొందించేందుకు గ్రంథాలయాలు మరింత చురుకుగా పనిచేయాలని పేర్కొన్నారు.

తెలంగాణ ప్రజల చారిత్రాత్మక పోరాటాలు, త్యాగాలు మరియు ప్రజాస్వామ్య ఆకాంక్షలను నేటి తరానికి చేరవేయడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడుతూ సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. పద్మజ, కార్యాలయ సిబ్బంది, జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పాల్గొన్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# ఆల్ఫోర్స్‌లో ఘనంగా ఫ్రూట్ డే వేడుకలు

- పండ్ల రకాలు.. ఆరోగ్య ప్రయోజనాలపై విద్యార్థుల అవగాహన
- క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, పతకాలు ప్రదానం










**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, భైంసా, సెప్టెంబర్ 17:** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులతో ఫ్రూట్ డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల పండ్లను ప్రదర్శిస్తూ వాటి పేర్లు, పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. చిన్నారుల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించే ఉద్దేశంతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఫార్మేటివ్ అసెస్‌మెంట్‌లో ప్రథమ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి బహుమతులను అందజేశారు. అలాగే రాష్ట్ర, జాతీయ స్థాయిలో యోగా, కరాటే, స్కిప్పింగ్, క్రికెట్ తదితర క్రీడల్లో ప్రతిభ కనబరిచి పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు, పతకాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంతో మంది త్యాగం వల్లనే ఈ స్వేచ్ఛ స్వతంత్రం పొందుతున్నాం

- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే కేశవ రావు
- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలు





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 17 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో గురువారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నివాళ్లు అర్పించి, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మను చౌదరి, ఉప్పల్ డిసిపి సురేష్ కుమార్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి లు కలిసి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు ప్రసంగించారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ ఈ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం మన సొంతం కావడానికి ఎంతోమంది మహనీయుల అసమాన త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ అని, ఆ పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్రంలో మన జిల్లాను అభివృద్ధి పథంలో మొదటిస్థానంలో ఉండేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ప్రభుత్వ పథకాలను పేదలకు అందించడంతోపాటు జిల్లా ను అన్నిరంగాలలో అభివృద్ధి పరచడంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని అన్నారు. జిల్లా అభివృద్ధిలో చెందడం అంటే కలెక్టర్, జిల్లా అధికారులు యంత్రాంగం ఎంతో కృషి చేయడమేనన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడం, అంగన్ వాడీల నిర్వహణ, రేషన్ కార్డుల పంపిణీ, అభయహస్తం పథకాలు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరా మహిళా శక్తి, ఆరోగ్య కేంద్రాలు, రైతు భరోసా, మహిళ, చిన్నారుల భద్రత కోసం టీ సేఫ్ యాప్ వంటి ఎన్నో పథకాలను ప్రజలకు ఉపయోగపడేలా పథకాలను ప్రభుత్వం రూపొందించి అమలు పరుస్తుందన్నారు. తెలంగాణ సాయుధ, రైతాంగ పోరాట యోధులైన మహనీయుల స్ఫూర్తితో రెట్టింపు ఉత్సాహముతో అందరం కలిసికట్టుగా శ్రమించి సంక్షేమం మరియు సమతుల్య అభివృద్ధి కలను సాకారం చేసుకోవాలన్నారు. ఈ వేడుకల్లో జిల్లా మార్కెటింగ్ కమిటి చైర్మన్ నర్సింహులుయాదవ్ గ్రాంధాలయ కమిటి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టిఏ కమిటి సభ్యులు జైపాల్ రెడ్డి, డిఆర్ఓ మాలతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు సహించేది లేదు.

- కోదాడలో హమారా ప్రసాద్ దిష్టిబొమ్మ దహనం.
- హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్టు చేయాలి..
- ఎమ్మార్పీఎస్ డిమాండ్..



**కోదాడ, సెప్టెంబర్ 17/ప్రజావాణి** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ను కల్పిత నాయకుడిగా చిత్రీకరిస్తూ పుస్తకం రాసిన హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బచ్చలకూరి నాగరాజు మాదిగ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య, రాష్ట్ర అధ్యక్షుడు కేదాసి మోహన్ పిలుపు మేరకు గురువారం కోదాడ పట్టణ పరిధిలోని హుజూర్ నగర్ రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద హమారా ప్రసాద్ దిష్టిబొమ్మను దహనం చేశారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించిన మహాత్ముడిని కించపరచడం 140 కోట్ల భారతీయులను అవమానించడమేనన్నారు. ఈనెల 18న జరగబోయే పుస్తకావిష్కరణను నిలిపివేసి, ముద్రించిన ప్రతులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ జిల్లా మానిటరింగ్ కమిటీ మెంబర్ కాంపాటి శ్రీను, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందుకూరి నాగేశ్వరరావు, పిడమర్తి బాబురావు, రాజేష్, జాని, విజయ్, కాశి, కళ్యాణ్, పంది కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కామారం తండాలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు



**చిన్నశంకరంపేట, సెప్టెంబర్17, మన ప్రజావాణి:** కామరాం తండా లో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ నాయకులు. అనంతరం వారు మాట్లాడుతూ తండాలను గ్రామపంచాయతీలుగా 6 నుంచి 10% రిజర్వేషన్లను పెంచిన ఘనత కెసిఆర్ కి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు హలవత్ వినోద్ నాయక్, మరియు ఉప సర్పంచ్ నరేష్ రవీందర్, కిషన్, మున్య, మోహన్, శంకర్, నాను, మహేందర్, చందర్, చంద్రశేఖర్, సుమన్, కేతావత్ హరి, దేవుల, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థులకు చికిత్స





**మన ప్రజావాణి ప్రతినిధి సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 17** మునిపల్లి మండలం పెద్దలోడి గ్రామంలోని పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి సుమారు 20 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిన్న కొద్దిసేపటికే విద్యార్థులకు వాంతులు, కడుపునొప్పి వంటి సమస్యలు తలెత్తినట్లు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు వెంటనే అస్వస్థతకు గురైన విద్యార్థులను సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థులందరికీ వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై సంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి మాట్లాడుతూ, పెద్దలోడి పాఠశాలలో విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలుసుకుని వారందరినీ సంగారెడ్డి ఆసుపత్రికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులందరూ బాగానే ఉన్నారని, వైద్యులు పర్యవేక్షిస్తూ చికిత్స అందిస్తున్నారని చెప్పారు. విద్యార్థులు అస్వస్థతకు గురికావడానికి గల కారణాలను పూర్తిస్థాయిలో తెలుసుకుంటామని డీఈఓ రోహిణి తెలిపారు. ఘటనపై సంబంధిత వివరాలను సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు

# విశ్వకర్మ భగవానుడి సేవలు స్ఫూర్తి దాయకం...

- రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.



**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 17 జిల్లా ప్రతినిధి** శిల్పకళ , నిర్మాణ రంగం, చేతివృత్తులు , సాంకేతిక నైపుణ్యాలకు విశ్వకర్మ భగవానుడి సేవలు స్ఫూర్తి దాయకమని తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గురువారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో భగవాన్ విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా జిల్లా వెనుక బడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు , ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ , రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి , మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి , గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేజ్ చిస్తీ లతో కలసి తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి రాష్ట్ర విరాట్ విశ్వ కర్మ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి , పూల మాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు. కుల సంఘాల నాయకులు , ప్రజా ప్రతినిధులు , అధి కారులు పాల్గొని , భగవాన్ విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూల మాలలు వేసి , ఘనంగా నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి సుబ్బారెడ్డి, విశ్వబ్రాహ్మణ కుల నాయకులు , సంఘ నాయకులు , ప్రజా ప్రతి నిధులు , జిల్లా అధి కారులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నరసాయపల్లిలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



**మద్దూరు సెప్టెంబర్ 17, ప్రజా వాణి,** మండలంలోని నర్సాయపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో మద్దూరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, సర్పంచ్ శనిగరం.సత్యనారాయణ అధ్యక్షతన గ్రామ పంచాయతీ ఆవరణలో సెప్టెంబర్ 17 వ రోజున "ప్రజాపాలన దినోత్సవం" పురస్కరించుకొని పతకావిష్కరణ చేశారు. ఆనంతరం సర్పంచ్ ప్రజాపాలన దినోత్సవం గురించి మాట్లాడారు. ఈ సమావేశానికి ఉప సర్పంచ్ మంతెన.భరత్ రెడ్డి వార్డు సభ్యులు గట్టు.సంతోష్, రాగుల. బాలనర్సయ్య, తుమ్మల.శ్రీను మరియు పంచాయతీ కార్యదర్శి, గ్రామ పరిపాలన అధికారి మరియు ప్రైమరీ మరియు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం

- మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్
- కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి





**జమ్మికుంటసెప్టెంబర్ 17 (ప్రజావాణి)**జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం వద్ద ఈరోజు ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి కౌన్సిలర్స్,మేనేజర్ గుర్రాల రాజిరెడ్డి సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్ ,వార్డు ఆఫీసర్స్,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు గట్ల మల్యాల విద్యార్థులు ఎంపిక

- జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ.. రాష్ట్ర స్థాయికి ఏడుగురు విద్యార్థులు



**ప్రజావాణి,గట్ల మల్యాల, సెప్టెంబర్ 17:**సాఫ్ట్‌బాల్ క్రీడలో గట్ల మల్యాల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ నెల 8న సిద్దిపేటలో జిల్లా స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జడ్పీహెచ్ఎస్ గట్ల మల్యాల విద్యార్థులు పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.పాఠశాలకు చెందిన బి. అర్చన, బి. దీపిక, బి. అర్పిత, బి. ఐశ్వర్య, బి. హర్షిత, ఎం. లాస్య, ఎస్. నందిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు ఈ నెల 18, 19, 20 తేదీల్లో నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లిలో నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. రమేష్ తెలిపారు.రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఆప్ కమిటీ చైర్మన్ గాండ్ల తిరుమల, గ్రామ సర్పంచ్ ఇంగ నరేష్, ఉప సర్పంచ్ తిప్పని శ్రీనివాస్ అభినందించారు.విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.విద్యార్థులకు క్రమం తప్పకుండా శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయులు డి. రాజ్‌కుమార్ను కూడా వారు అభినందించారు.విద్యార్థుల ప్రతిభ పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయిలోనూ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహణ





**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథని మండలం గుంజపడుగు గ్రామంలో ఈరోజు తెలంగాణ విమోచన దినాన్ని చాలా ఘనంగా నిర్వహించామని గుంజపడుగు గ్రామ సర్పంచ్ దండ వేన సంధ్య బానేష్ అన్నారు తెలంగాణ విమోచన కోసం సాగిన పోరాటంలో అనేకమంది ప్రజలు ఉద్యమకారులు రైతులు మహిళలు ధైర్యంగా పాల్గొని తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారు నిజాం పాలనలోని నిర శీకుశ విధానాలు వెట్టిచాకిరి భూస్వాములు దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించారు గ్రామీణ ప్రాంతాల్లో రైతులు కూలీలు సంఘటితమై తమ హక్కుల కోసం పోరాడారు ఈ పోరాటంలో అనేకమంది అరెస్టులు చిత్రహింసలు ఎదుర్కొన్నప్పటికీ వెనకడుగు వేయలేదు స్వేచ్ఛ సమానత్వం సామాజిక న్యాయం కోసం చైతన్యం తీసుకురావడంలో ఉద్యమకారుల పాత్ర కీలకంగా నిలిచింది తెలంగాణ విమోచన కోసం పోరాడి అమరులైన అప్పటి అమరుల స్థూపాన్ని అప్పటి భారత ప్రభుత్వం గుంజపడుగు గ్రామంలో ఆవిష్కరించారు అప్పటినుండి ఇప్పటివరకు ఆ స్తూపం చెక్కుచెదరకుండా అలాగే ఉంది ఆ స్తూపానికి గ్రామ సర్పంచ్ సంధ్య బానే ష్ కాంగ్రెస్ పార్టీ మంతని మండల అధ్యక్షుడు ఆయిల్ ప్రసాద్ శశిభూషణ్ కాచే మెట్టు రామ్మూర్తి మంథని సత్యం ఎండి జాఫర్ రాహుల్ రమేష్ ఉదయ శంకర్ కుడుదల వెంకన్న పూలమాలలు వేసి దేశభక్తిని చాటుకున్నారు ఇలాంటి చారిత్రాత్మక సింహాలను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని సర్పంచ్ అన్నారు

# ప్రజాపాలన స్ఫూర్తితో ప్రజలకు సేవలందించాలి

- మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి



**నంగునూరు, సెప్టెంబర్ 17 (ప్రజావాణి):** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో గురువారం వేడుకలు నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్, టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య విలువలు, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రజాపాలన కొనసాగాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలని సూచించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు, నాయకులు ముందుండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య, చలికాని యాదగిరి, అనరాజు నాగరాజు, గౌరబోయిన సంపత్, జంగటి శ్రీనివాస్, దాసరి కిషన్,రాగుల కనకయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాండ్ల రమేష్,ఐలేని యాదగిరి గౌడ్, నాగరాజుపల్లి బాలయ్య, బాగు శ్రీకాంత్ యాదవ్,పంగ రాజశేఖర్ రెడ్డి ఎండి ఎజాస్‌తో పాటు పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలి...

- రాష్ట్ర సంక్షేమ పథకాలు అందించాలి.
- తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి అధ్యక్షులు గొట్టిపాముల బాబురావు.





**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 17 జిల్లా ప్రతినిధి**ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు జారీ చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని "తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి" అధ్యక్షులు గొట్టి పాముల బాబూరావు డిమాండ్ చేశారు. గురువారం రోజు భువనగిరి జిల్లా కేంద్రం లోని అమరవీరుల సంస్మరణ స్థూపం వద్ద పూలమాలలు వేసి అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన "తెలంగాణ రాష్ట్ర సంపూర్ణ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో" ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిపేస్టో లో ప్రకటించిన ప్రకారం ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం , పెన్షన్ , ఆరోగ్య భీమా , ఆర్టీసీ , రైల్వేల్లో ఉచిత రవాణా సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి ఆధ్వర్యం లో ఉద్యమకారులను గుర్తించి వారికి సంస్థ ఆధ్వర్యంలో ధృవీకరణ పత్రాలు అందజేస్తా మన్నారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి ప్రధాన కార్యదర్శి కొడారి వెంకటేష్ , ఉపాధ్యక్షులు కొత్త బాలరాజు , సభ్యులు మాటూరి అశోక్ , సుర్వి శ్రీనివాస్ , లెక్చరర్ ఫోరం కన్వీనర్ కొడిమాల కృష్ణ, భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట నర్సింహ , భువనగిరి మాజీ మండలాధ్యక్షులు అతికం లక్ష్మీనారాయణ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు బీసు కుంట్ల సత్యనారాయణ, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నిషంగి విద్యాసాగర్ , అంగన్వాడీ జేఏసీ దంతూరి బాగ్యమ్మ , ఆటో జేఏసీ గొర్ల లక్ష్మణ్ , విద్యార్థి జేఏసీ బి. నరేష్ నాయకులు వినోద్ , బాలూ గౌడ్ , అనిల్ , మట్ట ఆంజనేయులు , బాలా చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి హితమే లక్ష్యంగా గణపతి ప్రతిష్ఠ

- అంక్సాపూర్ పాఠశాలలో పర్యావరణ గణపతి
- మట్టితో గణపతి.. విత్తనాలతో అలంకరణ
- జలచరాలకు ఆహారంగా విత్తనాలు



**ఆర్మూర్ టౌన్, సెప్టెంబర్ 17(మన సమగ్ర ప్రజావాణి):**అంక్సాపూర్ ఉన్నత పాఠశాలలో పర్యావరణహిత గణపతిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు పాఠశాల ఆధ్వర్యంలో ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్. మల్లీశ్వరి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ ఏడాది బంకమట్టితో గణపతి విగ్రహాలను తయారు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. పాఠశాలలోని భౌతిక, రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు పశువుల రఘునాథ్ మార్గదర్శకత్వంలో విద్యార్థులు బంకమట్టితో గణపతి విగ్రహాలను తయారు చేసి స్థానిక ప్రజలకు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులచే బంకమట్టితో మూడు అడుగుల ఎత్తైన వినాయక విగ్రహాన్ని తయారు చేసి, దానికి వివిధ రకాల విత్తనాలను అతికించినట్లు తెలిపారు. ఇందులో జొన్నలు, రాగులు, ఉలవలు, ధనియాలు, నువ్వులు, పప్పుధాన్యాలు, మొక్కజొన్న తదితర విత్తనాలను ఉపయోగించినట్లు వివరించారు. ఈ విగ్రహాన్ని చెరువులో నిమజ్జనం చేసిన అనంతరం విత్తనాలు నీటిలో కలవడం ద్వారా జలచరాలకు ఆహారంగా ఉపయోగపడతాయని తెలిపారు. అలాగే బంకమట్టి నీటిని శుద్ధి చేయడంలో కూడా దోహదపడుతుందని ప్రధానోపాధ్యాయురాలు మల్లీశ్వరి పేర్కొన్నారు.

పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు, ప్రకృతిని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిలో పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆమె తెలిపారు.

# ఏ బి వి పి ఆధ్వర్యంలో భారీ జాతీయ జెండాతో తిరంగా ర్యాలీ

- హాజరైన రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు
- సామా న్య ప్రజల అసామాన్య పోరాటం,సర్దార్ పటేల్ తోడ్పాటుతోనే నైజాం నుండి విముక్తి
- నిజాంను కీర్తించడమంటే అమరులత్యాగాలను కించపరచడమే
- ఒక వర్గం ఓట్ల కోసమే నిజాంపై పొగడ్తలు కురిపిస్తున్న రేవంత్ రెడ్డి
- తెలంగాణ ప్రజలకు రేవంత్ క్షమాపణ చెప్పాలి
- తెలంగా ణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి






**జమ్మికుంట సెప్టెంబర్ 17 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణంలో ఆధ్వర్యంలో ఏబీవీపీ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని డిగ్రీ కళాశాల నుండి సువర్ణ ఫంక్షన్ హాల్ వరకు భారీ జాతీయ జెండాతో తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు హాజరు కావడం జరిగింది.ర్యాలీ అనంతరం సువర్ణ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం అక్కడే నిర్వహించిన సెమినార్ లో పాల్గొని ప్రసంగించారుఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూనిజాం ఏడో నవాబు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ మరియు ఆయన రాక్షస మూకలైన రజాకార్లుచేసిన అకృత్యాలనువివరించారు.1947 ఆగస్టు 15న దేశమంతటికీ స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, నిజాం హైదరాబాద్ సంస్థానాన్ని స్వతంత్ర రాజ్యంగా ప్రకటిస్తూ ప్రజలపై దారుణమైన అణచివేతకు పాల్పడ్డారని పేర్కొన్నారు. పన్నులు (జిజ్యా) చెల్లించడానికి నిరాకరించి, తమ ఊరిని కాపాడుకునేందుకు పోరాడిన బైరానపల్లి గ్రామానికి చెందిన వందలాది మంది అమాయక గ్రామస్తులను రజాకార్లు దారుణంగా కాల్చిచంపారనిగుర్తుచేశారుఅలాగేపరకాల్ .దారణం ,గుండ్రంపల్లి వంటి అనేక ప్రాంతాల్లో జరిపిన నరమేధాలు దక్షిణ భారతదేశపు జాలియన్‌వాలా బాగ్ ఘట్టాలను తలపించాయని వివరించారు. తెలంగాణలో ఏ పల్లెను అడిగినా నిజాం,వాడి ప్రైవేట్ సైన్యమైన రజాకార్ల దారుణాలను తెలుపుతాయని అన్నారు.నిజాం సాగించిన పాలనకు చరమగీతం పాడేందుకు ఇక్కడి సామాన్య ప్రజలే అసామాన్య పోరాటం చేశారని, వారికి తోడుగా భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సమర్థ నాయకత్వంలో భారత సైన్యం 1948 సెప్టెంబర్ 13న 'ఆపరేషన్ పోలో' (పోలీస్ యాక్షన్) చేపట్టిందని తెలిపారు. కేవలం 5 రోజుల్లోనే (సెప్టెంబర్ 17 1948న) నిజాం సైన్యం లొంగిపోవడంతో హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమై తెలంగాణ ప్రజలకు నిజమైన స్వేచ్ఛ లభించిందని చెప్పారు. కానీ ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజాం గొప్పోడనీ పొగుడుతున్నాడని,ఓటు బ్యాంక్ పాలిటిక్స్ కోసం ఎంతకైనా కాంగ్రెస్ పార్టీ దిగజారుతుందని, నిజాం వాడి ప్రైవేట్ సైన్యమైన రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలర్పించిన పోరాట యోధుల త్యాగాలను కించ పరుస్తున్నారని అన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.నిజాం దేనికి గొప్ప మా ఆడబిడ్డలను వివస్త్రచేసిబతుకమ్మలదించినందుకాఊర్లమీదపడిచంపినందుకాఆడబిడ్డలను మానభంగాలు చేసినందుకా పండిన పంటలను లాక్కొని పన్ను వసూలు చేసినందుకా లేక తల్లుల చనుపాలపై పన్ను వసూలు చేసినందుకా అని నిలదీశారు.ఒక వర్గం సంతుష్టికరణ కోసం ముఖ్యమంత్రి అమరుల త్యాగాలను కించపరిచారని దుయ్యబట్టారుదేశ ఐక్యత,సమగ్రత జాతీయ భావాల వ్యాప్తి కోసం అఖిల భారత విద్యార్థి పరిషత్ ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తుందని స్పష్టం చేశారుఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా జిల్లా కన్వీనర్ పూసల విష్ణు రాష్ట్ర నాయకులు గోస్కుల అజయ్ నగర కార్యదర్శి శశాంక్ నగర సంయుక్త కార్యదర్శిలు ఆరిఫ్, రోహిత్ ఆఫ్రిద్ ఖుషి నగర ఉపాధ్యక్షులు ఆదిత్య మూవీస్ సాత్విక్,మనోజ్ రిషికేష్ సల్మాన్ విష్ణు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థి దశ నుంచే ఆర్థిక అక్షరాస్యత అవసరం

- సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన తప్పనిసరి
- బ్యాంకింగ్, పొదుపుపై అవగాహన కలిగి ఉండాలి: ఎల్‌డీఎం రామ్‌గోపాల్





**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, భైంసా, సెప్టెంబర్ 17:--** విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతతో పాటు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్‌గోపాల్ సూచించారు. గురువారం భైంసా పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆర్థిక అక్షరాస్యత, బ్యాంకింగ్ అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌డీఎం రామ్‌గోపాల్ మాట్లాడుతూ.. చిన్ననాటి నుంచే విద్యార్థులు బ్యాంకింగ్ వ్యవస్థపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతను కలిగి ఉండటంతో పాటు పొదుపు అలవాటును పెంచుకోవాలని తెలిపారు. ప్రస్తుత కాలంలో సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులకు బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, పాస్‌వర్డ్ వంటి సమాచారాన్ని వెల్లడించరాదని సూచించారు. సైబర్ మోసాలపై విద్యార్థులు అవగాహన పెంచుకుని, తమ ఇళ్లలో తల్లిదండ్రులకు కూడా వాటి గురించి వివరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండి, బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మత చరిత్ర కాదు వర్గ పోరాట చరిత్ర

- కమ్యూనిస్టులే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు
- సిపిఎంపార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

**జమ్మికుంట సెప్టెంబర్ 17 (ప్రజావాణి)** జమ్మికుంట మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ముగింపు సభ కామ్రేడ్ దండి సతీష్ అధ్యక్షతన జరిగిందిఈ సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి హాజరై మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని వక్రీకరించే కుట్ర జరుగుతుందని ఇది హిందువులకు ముస్లింలకు మధ్య జరిగిన గొడవ అని మతోన్మాదులు అబద్ధపు ప్రచారాన్ని చేస్తున్నారని నిజంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మత పోరాటం కాదని వర్గ పోరాటమని అన్నారుఈ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని మతోన్మాదులకు అనువంత సంబంధంలేదనిఅన్నారుభూమి భుక్తి వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం అంటరానితనం కులవివక్ష దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన మహోజ్వల పోరాటమే తెలంగాణ రైతు సంఘం పోరాటం అని అన్నారుఈ పోరాటంలో చిట్యాల ఐలమ్మ దొడ్డ కొమరయ్య రావి నారాయణరెడ్డి భీమిరెడ్డి నరసింహారెడ్డి పుచ్చలపల్లి సుందరయ్య మల్లు స్వరాజ్యం షేక్ బందగి బద్దం ఎల్లారెడ్డి ముఖ్దుం మెయిన్ద్దిన్ లాంటి అనేకమంది అమరవీరులు దున్నేవానికి భూమి కావాలని దొరల ఆధిపత్యాన్ని వ్యతిరేకిస్తూ 3,500 గ్రామాలలో



గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటు చేసి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి నాలుగువేల 500 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు అమరులయ్యారనిఅన్నారుఇట్లాంటి మహత్తర పోరాటాన్ని విమోచన దినమని విద్రోహ దినము అని రకరకాల పేర్లతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఇది విద్రోహం విమోచనం కాదనీ విలీనదినమనిఅన్నారుపోరాటంలో పాల్గొన్న అమరులందరికీ జోహార్లు అర్పించారు. రాబోయే కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల పైన ప్రజల హక్కుల కోసం సమసమాజ స్థాపన కోసం ప్రజా పోరాటంలో ప్రజలందరూ పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల శంకర్, మండల కార్యదర్శి జక్కుల రమేష్, మండల కమిటీ సభ్యులు బాసిర సంపత్ రావు వడ్లూరి కిషోర్ కన్నం సదానందం వీర రాజకుమారి బైరం సమ్మయ్య, రాచపల్లి తిరుపతి ఐలయ్య నాయకులు సాగర్లకుమార్ పోచయ్య కిరణ్ కరుణాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు

# మెగా జాబ్ మేళా సన్నాహక సమావేశం...

- పాల్గొన్న నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.
- 19న కోదాడలో మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి.
- యువతకు పిలుపునిచ్చిన మంత్రి ఉత్తమ్.

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 17 జిల్లా ప్రతినిధి**ఈ నెల 19వ తేదీన కోదాడలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా ఏర్పాట్లపై యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్లో పారిశ్రామికవేత్తలు విద్యా సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య , జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ భాస్కర్ రావు , జిల్లా ఎస్పీ




అక్షాన్ష్ యాదవ్ , అడిషనల్ కలెక్టర్ వెంకా రెడ్డి , మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి , జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి , ఇతర అధి కారులు , ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెగా జాబ్ మేళాలో వివిధ పరి శ్రమలు ,




సంస్థల ద్వారా యువతకు అందించ నున్న ఉద్యోగ అవ కాశాలు , జాబ్ మేళా నిర్వహణకు సంబం ధించిన ఏర్పాట్ల పై చర్చించారు. ఈ సదవ కాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసు కోవాలని మంత్రి ఉత్తం పిలుపునిచ్చారు.

# చిరుమర్రి చెరువు వద్ద రూ. 2.90 కోట్లతో పర్యాటక వసతుల అభివృద్ధి

- ముదిగొండ మండల కేంద్రంలో 40 లక్షలతో నూతన గ్రంథాలయ భవనం
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**ముదిగొండ, సెప్టెంబర్ 17 ప్రజావాణి ప్రతినిధి**చిరుమర్రి చెరువు వద్ద రూ. 2.90 కోట్లతో పర్యాటక వసతుల అభివృద్ధి పనులకు రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపన చేశారు. ఖమ్మం జిల్లాలోని చిరుమర్రి చెరువును ఆకర్షణీయమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, జిల్లాలో పర్యాటకాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, స్థానికులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేలా చెరువును సుందరీకరిస్తున్నామని స్పష్టం చేశారు.

ఈ ప్రాజెక్టు కోసం వైఏటీ ఽ సి శాఖ ద్వారా రూ. 2.90 కోట్ల పరిపాలనా అనుమతులను ప్రభుత్వం మంజూరు చేసింది. నిర్ణీత ఆరు నెలల గడువులోగా పనులన్నింటినీ పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఇక్కడ పర్యాటకుల సౌకర్యార్థం రెండు ఫుడ్ కియోస్క్‌లు (ఆహార శాలలు), విశ్రాంతి కోసం సుందరమైన గెజిబోలు, ఆధునిక టాయిలెట్ బ్లాక్, మెరుగైన విద్యుద్దీకరణ, ఆకర్షణీయమైన ల్యాండ్‌స్కేప్, హార్డ్‌స్కేప్ తోటలు, నడక దారులు మరియు విశాలమైన పార్కింగ్ వసతులను అందుబాటులోకి తీసుకురానున్నారు. త్వరలోనే పనులన్నీ పూర్తి చేసి ఈ పర్యాటక



కేంద్రాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని అధికారులు తెలిపారు.

ముదిగొండలో రూ. 40 లక్షలతో నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలి ముదిగొండ మండల కేంద్రంలో గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో రూ. 40 లక్షల వ్యయంతో చేపడుతున్న నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపన చేశారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు, నిరుద్యోగులు, ప్రజలకు ఆధునిక వసతులతో కూడిన సమాచారాన్ని అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.

?ఈ గ్రంథాలయ భవన నిర్మాణం వేగవంతంగా పూర్తయి



ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత ఈ గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపనలి ముదిగొండ మండలంలోని వనంవారి కృష్ణపురం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 20 లక్షలతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, సుడా చైర్మన్ దుర్గాప్రసాద్, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, సిపిఓ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రామంతాపూర్ లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 17 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా రామంతాపూర్ మెయిన్ రోడ్ వద్ద ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహంవద్ద జాతీయ స్ఫూర్తి, దేశభక్తి, ఐక్యతను ప్రతిబింబించేలా ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజా నాయకులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బీయూా ప్రభాకర్ అన్న పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతంతో కార్యక్రమాన్ని నిర్వహించారు.

పటేల్ విగ్రహం నుంచి భారతమాత విగ్రహం వరకు భారీ ర్యాలీ జెండా ఆవిష్కరణ అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం నుంచి రామంతాపూర్ మినీ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న భారతమాత విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

జాతీయ జెండాలతో

నోట దేశభక్తి నినాదాలతో రామంతాపూర్ అంతా జాతీయ స్ఫూర్తితో ఉత్సాహభరితంగా మారింది. ఈ సందర్భంగా ప్రభాకర్ అన్న మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవం తెలంగాణ చరిత్రలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన రోజని పేర్కొన్నారు.

దేశ సమైక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు చూపిన దృఢ సంకల్పం, నాయకత్వం, దేశ సమగ్రత పట్ల ఆయన అంకితభావం ప్రతి భారతీయుడికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.



దేశ సమగ్రత, జాతీయ ఐక్యత, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, ప్రజల హక్కుల కోసం పోరాడిన అమరవీరులు, ఉద్యమకారుల త్యాగాలను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి కక్కిరేణి చేతన హరీష్ రామంతపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా , ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు జగన్ యాదవ్ బిజెపి సీనియర్ నాయకులు బుర్ర రాజేశ్వర్, రేవు నరసింహ కురుమ, తాళ్ల బాలకృష్ణ గౌడ్, కొంపల్లి ఉపేందర్, తిండేరు హనుమంతరావు, ఇటుకల వెంకటేష్, నందకిషోర్ యాదవ్, చంద్రమౌళి, సంకురి కుమారస్వామి, దర్శనాల సుధాకర్, పలుగుల అంజయ్య పటేల్, మాసి రెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎష్ట రాములు, మహేశ్వర్ రెడ్డి, ఆది సత్యనారాయణ, ఉలిగొండ నారాయణ దాస్, గుండె బిక్షపతి, ఉపేందర్ యాదవ్, వెంకట్ రెడ్డి, బొడ్డుపల్లి ఆనంద్, వేముల తిరుపతయ్య, రామబ్రహ్మం, ఓగిరాల సిద్ధార్థ, పర్రి శ్రీనివాస్, వల్లపు టిల్లు యాదవ్, పబ్బాల రాము, పర్వతాలు, నాగేష్, లింగం, మురళి మోహన్, డాక్టర్ యాదగిరి, ముకేశ్‌లి మహిళా నాయకురాలు అంబటి భాగ్యలక్ష్మి, భోగాల అరుణ, సువర్ణ షిండే, కీర్తి, రమాదేవి హబ్సిగూడ డివిజన్ నాయకులు, వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సోపుటప్పు రాజకీయాలను మానుకోవాలి

- సపావట్ సుమన్ (సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి)



**హుజూర్నగర్ సెప్టెంబర్ 17 (ప్రజావాణి)** గత 30 సంవత్సరాలు గా ఈ ప్రాంత ప్రజల ఓట్లతో వివిధ పదవులు అనుభవిస్తున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఈ ప్రాంత ప్రజలను మోసం చేస్తూ నయవంచక పాలన చేస్తున్నారని సుమన్ ఆరోపించారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయల సుమారు 16 సిమెంట్ కంపెనీలు ఉండగా స్థానికులకు ఎటువంటి ఉద్యోగ అవకాశాలు లేక హైదరాబాద్ విజయవాడ గుంటూరు పరిసర ప్రాంతాల్లో హోటల్లో పనిచేస్తూ, ఆటోలు నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నారని, సిమెంట్ కంపెనీలను తన ఎన్నికల ఫండ్ కోసం ఉపయోగించుకుంటున్నారని సుమన్ ఆరోపించారు. స్థానిక సిమెంట్ ఫ్యాక్టరీలలో ఎంతమందికి ఏ ఉద్యోగాలు ఇచ్చారో ఇప్పటివరకు ఒక లెక్క లేదని సిఎస్ఆర్ ఫండ్ మినరల్ ఫండ్ ఏమయ్యాయో కూడా అర్థం కావట్లేదని దీనిపై వెంటనే ఉత్తంకుమార్ రెడ్డి సమాధానం చెప్పాలని సుమన్ డిమాండ్ చేశారు. గతంలో హుజూర్నగర్ లో నిర్వహించిన జాబ్ మేళాలో ఏఏ కంపెనీలలో ఎంతమందికి ఎటువంటి ఉద్యోగాలు ఇచ్చారో డేటా తో సహా బయటపెట్టాలని సుమన్ డిమాండ్ చేశారు. మాయ మాటలతో ప్రజలను మోసం చేయడం ఉత్తమ్ కుమార్ రెడ్డి కె సాధ్యమని సుమన్ ఆరోపించారు.హుజూర్నగర్ లో జాబ్ మేళా అని చెప్పి మభ్యపెట్టి మోసం చేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పుడు కోదాడ లో జాబ్ మేళా అని పెట్టి ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు చైతన్యమయ్యారని మీ యొక్క మోసాలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెప్పి మీరు ఎక్కడి నుంచి వచ్చారో అక్కడికే తిరిగి పంపించే ఆలోచనలో హుజూర్నగర్, కోదాడ ప్రజలు ఉన్నారని సుమన్ దుయ్యబట్టారు. ఉత్తంకుమార్ రెడ్డి కి చిత్తశుద్ధి ఉంటే స్థానిక సిమెంట్ ఫ్యాక్టరీలలో ఎన్ని ఉద్యోగాలు ఉన్నాయో డేటాతో సహా బయటపెట్టి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ఇచ్చి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

# రాయపోల్ మండల కేంద్రంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**రాయపోల్ సెప్టెంబర్ 17(ప్రజావాణి):** రాయపోల్ మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో



ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. విశ్వబ్రాహ్మణుల ఐక్యతను మరింత బలోపేతం చేసుకుంటూ, సంఘం అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.విశ్వకర్మ జయంతి సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. సంప్రదాయ దుస్తుల్లో పాల్గొన్న సంఘం సభ్యులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమ్మరి బ్రహ్మాచారి, వడ్ల నరసింహ చారి ,వడ్ల బాల చారి ,ఆవు సుల సంతోష్ ,వడ్ల సుదర్శన్, కమ్మరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏం పి యు పి ఎస్ పాఠశాలలో 3లక్షలతో నూతన మరుగు దొడ్ల నిర్మాణానికి భూమిపూజ



**మద్దూరు సెప్టెంబర్ 17, ప్రజా వాణి** మండలంలోని జాలపల్లి గ్రామ అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండే మాజీ జడ్ పి టి సి సభ్యులు,ప్రజల మన్ననలు పొందిన నాయకులు గిరి కొండల్ రెడ్డితో కలిసి గ్రామ సర్పంచ్ చెట్కూరి కమలాకర్ యాదవ్ ఏం పి యు పి ఎస్ పాఠశాలలో నూతన మరుగుదొడ్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు.విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, పాఠశాలలో శిథిలావస్థకు చేరిన ప్రస్తుత టాయిలెట్ల స్థానంలో ?3 లక్షల వ్యయంతో నూతన టాయిలెట్ల నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.ఎస్ బి ఎం 70% -- గ్రామ పంచాయతీ 30% నిధులతో చేపట్టనున్న ఈ నిర్మాణానికి మూడు నెలల క్రితం ప్రతిపాదనలు పంపించగా, మంజూరు లభించిందన్నారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే సంకల్పంతో పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా గిరి కొండల్ రెడ్డి, సర్పంచ్ చెట్కూరి కమలాకర్ యాదవ్, కొబ్బరికాయ కొట్టి భూమిపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పొన్నం శ్రీను,ఉప సర్పంచ్ పరశురామ్ గౌడ్,వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.ప్రజల కోసం పరితపించే నాయకత్వం...గ్రామ అభివృద్ధికి అండగా నిలిచే పెద్ద మనసు...విద్యార్థుల భవిష్యత్తు కోసం తోడ్పాటునందించే సేవాభావం...సహకారం అభినందనీయమన్నారు.విద్యార్థుల ఆరోగ్యం -- ౧న బాధ్యత పరిశుభ్రమైన పాఠశాల -- మన లక్ష్యం అభివృద్ధి పథంలో జాలపల్లి -- మనందరి సంకల్పం అన్నారు.

# చిల్కా నగర్ లో గణనాథుని కి ఘనంగా పూజలు

- మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 17 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉమ్మడి చిలకనగర్ డివిజన్లోని పలు వినాయక మండపాలల్లో వినాయకుడి ప్రత్యేక పూజలో పాల్గొన్న చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటి సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్.అనంతరం వారు మాట్లాడుతూ గణనాథుని నవరాత్రి మహోత్సవాలు ఎంతో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయని వినాయకుడి మండపాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన





అలంకరణ లైటింగ్ లు ప్రజలను ఎంతో ఆకట్టుకుంటున్నాయని తెలుపుతూ, బస్తీలలో కాలనీలలో ప్రజలు ఈ నవరాత్రి ఉత్సవాలలో ఎంతో ఆనందంగా పాల్గొంటున్నారని పిల్లాపాపలతో ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో నిత్య జీవన శైలిలో ఎంతో బిజీ బిజీగా ఉండే వాతావరణం నుండి ఈ నవరాత్రి ఉత్సవాలలో కాలనీలో బస్తీల్లో కుటుంబాలన్నీ ఒక్క దగ్గరికి చేరి ఎంతో ఆనంద ఉత్సవాలతో గడుపుతున్నారని అన్నారు. ఈ వినాయక మండపాలు కుటుంబాల మధ్య ఆప్యాయత పెరగడానికి దోహదపడతాయని అన్నారు. విగ్నేశ్వరుని ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాలనీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని అన్నారు.

# హమారా ప్రసాద్‌పై దేశ ద్రోహం కేసు నమోదు చేయాలి

- రాయపోల్ పోలీస్‌స్టేషన్‌లో దళిత ప్రజా సంఘాల ఫిర్యాదు.



**రాయపోల్ సెప్టెంబర్ 17 .(ప్రజావాణి).** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను కించపరిచేలా 'అంబేద్కర్ కల్పిత నాయకుడు' పేరుతో పుస్తకం రచించిన హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోని దేశద్రోహం కేసు నమోదు చేయాలని దళిత ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం రాయపోల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కె.మానసకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ దేశ ప్రజలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు, సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని పేర్కొన్నారు. అలాంటి మహానేతపై అభ్యంతరకరమైన రీతిలో పుస్తకం రాయడం, ప్రచారం చేయడం వల్ల దళిత, బహుజన వర్గాల మనోభావాలు దెబ్బతింటున్నాయని ఆరోపించారు. హమారా ప్రసాద్‌పై విచారణ జరిపి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, వివాదాస్పదంగా పేర్కొంటున్న పుస్తకంపై కూడా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అంబేద్కర్ చరిత్ర, రాజ్యాంగ విలువలను వక్రీకరించే ప్రయత్నాలను అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు కొత్తపల్లి ఉపసర్పంచ్ స్వామి, సొక్కం స్వామి, బాలకృష్ణ, నవీన్, కరుణాకర్, మధుసూదన్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దవంగర గ్రామపంచాయతీలో ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ.



**పెద్దవంగర సెప్టెంబర్ 17 ప్రజావాణి** గురువారం పెద్ద వంగర గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండాను సర్పంచ్ ముద్రసాని పారిజాత సురేష్ ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకన్న, ఉపసర్పంచ్ వినోద్, వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు గ్రామపంచాయతీ సిబ్బంది కలిసి జండా ఎగరవేయడం జరిగింది అనంతరం పెద్దవంగర గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రేవంత్ రెడ్డి బుక్స్ నోట్ బుక్స్ కాకుండా ఇప్పుడు రెండు జతల స్కూల్ యూనిఫార్మ్ షూ బెల్టు టై ప్రతి విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ నెంబర్ ల చేతులమీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది. మంచి నాణ్యమైన విద్యతోపాటు పిల్లలంతా సమానమే అని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు మన రాష్ట్ర ప్రజలందరి తరఫున మరియు మా పెద్దవంగర గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుచున్నాము. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ , ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, కార్యదర్శి మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చిలిపిచేడ్ మండల కేంద్రంలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**చిలిపిచేడ్, సెప్టెంబర్ 17 ప్రజావాణి** చిలిపిచేడ్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, పోలీస్ స్టేషన్ మరియు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేసి, అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ శివప్రసాద్ ఎంపీడీఓ ప్రశాంత్ ఎస్ఐ నర్సింలు హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శివప్రసాద్ మాట్లాడుతూ... 1948 సెప్టెంబర్ 17న సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో జరిగిన ఆపరేషన్ పోలో ద్వారా నిజాం నిరంకుశ పాలన నుండి హైదరాబాద్ సంస్థానం విముక్తి పొంది భారతదేశంలో విలీనమైందని, ఆ రోజును పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకుంటుందని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఎంపీడీఓ ప్రశాంత్ మాట్లాడుతూ ప్రజా పాలన అంటే ప్రజల కోసం పనిచేసే పాలన అని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీపీఎం నేత తుమ్మల సురేష్ కాంగ్రెస్‌లో చేరిక

- మంత్రి పొంగులేటి సమక్షంలో పార్టీలో చేరిన మాజీ సర్పంచ్



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** సీపీఎంకు చెందిన ఖమ్మం రూరల్ మండలం ఎం.వి.పాలెం గ్రామ మాజీ సర్పంచ్ తుమ్మల సురేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి సురేష్‌ను పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కలిసి పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరి హరినాథ్ బాబు, ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోట వీరభద్రం, ఖమ్మం మార్కెట్ మాజీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, మద్ది వీరారెడ్డి, మద్ది కిషోర్ రెడ్డి, సర్పంచ్ కుమ్మరి అంబేద్కర్, సర్పంచ్ పాపా నాయక్, ప్రతాపనేని రఘు, గుండు నాగేశ్వరరావు, బుర్ర రాజేష్, టీం పొంగులేటి పీఎస్ఆర్ సోషల్ మీడియా వారియర్ ఆరెంపుల బద్రిసాయి తదితరులు పాల్గొన్నారు.

# 22ఏ భూముల జాబితాపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

- రైతులు, భూ యజమానుల సమస్యలను పరిష్కరించాలి.
- సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే స్పందించాలి.
- రైతుల భూములకు విముక్తి కల్పించి, రిజిస్ట్రేషన్ల సమస్యలు తొలగించాలి..
- బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు అనుమాండ్ల రాజిరెడ్డి..



**రాయపోల్ సెప్టెంబర్ 17. (ప్రజావాణి)**22ఏ భూముల జాబితాలో ఉన్న భూముల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు అనుమాండ్ల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆయనమాట్లాడుతూ 22ఏ జాబితాలో భూములు ఉండటంతో రైతులు, భూ యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం ప్రత్యేకంగా పరిశీలించాలని ఆయన కోరారు.

ఈ సందర్భంగా అనుమాండ్ల రాజిరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా భూములను సాగు చేసుకుంటూ, వాటిపై ఆధారపడి జీవిస్తున్న రైతులు 22ఏ జాబితా కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. భూముల రిజిస్ట్రేషన్లు, అమ్మకాలు, కొనుగోళ్లు, బ్యాంకు రుణాలు తదితర వ్యవహారాల్లో సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. భూములపై హక్కులు ఉన్నప్పటికీ, 22ఏ జాబితాలో పేర్లు ఉండటంతో తమ ఆస్తులను స్వేచ్ఛగా వినియోగించుకోలేకపోతున్నామని పలువురు భూ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

అర్హత ఉన్న భూములను జాబితా నుంచి తొలగించాలని.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం 22ఏ భూముల సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని రాజిరెడ్డి కోరారు. భూముల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత ఉన్న భూములను నిబంధనల ప్రకారం 22ఏ జాబితా నుంచి తొలగించే ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతులు, భూ యజమానులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని అన్నారు. భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక సమీక్ష నిర్వహించి, జిల్లా స్థాయిలో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. 22ఏ జాబితాలో ఉన్న భూములపై అభ్యంతరాలు, దరఖాస్తులు స్వీకరించి, వాటిని నిర్ణీత సమయంలో పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.

భూయజమానులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలి

భూమి రైతుకు అత్యంత విలువైన ఆస్తి అని, భూములపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకూడదని అనుమాండ్ల రాజిరెడ్డి అన్నారు. భూ రికార్డుల పరిశీలన, హక్కుల నిర్ధారణ, 22ఏ జాబితా నుంచి తొలగింపు వంటి ప్రక్రియల్లో పారదర్శకత పాటించాలని కోరారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి, 22ఏ భూముల సమస్య కు శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు, భూ యజమానుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మోడల్ మండల సమాఖ్యగా తీర్చిదిద్దేందుకు శిక్షణ

- సమన్వయంతో పనిచేస్తే మహిళా సంఘాలకు మరింత బలోపేతం
- గ్రామస్థాయి నుంచి మండలస్థాయి వరకు సమర్థవంతమైన నిర్వహణపై అవగాహన





**ఓదెల, సెప్టెంబర్ 17:** ఓదెల మండలంలోని మల్లికార్జున మండల సమాఖ్య కార్యాలయంలో మోడల్ మండల సమాఖ్య ఏర్పాటుకు సంబంధించి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల సమాఖ్య కార్యకలాపాలను మరింత పటిష్టంగా నిర్వహించడంతో పాటు, గ్రామస్థాయిలోని మహిళా సంఘాలను బలోపేతం చేసి, సమాఖ్యను ఆదర్శవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఈ శిక్షణ కార్యక్రమానికి డీపీఎం రవి, పీఎంఎఫ్ఎంఈ రాఘవేంద్ర, ఏపీఎం సంపత్, ఎస్ఆర్‌పీలు నాగేంద్ర, కాకతీయ తదితరులు హాజరై పలు అంశాలపై అవగాహన కల్పించారు. మండల సమాఖ్య నిర్వహణ విధానం, గ్రామస్థాయి సంఘాలతో సమన్వయం, సభ్యుల భాగస్వామ్యం, బాధ్యతల నిర్వహణ, సంఘాల కార్యకలాపాల పర్యవేక్షణ తదితర అంశాలను వివరించారు. మోడల్ మండల సమాఖ్యగా ఎంపిక కావడానికి అవసరమైన ప్రమాణాలు, సమాఖ్య నిర్వహణలో పాటించాల్సిన విధానాలు, రికార్డుల నిర్వహణ, సమావేశాల నిర్వహణ, సభ్యుల భాగస్వామ్యం, గ్రామ సంఘాల పనితీరును మెరుగుపరిచే విధానాలపై శిక్షణ ఇచ్చారు. సమాఖ్యలోని ప్రతి సభ్యుడు తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించినప్పుడే మండల సమాఖ్య మరింత బలోపేతం అవుతుందని శిక్షణలో సూచించారు.

గ్రామస్థాయి సంఘాలే సమాఖ్యకు పునాది

గ్రామస్థాయిలో మహిళా సంఘాలు చురుకుగా పనిచేయడం ద్వారా మండల సమాఖ్య కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని అధికారులు పేర్కొన్నారు. గ్రామ సంఘాలు, వీఓఏలు, అధ్యక్షులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ సభ్యులకు అందుబాటులో ఉన్న అవకాశాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, ఉపాధి మరియు స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. మహిళా సంఘాల ద్వారా సభ్యుల్లో పొదుపు, ఆర్థిక క్రమశిక్షణ, స్వయం ఉపాధి, సామాజిక బాధ్యత వంటి అంశాలను పెంపొందించేందుకు కృషి చేయాలని తెలిపారు. సంఘాల సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ, సభ్యుల సమస్యలను చర్చించి పరిష్కార మార్గాలను అన్వేషించాలని సూచించారు.

ప్రతి గ్రామం నుంచి చురుకైన భాగస్వామ్యం

ఈ శిక్షణ కార్యక్రమానికి ఓదెల మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన వీఓఏలు, గ్రామ సంఘాల అధ్యక్షులు హాజరయ్యారు. మోడల్ మండల సమాఖ్య ఏర్పాటులో తమవంతు పాత్రను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అంశాలను వారు ఆసక్తిగా తెలుసుకున్నారు. శిక్షణ సందర్భంగా పలువురు తమ గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటిపై సంబంధిత అధికారులు సూచనలు అందించారు. మండల సమాఖ్యను మోడల్‌గా తీర్చిదిద్దేందుకు కేవలం కార్యాలయ స్థాయిలోనే కాకుండా ప్రతి గ్రామంలోనూ సమర్థవంతమైన కార్యకలాపాలు కొనసాగాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వివరించారు. వీఓఏలు, గ్రామ సంఘాల అధ్యక్షులు క్షేత్రస్థాయిలో సభ్యులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ సంఘాల పనితీరును మెరుగుపరచాలని సూచించారు.

సమన్వయంతో ముందుకు సాగాలి

మోడల్ మండల సమాఖ్య లక్ష్యాలను సాధించేందుకు అధికారులు, సిబ్బంది, వీఓఏలు, గ్రామ సంఘాల అధ్యక్షులు సమన్వయంతో పనిచేయాలని కార్యక్రమంలో సూచించారు. గ్రామస్థాయిలో ప్రారంభమయ్యే ప్రతి కార్యక్రమం మండలస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా పరస్పర సహకారం అవసరమని తెలిపారు. మహిళా సంఘాల బలోపేతం ద్వారా కుటుంబాల ఆర్థిక స్థితిగతుల్లో మార్పు తీసుకురావడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు మరిన్ని అవకాశాలు అందుబాటులోకి తీసుకురావచ్చని పేర్కొన్నారు. అందుకు సంఘాల నిర్వహణలో పారదర్శకత, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన వ్యవహారం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా మోడల్ మండల సమాఖ్య లక్ష్యాలు, బాధ్యతలు, నిర్వహణ విధానాలపై వీఓఏలు, అధ్యక్షులకు మరింత స్పష్టత ఏర్పడింది. భవిష్యత్తులో కూడా అవసరమైన మార్గదర్శకత్వం, శిక్షణతో సమాఖ్యను మరింత బలోపేతం చేసి ఆదర్శ మండల సమాఖ్యగా తీర్చిదిద్దేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల వీఓఏలు, గ్రామ సంఘాల అధ్యక్షులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బైరాన్ పల్లి లో స్మృతి చిహ్నాం ఏర్పాటు చేయాలి

- చరిత్రను విస్మరిస్తే చరిత్ర హీనులు అవుతారు
- తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న పాలకులు.
- నాటి పోరాట స్ఫూర్తితో పాలకుల విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలి.
- కుల మతాలకతీతంగా సాగిన పోరాటం వీర తెలంగాణ రైతాంగ పోరాటం
- బైరాన్ పల్లి వీరుల స్మృతి చిహ్నన్ని ఏర్పాటు కోసం పోరాడుతాం
- బైరాన్ పల్లి అమరవీరుల సంస్మరణ సభలో సిపిఎం పోలి బ్యూరో సభ్యులు బి.వి రాఘవులు



**మద్దూరు సెప్టెంబర్ 17, ప్రజా వాణి,** కుల మతాలకతీతంగా ప్రజల కోసం ప్రాణాలర్పించిన వీర బైరాన్ పల్లి అమరవీరులు ప్రాణాలర్పించి మనకు అధికారం ఇచ్చారని అధికారంలో ఉన్నవారు బైరాన్ పల్లి చరిత్రను విస్మరిస్తున్నారని నైజామును కూల్చడానికి ప్రాణాలర్పించిన వారిని జ్ఞాపకం పెట్టుకోవడానికి ఈ పాలకులకు ఎందుకు జ్ఞాపకం రావడంలేదని ప్రశ్నించారు. గురువారం రోజున బైరాన్ పల్లి లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల సంస్మరణ సభ సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా హాజరైన బివి రాఘవులు మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో చార్మినార్ ను గోల్కొండ లాంటి కట్టడాలను అలంకరిస్తున్నారు కానీ ప్రజల కోసం ఒకే రోజు 136 మంది ప్రాణాలర్పించిన బైరాన్ పెల్లి బురుజును ఎందుకు అలంకరించడం లేదని ఇక్కడి ప్రాంత ప్రజలకు స్మరించుకునేందుకు మృతి చిహ్నం ఏర్పాటు చేయడానికి మనసు ఎందుకు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి ఈనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి చాలా సార్లు చెప్పామని అయినా వారిని జ్ఞాపకం పెట్టుకోరా అని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ వారికి ప్రతిపక్షాలకు ఈ వేదిక ద్వారా చెప్పదలుచుకున్నాం బైరాన్ పల్లి సంస్మరణ కేంద్రంగా చేయడానికి సిపిఎంతోపాటు అన్ని పక్షాలు కలిసి రావాలని కోరారు. ఈ పోరాటంతో ఏమాత్రం సంబంధం లేని బీజేపీ ఆర్ఎస్ఎస్ చరిత్రలో ఎక్కడ ఉందని లేని చరిత్రను కల్పించుకొని వక్రీకరించే విధంగా హిందువులు ముస్లింల మధ్య జరిగిన తగాదాగా సృష్టించి పబ్బం కడుక్కోవాలి అని చూస్తున్నారు తప్ప ఆ పోరాటంలో ప్రాణాలర్పించిన కుటుంబాలను ఆదుకోవడానికి గాని గాయాల పాలైన వారి కుటుంబాలకు పెన్షన్లు ఇవ్వడంలో గాని అర్హులైన వారందరికీ పెన్షన్ ఇప్పించడంలో గాని చిత్తశుద్ధి లేదని కేవలం రాజకీయంగా తమకు లాభం వచ్చే విధంగా చూసుకోవడం తప్ప ఉడకబెట్టిందేం లేదని చరిత్రను వక్రీకరిస్తే ప్రజలు క్షమించరని చరిత్రహీనులను చేస్తారని హెచ్చరించారు. తెలంగాణలో తెలంగాణ రైతాంగ సైద పోరాటం బెంగాల్లో తేబాగా పోరాటం, కేరళలో, ఆంధ్రాలో దొరలు జమీందారులు జాగిర్దారులు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు సాగాయని ఆ పోరాటాల వెలుగులోనే తెలంగాణ రైతాంగ సదర పోరాటం 4500 మంది ప్రాణ తర్పణ చేశారని నైజాం పాలనను సుధా ముట్టించారని ఆ పోరాట స్ఫూర్తితో పాలకవర్గాల అనుసరిస్తున్న విధానాలపై పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటంలో హిందువులు ముస్లింలు అనే తేడా లేకుండా పోరాడారని నేడు బిజెపి మతోన్మాద శక్తులు ప్రజలను విడదీసే విధంగా చేస్తున్నారన్నారు. కలిసి బ్రతకకుండా వైశాల్యాలు సృష్టించి అనేక్యతకడం సృష్టిస్తున్నారని అన్నారు. నీ కాళ్ళు మొక్కుతా భానుచెన్ దొర అని ఆనాడు అంటే నేడు కూడా అదే పద్ధతిని పాలకులు అనుసరిస్తున్నారని అయ్యా బాంచనని అడుక్కునే విధంగా చేస్తున్నారని ఆగ్రహించారు. దేవాదుల ద్వారా ఈ ప్రాంతానికి నీరు అందిస్తామని ఎంతో ఖర్చు చేసి ప్రాజెక్టు నిర్మించారని కానీ నీరు అందడం లేదని కేవలం ఈ ప్రాంతంలో బోరుబావుల మీద మాత్రమే వ్యవసాయం చేస్తున్నామంటే కరెంటు మీద ఆధారపడి చేస్తున్నామని రానున్న కాలంలో కొత్త విద్యుత్ చట్టం అమల్లోకి వస్తే స్మార్ట్ మీటర్లు పెట్టి వ్యవసాయ రంగాన్ని కూడా కరెంటు చార్జీలు విపరీతంగా వేసే విధంగా చట్టం రూపొందించారని ముందుగా బిల్లు చెల్లిస్తేనే వ్యవసాయానికి ఇండ్లకు కరెంటు వస్తుందని లేకుంటే కరెంటు కట్ చేస్తారని దేశం అంధకారంలోకి వెళ్లిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నేడు భూమి కోసం నీటి కోసం కరెంటు కోసం గిట్టుబాటు ధరల కోసం పోరాటం చేస్తున్నామని వెయ్యి రోజులపాటు ఢిల్లీ రాజధానిని రైతులు దిగ్బదించి పోరాటం కొనసాగించారని నీటి పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా కేంద్రమంత్రి రాజీనామా చేసే వరకు విద్యార్థుల యువత పోరాటం చేశారని నేడు పోరాటాల వెలువ ప్రారంభమైందని పాలకవర్గాలు తలవంచక తప్పదని హెచ్చరించారు. విద్యా వైద్యం ప్రభుత్వ రంగం నుండి కార్పొరేట్ శక్తుల్లోకి వెళ్లిందని పేదలకు విద్యా వైద్యం అందడం లేదని ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకొని ప్రజల్ని దోపిడీ చేస్తుందని అన్నారు ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకోవడం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. బైరాన్పల్లి స్మృతి చేసిన ఏర్పాటు కోసం పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఎం అందుకు ముందు వరసలో ఉంటుందని ఆ పోరాటంలో అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. బైరాన్ పల్లి చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చి భవిష్యత్తు తరాలకు అందించాలని లేకుంటే చరిత్ర క్షమించదని అన్నారు. ఈ సంస్మరణ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, కాముణి గోపాల స్వామి, సంత బోయిన ఎల్లయ్య, శెట్టిపల్లి సత్తిరెడ్డి, గొడ్డుబార్ల భాస్కర్, సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, చొప్పరి రవికుమార్, బండ కింద అరుణ్ కుమార్, సింగిరెడ్డి నవీన, అత్తిని శారద, జాలిగబ్ శిరీష, తాడూరి రవీందర్, బద్దిపడగ కృష్ణారెడ్డి, అమ్ముల బాల నరసయ్య, తిప్పారం శ్రీనివాస్, దాసరి ప్రశాంత్, రాళ్ల బండి నాగరాజు, ఎండి షఫీ, పోతిరెడ్డి రాజు, గ్రామ నాయకులు భూషణ బోయిన రాజు, కనకయ్య, సర్పంచ్ గొర్రె శ్రీనివాస్, చేర్యాల మున్సిపల్ కోఆప్షన్స్ సభ్యులు ఎస్ డి ఇబ్రహీం, నాయకులు వేల్పుల విజయ్ బెజడి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నెట్‌వర్క్ స్లో... ఛార్జీలు ఫుల్!

- గరిడేపల్లి మండలంలో మొబైల్ వినియోగదారుల అవస్థలు
- ఫోన్ మాట్లాడాలంటే డిస్టర్బెన్స్.. ఇంటర్నెట్ వాడాలంటే స్లో స్పీడ్
- నెలనెలా రీచార్జ్ ఛార్జీలు వసూలు చేస్తున్నా.. సేవలు మాత్రం అంతంతే



**గరిడేపల్లి, సెప్టెంబరు 17 (ప్రజావాణి):** గరిడేపల్లి మండలంలో మొబైల్ నెట్‌వర్క్ సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని అనేక గ్రామాల్లో ఏ మొబైల్ నెట్‌వర్క్ సిమ్ వాడినా సరైన సిగ్నల్ అందకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మొబైల్ సేవలకు నెలనెలా రీచార్జ్ చేసుకుంటున్నప్పటికీ అందుకు తగ్గట్టుగా నాణ్యమైన సేవలు అందడం లేదని వినియోగదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఫోన్ చేస్తే మాటలు వినిపించవు..

మొబైల్‌లో మాట్లాడుతున్న సమయంలో అకస్మాత్తుగా కాల్ కట్ కావడం, అవతలి వ్యక్తి మాటలు సరిగ్గా వినిపించకపోవడం, మన మాటలు అవతలి వారికి వినిపించకపోవడం వంటి సమస్యలు తరచూ ఎదురవుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. అత్యవసర సమయాల్లో ఫోన్ చేయాల్సి వచ్చినప్పుడు కూడా నెట్‌వర్క్ అందుబాటులో లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది.

ఇంటర్నెట్ స్పీడ్ మరీ దారుణం

మొబైల్ డేటా విషయంలో పరిస్థితి మరింత దారుణంగా ఉందని వినియోగదారులు అంటున్నారు. 4+, 5+ పేరుతో డేటా ప్యాక్‌లకు డబ్బులు చెల్లిస్తున్నా.. వాస్తవంగా మాత్రం వెబ్‌సైట్లు తెరుచుకోవడానికి, వీడియోలు చూడటానికి, ఫైళ్లు డౌన్‌లోడ్ చేసుకోవడానికి నిమిషాల తరబడి సమయం పడుతోందని వాపోతున్నారు.

విద్యార్థులు ఆన్‌లైన్ తరగతులు, ఉద్యోగార్థులు ఆన్‌లైన్ దరఖాస్తులు, వ్యాపారులు డిజిటల్ చెల్లింపులు, ఉద్యోగులు అధికారిక పనుల కోసం ఇంటర్నెట్‌పై ఆధారపడుతున్న నేపథ్యంలో నెట్‌వర్క్ సమస్యతో రోజువారీ పనులు సైతం నిలిచిపోతున్నాయని చెబుతున్నారు.

డబ్బులు మాత్రం ఫుల్‌గా.. సేవలు మాత్రం స్లోగా!

ప్రతి నెలా మొబైల్ రీచార్జ్ కోసం వినియోగదారుల నుంచి పూర్తి స్థాయిలో ఛార్జీలు వసూలు చేస్తున్న టెలికాం సంస్థలు.. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన నెట్‌వర్క్ అందించడంపై కూడా దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. కేవలం రీచార్జ్ ధరలు పెంచడం కాకుండా వినియోగదారులకు నిరంతరాయమైన కాలింగ్, వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు అందించాలని డిమాండ్ చేస్తున్నారు.

టవర్లు ఉన్నా ప్రయోజనం ఏమిటి?

మండలంలోని పలు ప్రాంతాల్లో మొబైల్ టవర్లు ఉన్నప్పటికీ సిగ్నల్ నాణ్యత ఆశించిన స్థాయిలో లేదని స్థానికులు చెబుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఇంటి బయటకు వస్తేనే సిగ్నల్ రావడం, ఒకే ఇంట్లో ఒక గదిలో సిగ్నల్ ఉండి మరో గదిలో లేకపోవడం వంటి పరిస్థితులు ఉన్నాయని వినియోగదారులు పేర్కొంటున్నారు.

అధికారులు, టెలికాం సంస్థలు స్పందించాలి

గరిడేపల్లి మండలంలోని గ్రామాల్లో మొబైల్ నెట్‌వర్క్ పరిస్థితిపై సంబంధిత అధికారులు, టెలికాం సంస్థలు ప్రత్యేకంగా పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. అవసరమైన చోట్ల కొత్త టవర్లు ఏర్పాటు చేయడంతో పాటు ఇప్పటికే ఉన్న టవర్ల సామర్థ్యాన్ని పెంచి కాల్ డ్రాప్‌లు, వాయిస్ డిస్టర్బెన్స్, నెమ్మదైన ఇంటర్నెట్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు.రీచార్జ్ చేయించుకోవడంలో ముందుండే కంపెనీలు.. సేవలు అందించడంలోనూ అదే స్థాయిలో ముందుండాలని గరిడేపల్లి మండల ప్రజలు కోరుతున్నారు.

# నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

- ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 17, ప్రజావాణి:** మంథని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు,పారిశుధ్య నిర్వహణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రధానంగా పేద, సామాన్య ప్రజలు వైద్యం కోసం వస్తుంటారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అలాగే ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్,పాలక వర్గ సభ్యులు పెంటరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మంచాల గ్రామంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం





**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా: (ప్రజా వాణి ) సెప్టెంబర్ 17.** మంచాల మండల కేంద్రమైన మంచాల గ్రామంలో గ్రామపంచాయతీ ముందు ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మానస జెండా ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు....ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పాందుగుల లింగం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎడమ నరేందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు రావుల శ్రీనివాస్, వార్డు సభ్యులు గ్యార జంగయ్య, నీళ్ల పారిజాత కృష్ణ, గడ్డం పారిజాత బాబయ్య, మాజీ MPTC రావుల మల్లయ్య నాయకులు ఎరుకొండ రాములు, గ్యార జగన్, ఎలామోని యాదయ్య, ఏర్పుల అశోక్, పొనగంటి సంపత్ రెడ్డి, రావుల ఐలయ్య, యువత గడ్డం కిషోర్, గ్యార శరత్, రావుల ఆనంద్ పాటు గ్రామస్థులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ప్రజా పాలనలో భాగంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి పాఠశాలలోని పరిస్థితులను పరిశీలించారు. అదేవిధంగా మంచాల గ్రామంలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన హోమ కార్యక్రమంలో సర్పంచ్ మానస వినయ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు మరియు గ్రామ అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు.

# 23న నిర్వహించే గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన...

- పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 17 జిల్లా ప్రతినిధి** భువనగిరి పట్టణంలోని పెద్ద చెరువు వద్ద ఈ నెల 23వ తేదీన నిర్వహించనున్న వినాయక నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గురువారం రోజు అధి కారులతో కలిసి పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు , వినాయక మండపాల నిర్వాహకులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యం లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని స్థానిక ఎమ్మెల్యే అధికా రులకు సూచించారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా , సజావుగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పెద్ద చెరువు వద్ద నిమజ్జనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం పారిశుధ్య నిర్వహణ , తాగునీటి సదుపాయం , విద్యుత్ ఏర్పాట్లు , బారికేడింగ్ , లైటింగ్ , వాహనాల రాక పోకలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ నియంత్రణ , భద్రతా చర్యలు తదితర అంశాల పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. అలాగే నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ , రెవెన్యూ , మున్సిపల్ , అగ్నిమాపక శాఖల అధికారులు సమన్వయంతో అవసర మైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తులు , వినాయక మండపాల నిర్వాహకులు అధికారులకు సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వ హించేందుకు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి , అడిషనల్ కలెక్టర్ వెంకా రెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి , ఆర్డీవో కృష్ణారెడ్డి , మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి , మున్సి పల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల , పోలీస్ , రెవెన్యూ , అగ్నిమాపక శాఖల అధికారులు , ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ చేసిన పోకల సతీష్,అనూష, నూకల బ్రహ్మాం, శ్రీలత.




**కేసముద్రం సెప్టెంబర్ 17,ప్రజావాణి.** కేసముద్రం మున్సిపాలిటీ అమినాపురం బీసీ కాలనీలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బొజ్జ గణపయ్యను కొలువు తీర్చుకున్నారు. భక్తులు బొజ్జ గణపయ్యను కొలువుదీరిన రోజు నుండి ఉదయం సాయంత్రం విశేష ప్రత్యేక పూజలు జరిపించుకుంటూ విశేష పూజలు కార్యక్రమంలో భాగంగా పోకల సతీష్ అనూష, నూకల బ్రహ్మాం శ్రీలత, భక్తిశ్రద్ధలతో నిష్ఠగా బొజ్జ గణపయ్య ఆశీస్సులు ఉండాలని అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించుకున్నారు.

పరులకు కడుపు నింపుట మహా గొప్ప సంస్కారం

అన్నదానం ప్రసాద వితరణ అనేది పరులకు కడుపు నింపుట మహా గొప్ప ఆలోచన వంటిది ఈ సందర్భంగా పోకల సతీష్ అనూష, నూకల బ్రహ్మాం శ్రీలత మాట్లాడుతూ అదేవిధంగా బొజ్జ గణపయ్య ఆశీస్సులు ఎల్లప్పుడు మా వెంటే ఉండాలని అన్నదాన ప్రసాద వితరణ చేయడం గొప్ప విశేషమని పోకల సతీష్,అనూష, నూకల బ్రహ్మాం, శ్రీలత అన్నారు. ప్రతి ఏడాది ఇలాగే మేము సుఖసంతోషాలతో ఉండి పాడిపంటలతో సమృద్ధి పొంది బొజ్జ గణపయ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ మా మీద కనబరిస్తే మాకు అదే గొప్ప వరమని అన్నదాన ప్రసాద వితరణ చేయడం జరిగింది అని పోకల సతీష్ అనుష, నూకల బ్రహ్మాం శ్రీలత,చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారికి దీవించారు.

# తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించొద్దు

- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం
- వీర తెలంగాణ సా యుధ పోరాట వారసులుగా జనగామను ఎరుపెక్కించిన ఎర్ర దండు
- ప్రిస్టన్ గ్రౌండ్ నుండి కామాక్షి ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీలి
- కామాక్షి ఫంక్షన్ హాల్లో భారీ బహిరంగ సభ




**జనగామ జిల్లా ప్రతినిధి , సెప్టెంబర్ 17 ( ప్రజావాణి):** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరించి మత విద్వేషాలకు, రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవాలని చూస్తే ప్రజలు సహించబోరని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం స్ఫూర్తిని ఎవరూ చెరిపివేయలేరని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 17 సందర్భంగా జనగామ పట్టణంలోని కామాక్షి ఫంక్షన్ హాల్ లో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల బహిరంగ సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అధ్యక్షత వహించారు

ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం కేవలం నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం మాత్రమే కాదని, భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరీ, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో సామాన్య ప్రజలు సాగించిన మహత్తర ప్రజా పోరాటమని అన్నారు.

వేలాది మంది ప్రాణత్యాగాలతో, అనేక గ్రామాలను విముక్తి చేసి, పేదలకు భూములు పంచి, గ్రామ ప్రజలకు ప్రత్యామ్నాయ ప్రజా పాలనకు పునాదులు వేసిన ఆ పోరాటాన్ని కేవలం ఒక మతానికి, మరో మతానికి మధ్య జరిగిన ఘర్షణగా చిత్రీకరించడం చరిత్రను వక్రీకరించడమేనన్నారు.

నాటి హైదరాబాద్ సంస్థానంలో పాలకుడు ముస్లిం కావడం వాస్తవమే అయినప్పటికీ, ప్రజలను ప్రత్యక్షంగా దోపిడీ చేసిన భూస్వాములు, దేశ్‌ముఖ్‌లు, జాగీర్దార్లలో వివిధ మతాలకు చెందినవారు ఉన్నారని తమ్మినేని వీరభద్రం గుర్తుచేశారు. నిజాం వ్యతిరేక పోరాటంలో హిందువులు, ముస్లింలు కలిసి పాల్గొన్నారని, బందగీ, మఖ్దూం మొహియుద్దీన్, షోయబుల్లాఖాన్ వంటి ముస్లిం ప్రజా నాయకులు కూడా నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. అదే సమయంలో విసునూరు దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి వంటి హిందూ భూస్వాములు నిజాం పాలనకు అండగా నిలిచిన విషయాన్ని చరిత్ర చెబుతోందన్నారు. అందువల్ల తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ--ముస్లిం పోరాటంగా చిత్రీకరించడం వాస్తవాలకు విరుద్ధమని అన్నారు.

సెప్టెంబర్ 17న నిజాం భారత సైన్యాల ముందు లొంగిపోయిన ఘటనను మాత్రమే చూపిస్తూ మొత్తం తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను మరుగునపరచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు. ఈ చారిత్రక ఘటనను మతపరమైన విద్వేషాలను రెచ్చగొట్టేందుకు ఉపయోగించడం ప్రమాదకరమన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభం సెప్టెంబర్ 17న కాలేదని, ఆ రోజుతో పోరాటం ముగియలేదని చెప్పారు. నిజాం లొంగిపోయిన తరువాత కూడా తెలంగాణలో కమ్యూనిస్టులపై, ప్రజా ఉద్యమాలపై సైనిక అణచివేత కొనసాగిందని పేర్కొన్నారు. అందువల్ల సెప్టెంబర్ 17 చుట్టూ జరుగుతున్న రాజకీయ ప్రచారాలను చారిత్రక సందర్భంలోనే ప్రజలు అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ నిర్మూలన కోసం, గౌరవప్రదమైన జీవితం కోసం రైతులు, కూలీలు, మహిళలు, సామాన్య ప్రజలు చేసిన పోరాటమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని అన్నారు. ఆ పోరాట ఫలితంగా భూసంస్కరణల ప్రశ్న దేశ రాజకీయ ఎజెండాలోకి వచ్చిందని పేర్కొన్నారు.

ప్రజల ఐక్యతను దెబ్బతీయడమే మతతత్వ రాజకీయాల లక్ష్యం

నేటి పరిస్థితుల్లో ఆకలి, నిరుద్యోగం, అసమానతలు, కార్మిక--రైతు సమస్యలు తీవ్రమవుతున్న సమయంలో ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించేందుకు మత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని తమ్మినేని వీరభద్రం అన్నారు. మతం పేరుతో ప్రజలను విడదీసి రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూసే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలంగాణ సాయుధ పోరాటం మనకు నేర్పిన ప్రధాన పాఠం ప్రజల ఐక్యతేనని, కులమతాలకు అతీతంగా శ్రమజీవులు ఒక్కటై పోరాడితేనే సామాజిక మార్పు సాధ్యమవుతుందని అన్నారు.

లినేటి తరానికి తెలంగాణ పోరాట స్ఫూర్తి అవసరంలి

లిసిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ మాట్లాడుతూ

ప్రజలు పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి, పెరుగుతున్న అసమానతలు--దోపిడీ--మత విద్వేషాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనన్నారు తెలంగాణ సాయుధ పోరాటం గురించి మాట్లాడే నైతిక హక్కు బిజెపికి లేదని తీవ్రంగా మండిపడ్డారు

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చరిత్రను వక్రీకరించినంత మాత్రాన దాని నిజాలను ప్రజల నుంచి దాచలేరని,. చరిత్రను చెరిపేయలేరు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడమే అమరవీరులకు నిజమైన నివాళి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు ఇర్రి అహల్య సాంబరాజు యాదగిరి రాపర్తి సోమయ్య సింగారపు రమేష్ బొట్ల శేఖర్ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్ బూడిద గోపి సుంచూ విజయేందర్ మునిగల రమేష్

పోతుకునూరి ఉపేందర్ బోడ నరేందర్ గుండెబోయిన రాజు ఎండి షబానా ఎండి అజారుద్దీన్ బెల్లంకొండ వెంకటేష్ చిట్యాల సోమన్న పార్టీ మండల కార్యదర్శులు సాదం రమేష్ మాచర్ల సారయ్య బొడ్డు కరుణాకర్ ఇంటి వెంకటరెడ్డి పండుగ రాజారాం బాల్య వెంకట మల్లయ్య దాసగొని సుమా ఏదునూరి మదర్ పార్టీ నాయకులు దేవదానం కళ్యాణం లింగం ఎండి దస్తగిరి మీట్య నాయక్ భీమగోని చంద్రయ్య పంపర మల్లేశం కుర్ర ఉప్పలయ్య సోమసత్యం వెంకటేష్ ఉపేందర్ రాజు

వివిధ మండలాలకు చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన
- మార్కెట్ చైర్మన్ పుల్లూరు స్వప్న సదానందం
- మార్కెట్ కార్యదర్శి ఆరు మల్లేశం





**జమ్మికుంట సెప్టెంబర్ 17 (ప్రజావాణి)** కరీంనగర్. జిల్లా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయముప్రజా పాలన దినోత్సవంసందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటి జమ్మికుంట కాటన్ మార్కెట్ కార్యాలయం యందు పుల్లూరి స్వప్న సదానందం చైర్.పర్సన్ జాతీయ జెండా వ థ కాన్ని ఆ వి ష్క రి ం చ నై న ది దీ ని అనంతరంచైర్ పర్సన్ మాట్లాడుతు ముందుగా అందరికి హృదయ పూర్వక తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం శుభాకాంక్షలుప్రజా పాలన అంటేప్రజల సంక్షేమం హక్కులు అభివృద్ధి కోసం ప్రభుత్వం పనిచేయడం ప్రజలకు పారదర్శకమైన పాలన అందించాలని రైతులకు మహిళలకు పేదలకు యువతకు సంక్షేమానికి కృషి చేయాలని ప్రజల సమస్యలను స్వీకరించి పరిష్కరించాలని ప్రభుత్వ అధికారులు భాద్యతగా విధులు నిర్వహించాలని చైర్ పర్సన్ కోరనైనదిఈ కార్యక్రమములో మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్ రాజా వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి సభ్యులు శ్రీపతి రెడ్డి సునీల్ సతీష్ రాజేశ్వరరావు సదానందం సురేష్ దీక్షిత్ శ్రీనివాస్ రెడ్డి రషీద్ పాషా తిరుపతి శ్యామ్ కుమార్ శ్రీనివాస్ ప్యాక్స్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి మార్కెట్ సిబ్బంది అర్తి హమాలీ దాడువై సంఘం అధ్యక్షులు ఎరబెల్లి రాజేశ్వర్ రావు అర్తి ఖరీదు వ్యాపారస్థులు గుమస్తాలు హమాలీ దాడువై కార్మికులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# ధర్మ తండాలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



**చెన్నారావుపేట సెప్టెంబర్ 17 ప్రజావాణి** ?ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని పాపయ్యపేట ధర్మ తండా గ్రామపంచాయతీలో గురువారం వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా సర్పంచ్ బోడ రవి జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, గ్రామస్థులకు శుభాకాంక్షలు తెలిపారు.?సర్పంచ్ బోడ రవి మాట్లాడుతూ..నిజాం నవాబుల రజాకార్ల అణచివేతపై తెలంగాణ వీరులు సాగించిన సాయుధ పోరాటం చారిత్రాత్మకమైనదని కొనియాడారు. రావి నారాయణరెడ్డి చూపిన ధైర్యం, చాకలి ఐలమ్మ వీరత్వం తెలంగాణ నేలకు స్వేచ్ఛాయుత విముక్తిని ప్రసాదించాయి. అటువంటి మహనీయుల ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరం పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సుజాత, సుగుణ,లలిత, కవిత, గ్రామ నాయకులు భూక్య రాజు, భూక్య రామోజీ,ధర్మ తండా గ్రామస్తులు, యువకులు పాల్గొని జాతీయ జెండాకు వందనం సమర్పించారు.

## అమర వీరుల త్యాగాల స్ఫూర్తితో ప్రజా సంక్షేమం తో ముందుకు సాగాలి

- జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గుండు రామాంజిగౌడ్



**గరిడేపల్లి, సెప్టెంబరు 17(ప్రజావాణి)** తెలంగాణ ప్రజల స్వేచ్ఛా ఆకాంక్షలు, త్యాగాలు, పోరాట స్ఫూర్తిని స్మరించుకునే పవిత్రమైన రోజే సెప్టెంబరు 17 అని జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, రాయనిగూడెం గ్రామ సర్పంచ్ గుండు రామాంజిగౌడ్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా గురువారం రాయనిగూడెం గ్రామపంచాయతీ ఆవరణలో ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ స్వేచ్ఛ కోసం పోరాడిన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తితో సమాజ అభివృద్ధి, ప్రజాక్షేమం, మానవత్వం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

"త్యాగాలను స్మరిద్దాం.. తెలంగాణ స్ఫూర్తిని కొనసాగిద్దాం" అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సునీత, వైస్ ప్రెసిడెంట్ పిడమర్తి నాగరాజు, వార్డు సభ్యులు అమరవరపు కరుణాకర్, అమరవరపు బాబు, గుండు గురవయ్య, అమరారపు పీటర్, అమరారపు రాజు, కాంపాటి రాజు, పిడమర్తి ఈశ్వరమ్మ, గుండు ఉషారాణి, హైస్కూల్ హెడ్‌మాస్టర్ నాగమణి, స్మాల్ స్కూల్ హెడ్‌మాస్టర్ పద్మ, పల్లె దవాఖాన డాక్టర్ సుష్మి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మిషన్ భగీరథ పైప్ లైన్ గుంట



**నేరేడుచర్ల/ప్రజావాణి, సెప్టెంబర్ 17**నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో 8వ వార్డ్ కోట్లగడ, పాతనేరేడుచర్ల పోయే దారిలో గుంటతీసి ప్రజలకు వాహనదారులులకు ఇబ్బందులకు గురిచేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు పలుమార్లు రిపేరు చేసిన పూర్తి పరిష్కారం లేకుండా నవమాత్రంగా రిపేర్ చేస్తూ పూర్తి పరిష్కారం లేకోకుండా ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ ప్రమాదం జరిగే దాకా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు తక్షణమే స్పందించి వెంటనే రిపేర్ చేసి ప్రమాదాలు జరగకుండా చూడవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

## నెల్లుట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా ప్రజాపాలన పతాకావిష్కరణ

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17(ప్రజావాణి):** జిల్లా లోని లింగాలఘణపురం మండలం, నెల్లుట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం, పారిశుధ్యం, పరిశుభ్రత, ప్రజా ఆరోగ్యం, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ పనిచేయాలని అధికారులకు, గ్రామ పంచాయతీ సిబ్బంది కి సూచించారు.ప్రజాపాలనలో ప్రజల భాగస్వామ్యం, పారదర్శకత, జవాబుదారీతనం మరియు సేవాభావం కీలకమని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది మరియు ప్రజలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి అనిల్ రాజ్, పాక్స్ డైరెక్టర్ గుర్రం బాలరాజు, వీడీసీ చైర్మన్ బత్తిని అశోక్ కుమార్, డిజిటల్ యాక్సిస్ చైర్మన్ కుర్రేముల రమేష్, వార్డ్ మెంబర్స్ వేల్పుల శోభారాణి, గొరిగే సందీప్, కత్తి శ్రీవాణి, బొజ్జం సునీత ప్రభాకర్, నల్ల అజయ్, బండారి మమత అశోక్, బత్తిని వేణు, గొరిగే సాయిలు, కొమ్మరాజుల రేణుక కొమ్ముర‌య్య, తాండ్ర భరత్, ఎస్సి సెల్ మండలం అధ్యక్షులు నర్సింగ రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు మాచర్ల మహేందర్, నాయకులు గాడిపెల్లి శ్రీనివాస్, కొయ్యడ రామచంద్ర, రామలింగం, గడ్డం యాదగిరి,కొత్తకొండ గోవర్ధన్, జెగ్గం ఆనంద్, దీకొండ రాజు,తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే నా బలం.. నా ఊపిరి: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

- చిరుమర్రి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడి నివాసంలో ఆత్మీయ కలయిక



**ముదిగొండ సెప్టెంబర్17 ప్రజావాణి ప్రతినిధి**కాంగ్రెస్ పార్టీకి నిరంతరం సేవలందిస్తున్న కార్యకర్తలే తన బలమని, వారే తన ఊపిరి అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. చిరుమర్రి గ్రామంలో గురువారం నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన తన చిన్న కుమారుడితో కలిసి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పరసాగాని సైదులు గౌడ్ నివాసానికి వెళ్లారు. సైదులు గౌడ్ కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. తమ నివాసానికి స్వయంగా విచ్చేసిన ఉప ముఖ్యమంత్రికి సైదులు గౌడ్ కుటుంబ సభ్యులు సాదర స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్

- మున్సిపల్ అభివృద్ధి కోసం వినతిపత్రం



**జనగామ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 ( మన సమగ్ర ప్రజావాణి ):** హైదరాబాద్ నుంచి వరంగల్ వెళు_న్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ పెంబర్తి వై జంక్షన్ వద్ద గురువారం కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సత్కరించి, జనగామ మున్సిపల్ అభివృద్ధి అంశాలపై చర్చించారు. పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దోర్నాల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

- ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- అభివృద్ధి, సంక్షేమంలో జనగామ జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తోంది
- ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17(ప్రజావాణి ):** ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.

గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, జనగామ మున్సిపల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణిలతో కలిసి ముఖ్య అతిథిగా ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు.

ముందుగా వసంత (ఎస్‌పి తెలుగు, జెడ్పీహెచ్ఎస్ పెంబర్తి) ఆధ్వర్యంలో విద్యార్థుల బృందంచే జాతీయ గేయాలాపన చేశారు. ఆ వెంటనే ముఖ్య అతిథి జాతీయ జెండాను ఎగురవేశారు. వెనువెంటనే జాతీయ గీతం ఆలపించారు. తదనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. తదుపరి తెలంగాణ రాష్ట్ర గీతావళి ఆలపించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం.. తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, ప్రజాస్వామ్య ఆకాంక్షలకు ప్రతీక అని పేర్కొన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమైన రోజని అన్నారు. 78 వసంతాలు పూర్తి చేసుకున్నామని, 79వ వసంతంలోకి అడుగు పెట్టడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగుతోందని తెలిపారు.

మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయన్నారు. జనగామ జిల్లా విద్య, వ్యవసాయం, సంక్షేమ కార్యక్రమాల అమలులో రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా నిలుస్తోందని కొనియాడారు. నిరంతరం ప్రజా సంక్షేమం పైనే దృష్టి పెట్టి, ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, అర్హులైన లబ్ధిదారులకు అందిస్తూ, విజయవంతంగా ఆరు గ్యారెంటీల పథకాలు ప్రజలకు చేరువ చేస్తున్నామని వెల్లడించారు.



అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలవేడుకల్లో భాగంగా గణపతి ఉ నమో నరసింహ -- మైత్రేయ కూచిపూడి కళాక్షేత్రం చిన్నారులు చేసిన సంప్రదాయ నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే సూడు సూడు సుక్కలు చూడు -- ఎంజేపీటీడబ్ల్యూఆర్ఎస్ (బాలికలు), బచ్చన్నపేట, అడ్డేడు అడ్డేడు మల్లెలు నా తెలంగాణ -- సెయింట్ పాల్స్ స్కూల్, జనగామ విద్యార్థుల నృత్యాలు వీక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపీరాం, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ లో అనుమతి లేని షెడ్‌పై ఉక్కుపాదం...

- ఫిర్యాదు అందిన వెంటనే రంగంలోకి దిగిన అధికారులు..
- అక్రమ నిర్మాణాలపై ఉపేక్షించేది లేదు : డిప్యూటీ కమిషనర్ ఏ.శైలజ





**మేడిపల్లి సెప్టెంబర్ 17 (మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని జనవాసాల మధ్య నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అనుమతి లేని షెడ్‌పై బోడుప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు చేపట్టారు. గాయత్రి హిల్స్ ప్రధాన రహదారిలో అనుమతి లేకుండా షెడ్ నిర్మిస్తున్నారంటూ అధికారులకు ఫిర్యాదు అందింది. దీంతో స్పందించిన టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి,నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాన్ని కూల్చివేశారు.

**ఫిర్యాదుపై తక్షణ స్పందన**

జనవాసాల మధ్య అనుమతి లేని నిర్మాణాలు చేపడితే స్థానికులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండటంతో అధికారులు ఫిర్యాదును పరిశీలించి వెంటనే చర్యలు తీసుకున్నారు. నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశాన్ని పరిశీలించిన అనంతరం షెడ్‌ను తొలగించినట్లు అధికారులు తెలిపారు.

**జనవాసాల మధ్య నిర్మాణాలపై నిఘా**

కాలనీల్లో అనుమతులు లేకుండా షెడ్‌లు, ఇతర నిర్మాణాలు చేపట్టడం వల్ల రాకపోకలు,పారిశుద్ధ్యం, భద్రత తదితర అంశాల్లో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అనుమతి లేని నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు నిఘా పెట్టినట్లు తెలుస్తోంది. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటున్నారు.

**చర్యలతో స్థానికుల్లో హర్షం**

జనవాసాల మధ్య అనుమతి లేని షెడ్‌పై ఫిర్యాదు అందిన వెంటనే అధికారులు స్పందించి కూల్చివేయడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఇదే తరహాలో బోడుప్పల్ పరిధిలోని ఇతర ప్రాంతాల్లోనూ అనుమతి లేని నిర్మాణాలు, షెడ్‌లను గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. అధికారుల పర్యవేక్షణ నిరంతరం కొనసాగితే అనుమతి లేని నిర్మాణాలకు అడ్డుకట్ట పడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు : డిప్యూటీ కమిషనర్ ఏ.శైలజ**

బోడుప్పల్ పరిధిలో అనుమతి లేని నిర్మాణాలు, షెడ్‌ల విషయంలో ఎలాంటి ఉపేక్ష ఉండదని డిప్యూటీ కమిషనర్ ఏ.శైలజ హెచ్చరించారు. నిర్మాణదారులు ముందుగా నిబంధనలను, అవసరమైన అనుమతులను పరిశీలించుకుని మాత్రమే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే ఫిర్యాదులతో సంబంధం లేకుండా అధికారుల పరిశీలనలో గుర్తించిన మేరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## కౌకొండలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వేడుకలు
- విద్యార్థులకు తెలంగాణ చరిత్ర, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన





**ప్రజావాణి హనుమకొండ నవీన్ బ్యూరో**కౌకొండ: తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని కౌకొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్ఞాన ప్రసున్నాంబ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రావుల రమేష్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

**జెండా ఆవిష్కరించిన హెచ్ఎంలు**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు జ్ఞాన ప్రసన్నాంబ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రావుల రమేష్ జాతీయ జెండాలను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు సెప్టెంబర్ 17 ప్రాధాన్యత, తెలంగాణ చరిత్ర, ప్రజాస్వామ్య విలువలు, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

జ్ఞాన ప్రసన్నాంబ, రావుల రమేష్‌లు ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక బాధ్యత, చారిత్రక అవగాహన పెంపొందించేలా కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు.

**తెలంగాణ చరిత్రను తెలుసుకోవాలి**

ఈ సందర్భంగా హెచ్ఎంలు జ్ఞాన ప్రాసున్నాంబ, రావుల రమేష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ప్రత్యేకమైన రోజని అన్నారు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానంలో ఉన్న తెలంగాణ ప్రాంతం 1948 సెప్టెంబర్ 17న భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక సందర్భాన్ని నేటి తరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

తెలంగాణ ప్రజలు ఎదుర్కొన్న పరిస్థితులు, ప్రజల పోరాటాలు, ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. చరిత్రను తెలుసుకోవడంతో పాటు దేశం పట్ల బాధ్యత, క్రమశిక్షణ, సామాజిక స్పృహను అలవర్చుకోవాలని సూచించారు.

**బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలి**

విద్యార్థులు చదువుతో పాటు సమాజం పట్ల బాధ్యతను కలిగి ఉండాలని, ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని హెచ్ఎంలు సూచించారు. దేశ చరిత్ర, తెలంగాణ చరిత్రపై అవగాహన పెంచుకొని భవిష్యత్‌లో బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో రాజేందర్, సర్దార్ సునీత, శ్యాంసుందర్, మనోహర్, లావణ్య తదితరులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## కరెంటు కోతలపై రైతుల ఆగ్రహం జంగారాయి సబ్ స్టేషన్ ఎదుట ధర్నా

- కరెంటు కోతలపై రైతన్న ఆగ్రహం
- సీఎం దిష్టిబొమ్మ దహనం చేసిన రైతులు
- ఏడు గంటలు కూడా కరెంటు ఉండడం లేదు

**చిన్నశంకరంపేట,సెప్టెంబర్17, మన ప్రజావాణి:** చిన్నశంకరంపేట మండలం జంగారాయి గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట రైతులు ధర్నాకు దిగారు. రోజుకు కనీసం 7 గంటల కరెంటు కూడా ఇవ్వడం లేదని పంటలు ఎండిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై శివానందం మరియు ఎమ్మార్వో మాలతి సంఘటన స్థలానికి చేరుకొని ఏఈ తో రైతులను మాట్లాడించి సమస్య పరిష్కరిస్తామని తెలుపడంతో వారు ధర్నా విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో జంగారాయి సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి రైతులు,పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.





# గిరిజనుల ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం!

- తండాల స్వయం పాలన, 10% రిజర్వేషన్లు కేసీఆర్ చారిత్రక విజయాలు: మాజీ జెడ్పీటీసీ బానోత్ పత్తి నాయక్
- గిరిజనుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన నాయకుడు కేసీఆర్
- ఆరు గ్యారెంటీల వైఫల్యంపై కాంగ్రెస్‌పై తీవ్ర ధ్వజం

**చెన్నారావుపేట సెప్టెంబర్ 17 ప్రజావాణి** తండాలను పంచాయతీలుగా మార్చి, 10 శాతం రిజర్వేషన్లు కల్పించి గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత నాయకుడు కేసీఆర్ అని మాజీ జెడ్పీటీసీ బానోత్ పత్తి నాయక్ ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలోనీ బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం పార్టీ నాయకులు, గిరిజన శ్రేణులు కలిసి కేసీఆర్



చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్, కేటీఆర్ నాయకత్వానికి అనుకూలంగా నాయకులు చేసిన నినాదాలతో మండల కేంద్రం కోలాహలంగా మారింది. అనంతరం జరిగిన సమావేశంలో పత్తి నాయక్ ప్రత్యేకంగా మాట్లాడుతూ... గిరిజన విద్యార్థుల ఉన్నత చదువులు, ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలను ద్విగుణీకృతం చేసేందుకు రిజర్వేషన్లను 6% నుంచి 10%కి పెంచిన ఏకైక ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది. "మా తండాలో మా పాలన" అనే దశాబ్దాల కలను నిజం చేస్తూ, తండాలకు ప్రత్యేక గ్రామ పంచాయతీ హోదా కల్పించి స్థానిక పాలనలో గిరిజనులకు ప్రత్యక్ష భాగస్వామ్యం అందించారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించడమే కాకుండా గురుకులాల స్థాపన, మిషన్ భగీరథ ద్వారా మంచినీరు, 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమాతో గిరిజన ప్రాంతాల స్వరూపాన్నే మార్చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. గిరిజన సంక్షేమం మరియు తండాల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్, వైద్యం లాంటి మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ లాల్ సింగ్, మాజీ సర్పంచులు గుగులోతు స్వామి నాయక్, బాదావత్ వీరన్న, మండల నాయకులు ఆంగోతు వీరసింగ్, బోడ ఆనంద్, భూక్య కిషన్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్, బోడ భద్రు, అజ్మీర బిక్షపతి, అజ్మీర బాలాజీ, డప్పు వీరన్న, గుగులోతు ప్రభాకర్, బోడ సాగర్, జరుపుల నర్సు, బోడ సంపత్, కొర్ర మోహన్, భూక్య భాస్కర్, ప్రవీణ్, బోడ దంజ్య, అజ్మీర్ రమేష్ లతో పాటు ప్రజాప్రతినిధులు, వార్డు మెంబర్లు, గ్రామాల పార్టీ అధ్యక్షులు, గిరిజన నాయకులు మరియు బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా విరాట్ విశ్వకర్మ వేడుకలు నిర్వహించిన

- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి.






**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,సెప్టెంబర్ 17:** గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం హాలు నందు బి సి వెల్ఫేర్ అధికారి ఆధ్వర్యంలో విరాట్ విశ్వకర్మ వేడుకలనుజిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ స్నేహ మెహర,అదనపు కలెక్టర్ లు ఉమా శంకర్ ప్రసాద్,వెంకటాచారి లతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్ పి సి ఇ ఓ సుధీర్,డి ఆర్ ఓ స్వర్ణలత, బి సి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి,ఎస్సి వెల్ఫేర్ జయపాల్ రెడ్డి,ఎస్టీ జనార్ధన్,డి పి ఓ జయసుధ,జిల్లా అధికారులు, ఉద్యోగులు, విశ్వకర్మ సంఘం ప్రతి నిధులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ. విశ్వకర్మ సమాజం దేశ నిర్మాణంలో,కళలు,వృత్తులు,శిల్పకళ మరియు చేతివృత్తుల అభివృద్ధిలో అందిస్తున్న సేవలను కొనియాడారు. విశ్వకర్మ వృత్తిదారుల సంక్షేమం,వారి నైపుణ్యాల అభివృద్ధి,ప్రభుత్వ పథకాల ద్వారా వారికి అందుతున్న ప్రయోజనాలను విస్తృతంగా అందించేందుకు కృషి చేయాలని సూచించారు. సంప్రదాయ వృత్తులను పరిరక్షిస్తూ ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ కి విన్నపం

- నర్సింగ్ షాపు పారామెడికల్ శానిటరీ సెంటర్లు వినియోగంలో ఉండేటట్లు చూడాలి.. బీసీ జేఏసీ నాయకులు విజ్ఞప్తి.
- బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షులు సందేల వెంకన్న.

**హుజురాబాద్ (ప్రజావాణి ), సెప్టెంబర్ : 17** హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కనీస సౌకర్యాలుఅందలేకపోవడం వలన ఆస్పత్రి నిర్వహణలో లోపాలు ఉన్నట్లు ఇటీవల హాస్పిటలును సందర్శించ డానికి బీసీ జేఏసీ నాయకులు వెళ్లగా ఏరియా ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిన పేషెంట్లు సరిఅయిన సౌకర్యాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు



చందుపట్ల జనార్ధన్, అధ్యక్షులు సందేల వెంకన్న, ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సాగర్, ఉపాధ్యక్షులు మావునూరి ప్రవీణ్ కుమార్, కొలిపాక క్రాంతి కుమార్ తోహాస్పిటల్లో చికిత్స పొందుతున్నరోగులు తెలియజేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హాస్పిటల్లో లిఫ్ట్ పనిచేయక పోవడంతో రోగులు అలాగే వారిని చూడడానికి వచ్చిన బంధువులు మెట్లు ఎక్కడానికి దిగడానికి ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అదేవిధంగా ఆస్పత్రిలో కొంత పరిశుభ్రత లోపించడమే కాకుండా హాస్పిటల్లో ఉన్న వాటర్ ఫిల్టర్ ఫ్రిడ్జ్ పనిచేయక పోవడం మూలంగా తాగే నీరు కొరకు హాస్పిటల్కు వచ్చినటువంటి రోగులతో పాటు వారితో వచ్చిన వారు తాము కూడా త్రాగునీటి కొరకు అసౌకర్యానికి గురవు తున్నట్లు తమ అసంతృప్తిని వ్యక్తం చేయగా ఈ సందర్భం గా హుజురాబాద్ బీసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ, వెంటనే హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో సూపరిండెంట్ డాక్టర్ను నియమించి సరియైన నియంత్రణ ఉండునట్లు చూసి రోగులు ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత ఉన్నతాధికారుల పైన ఉందని ఈ సందర్భంగా వారు సూచించినారు.

# ప్రజా ప్రభుత్వ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన పత్తిపాక వర్గం



**ప్రజావాణి శాయంపేట** మండలం పత్తిపాక గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా ప్రభుత్వ దినోత్సవ వేడుకల్లో భాగంగా పత్తిపాక వర్గం గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయితీ కార్యదర్శి కోర్రె రాజారాం ఆధ్వర్యంలో సర్పంచ్ గజ్జి ఐలయ్య ఉప సర్పంచ్ తుడుం రాజు మరియు పాలకవర్గం పాల్గొని సర్పంచ్ గజ్జి ఐలయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. రైతు రుణమాఫీ, మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇళ్లు లాంటి సంక్షేమ పథకాలతో ప్రజలకు అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రజా పాలన ద్వారా ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాలికె వీర ప్రతాప్ పోతుగంటి ప్రమీల, గజ్జి రాజు, సాయి లక్ష్మి, కొడిమాల మహేందర్, గజ్జి రమేష్, హారతి, చిట్టి రెడ్డి పద్మ, ఐరబోయిన రాజు, కందగట్ల ప్రవీణ్ , తుడుం స్రవంతి, కారోబర్ గజ్జి సదయ్య, రావుల మురళి, ఫీల్డ్ అసిస్టెంట్ పెండెల కుమారస్వామి గ్రామపంచాయతీ సిబ్బంది కరుణాకర్, పెండల అనిత గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్ట్ 11 వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి దామోదర రాజనర్సింహ

- అక్టోబర్ 7న సంగారెడ్డిలో 11వ రాష్ట్ర మహాసభలు -- మంత్రి దామోదరకు ఆహ్వానం

**మన సమగ్ర ప్రజావాణి సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సంగారెడ్డి, సెప్టెంబర్ 17:** దళిత జర్నలిస్టుల ఫోరం (డిజెఎఫ్) ఆధ్వర్యంలో అక్టోబర్ 7న సంగారెడ్డిలో నిర్వహించనున్న 11వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను మంత్రి దామోదర రాజనర్సింహ ఆవిష్కరించారు. గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో డిజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తలారి యాదగిరి, జిల్లా అధ్యక్షుడు రమణి అశోక్ ఆధ్వర్యంలో నాయకులు మంత్రిని కలిసి రాష్ట్ర మహాసభలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహాసభల లక్ష్యాలు, నిర్వహణ, జర్నలిస్టుల సమస్యలు, డిమాండ్లను మంత్రికి వివరించారు. పోతిరెడ్డిపల్లి ఎక్స్ రోడ్‌లోని పీఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దళిత జర్నలిస్టుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం కోసం మహాసభల్లో పలు తీర్మానాలు చేయనున్నట్లు డిజెఎఫ్ నాయకులు పేర్కొన్నారు. దళిత జర్నలిస్టులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, అర్హులందరికీ



అక్రిడిటేషన్, ఇళ్ల స్థలాలు, పిల్లలకు ఉచిత విద్య, కుటుంబ సభ్యులకు పరిమితి లేని వైద్య సదుపాయం, ఉచిత బస్, రైలు పాసులు కల్పించాలని కోరారు.

అలాగే అభయహస్తం కింద రూ.12 లక్షలు, అకాల మరణం చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, నిరుద్యోగభృతిగా నెలకు రూ.15 వేలు అందించాలని విజ్ఞప్తి చేశారు. సీనియర్ దళిత జర్నలిస్టులకు నామినేటెడ్ పదవులతో



పాటు ప్రెస్ అకాడమీ చైర్మన్, సభ్యులుగా అవకాశం కల్పించాలని కోరారు. రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు జర్నలిస్టులు, మేధావులు, ప్రజా సంఘాలు సహకరించాలని డిజెఎఫ్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిజెఎఫ్ సలహాదారు మీనంపల్లి కిషన్ రావు, జిల్లా కార్యదర్శి ముక్కగల్ల యాదన్న, జిల్లా ఉపాధ్యక్షుడు దానం మోహన్, కోశాధికారి ఎర్రోళ్ల సంపత్ కుమార్, హెచ్. దాసు తదితరులు పాల్గొన్నారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా అధికారులు ఉన్నారు.

# చెన్నరావుపేటలో మిన్నంటిన వేడుకలు: జాతీయ జెండా ఆవిష్కరణ, ప్రధాని మోదీ బర్త్‌డే సంబరాలు

**?చెన్నారావుపేట సెప్టెంబర్ 17 ప్రజావాణి** తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా చెన్నారావుపేట మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయం పండగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు దమరుప్పుల రాజశేఖర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, సాయుధ పోరాట వీరులకు ఘన నివాళులర్పించారు. ?ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 17న నిజాం నవాబు రజాకార్ల పాలన నుంచి హైదరాబాద్ సంస్థానానికి విముక్తి లభించి, భారత యూనియన్‌లో విలీనమైన ఘట్టం ప్రతీ తెలంగాణ బిడ్డకు గర్వకారణమని పేర్కొన్నారు.





అమరుల త్యాగాల పునాదులపైనే నేటి స్వేచ్ఛాయుత తెలంగాణ నిలిచిందన్నారు. ?దేశ పురోగతిలో ప్రధాని పాత్ర అనన్యసామాన్యం ఇదే వేదికపై ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ప్రపంచ వేదికపై భారత్‌ను అగ్రగామిగా నిలబెడుతున్న ప్రధాని మోదీ సేవలను కొనియాడారు. దేశభక్తి స్ఫూర్తితో సాగిన ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుడే భూ బకాసురుడా?

- గుట్ట ఆక్రమణపై గిరిజన యువత ఆగ్రహం

**చెన్నారావుపేట సెప్టెంబర్ 17 ప్రజావాణి** ?సమాజానికి దిశానిర్దేశం చేయాల్సిన ఉపాధ్యాయుడే చట్టాన్ని చుట్టూ తిప్పుకుంటూ ప్రభుత్వ భూములను ఆక్రమించడం దారుణమని గిరిజన యువకుడు మాలోత్ రమేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బోజేర్వు పరిధిలోని సర్కారు గుట్టను అక్రమంగా కబ్జా చేసి వేసిన ఫెన్సింగ్‌ను రెవెన్యూ అధికారులు తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ?ఘటన వివరాల్లోకి వెళ్తే... ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఒక రైతు నుంచి గుట్టకు ఆనుకుని ఉన్న అసైన్డ్ భూమిని నిబంధనలకు విరుద్ధంగా కొనుగోలు చేశారు. అంతటితో ఆగక, పక్కనే ఉన్న విలువైన



ప్రభుత్వ గుట్ట ప్రాంతాన్ని సైతం తన భూమిలో కలిపేసుకున్నారు.

ఎకరాలకు ఎకరాలు కవర్ చేస్తూ రాతి స్తంభాలు నాటి, జాలి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి కబ్జాకు పాల్పడ్డారని మాలోత్ రమేష్ ఆరోపించారు. బాధ్యతాయుతమైన ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటూ అసైన్డ్ భూముల క్రయవిక్రయాలు జరపడమే కాకుండా, ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించడం తీవ్రమైన విషయమని పేర్కొన్నారు. అధికారులు వెంటనే రంగంలోకి దిగి సమగ్ర విచారణ చేపట్టాలని, కంచెను కూల్చివేసి ఆక్రమణదారుడిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉన్నతాధికారుల తలుపు తట్టడంతో పాటు గిరిజన యువతను ఏకం చేసి భారీ ఎత్తున ఆందోళన బాట పడతామని హెచ్చరించారు.

# సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని మెదక్ పట్టణంలో రాందాస్ చౌరస్తా మరియు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను

- MLA డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు.





**మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 17.** మాట్లాడుతూ తరతరాల అణిచివేత దోపిడీ భాగ్య స్వామి పెత్తందారి విధానాలపై దిక్కారస్వరం వినిపించిన నేల తెలంగాణ, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రాణాలు తెగించి పోరాడిన యోధులకు పుట్టినిల్లు తెలంగాణ,, ఆత్మగౌరవం, హక్కుల కోసం ఈ నెల ఎప్పటికప్పుడు ప్రజా చైతన్యాన్ని రగిలించిందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందు గుల. గంగాధర్ గారు, మున్సిపల్ చైర్మన్ శ్రీమతి కానుగురాధికా భూపతి రాజు గారు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ గారు మాజీ మున్సిపల్ చైర్మన్ లు తూర్పునూరు చంద్రపాల్ గారు,, గూడూరు కృష్ణ గారు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్ గారు, మున్సిపల్ కౌన్సిలర్లు ఎండి మనుషులు గారు, శ్రీమతి లలిత విశ్వం గారు, ఆ వారి రాజశేఖర్ గారు, టి శివరామకృష్ణ గారు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేడ బాలకృష్ణ గారు దీవుల నాయక్ గారు సయ్యద్ కుమార్ గారు చెదల నవీన్ గారు సిద్ధ రాములు గారు బాలరాజు యాదవ్ గారు సమియోద్దీన్ గారు ఎండి సోఫీ గారు గాడి రమేష్ గారు పూసల సంతు గారు ఎండి ఏంటి హామీర్ గారు శ్రీమతి మహేశ్వరి గారు సిద్ధిరాములు గారు తదితరులు పాల్గొన్నారు..

ఇట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మెదక్

# మువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ యాట సుధాకర్



**చెన్నారావుపేట సెప్టెంబర్ 17 ప్రజావాణి** మండల పరిధిలోని జల్లి గ్రామంలో తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు గురువారం ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగాయి. గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో సర్పంచ్ యాట సుధాకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సగౌరవంగా వందనం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యాట సుధాకర్ మాట్లాడుతూ... తెలంగాణ జాతీయ సమైక్యత వెనుక ఉన్న చారిత్రక ప్రాధాన్యాన్ని ప్రస్తావించారు. గ్రామాభివృద్ధి అనేది ఒక్కరితో ముడిపడి ఉన్నది కాదని, అందరి భాగస్వామ్యం ఉన్నప్పుడే సాధ్యమవుతుందని అన్నారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, గ్రామస్తులు ఒకే కుటుంబంలా సమన్వయంతో ముందడుగు వేసి జల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మెరుగు బాబు, వార్డు సభ్యులు చెట్టబోయిన రఘుపతి, అంబాల భిక్షపతి, గంధం భాస్కర్, పోలిశెట్టి చిట్టిబాబు, కొర్ర మోహన్, చీకటి నందు, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్, ఎండి రఫీ, నూనె రంజిత్, పంచాయతీ సిబ్బంది దొంతరబోయిన రాజు, కాలపాక కృష్ణ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# 2024 డీఎస్సీ ద్వారానియమితులైన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**చిన్నంబావి ప్రజావాణి సెప్టెంబర్ 17** చిన్నంబావి మండలంలో 2024 డిస్సీ ద్వారా నియమితులైన ఉపాధ్యాయులు మరియు నూతన డిస్సీ --2008 ఉపాధ్యాయ మిత్రులకు ఘన సన్మాన కార్యక్రమం ఎంఆర్సీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. చిన్నంబావి మండలంలో ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన అనతి కాలంలోనే విద్యార్థులకు చేరువై, వారి విద్యాభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తూ, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు నాంది పలుకుతున్న నూతన ఉపాధ్యాయుల సేవలను అభినందిస్తూ ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పి ఆర్. రాజేందర్ రావు ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్. జిహెచ్ఎం రమణమ్మ. బెఖ్యం జిహెచ్ఎం విజయవర్ధిని ఎస్ ఏ స్వామి నూతన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, వారి సేవలను అభినందించారు. ఈ సన్మాన కార్యక్రమాన్ని శివరాముడు, శివశంకర్, గణేష్, కరుణాకర్ నిర్వహించారు. నూతనఉపాధ్యాయులు చిన్నంబావి మండలంలో విద్యా ప్రమాణాల మెరుగుదలకు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి మరింత అంకితభావంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# ఏషియన్ గేమ్స్ నుంచి తెలుగోడు.. వన్డే టీం నుంచి పంత్, పాండ్యా ఔట్..

దక్కకపోవడం. పాండ్యా ఇంకా పూర్తి స్థాయి ఫిట్‌నెస్ సాధించకపోవడంతో పక్కన పెట్టారు. పంత్‌ను పరిగణనలోకి తీసుకోకుండా ధ్రువ్ జురెల్కు వికెట్ కీపింగ్ బాధ్యతలు అప్పగించారు.



వెస్టిండీస్ క్రికెట్ జట్టు తో సెప్టెంబర్ 27 ప్రారంభం కానున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం భారత క్రికెట్ జట్టు ఎంపిక పూర్తయింది. ప్రధాన ఆటగాళ్లు కొందరు ఆసియా క్రీడలు ఆడేందుకు జపాన్ వెళ్లనున్న నేపథ్యంలో యువ సారథి శుభ్‌మన్ గిల్ ) నేతృత్వంలో సరికొత్త కూర్పుతో కూడిన బృందాన్ని ప్రకటించారు. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ఆలోచనలపై ఎన్నో అనుమానాలు వ్యక్తమైనప్పటికీ, సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మ వన్డే జట్టులో తన స్థానాన్ని నిలబెట్టుకోవడం విశేషం. ఇంగ్లండ్ గడ్డపై ప్రసిద్ధ లార్డ్స్ మైదానంలో అద్భుతమైన శతకం బాదిన రోహిత్ ఫామ్‌ను పరిగణనలోకి తీసుకుంటూ మేనేజ్‌మెంట్ ఆయనను కొనసాగించింది.ఇక ఎంపిక ప్రక్రియలో ప్రధానంగా కనిపించిన ఐదు కీలక పరిణామాలు విశ్లేషకులను ఆకర్షిస్తున్నాయి. మొదటిది రోహిత్ ఎంపిక కాగా, రెండో అంశం స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా వికెట్ కీపర్ రిషబ్ పంత్ లకు చోటు దక్కకపోవడం. పాండ్యా ఇంకా పూర్తి స్థాయి ఫిట్‌నెస్ సాధించకపోవడంతో పక్కన పెట్టారు. పంత్‌ను పరిగణనలోకి తీసుకోకుండా ధ్రువ్ జురెకు వికెట్ కీపింగ్ బాధ్యతలు అప్పగించారు.

ఇక ఎంపిక ప్రక్రియలో ప్రధానంగా కనిపించిన ఐదు కీలక పరిణామాలు విశ్లేషకులను ఆకర్షిస్తున్నాయి. మొదటిది రోహిత్ ఎంపిక కాగా, రెండో అంశం స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, వికెట్ కీపర్ రిషబ్ పంత్ లకు చోటు మూడో అంశం ఏమిటంటే, దేశవాళీ పోటీలలో అదరగొట్టిన ఇద్దరు కొత్త ముఖాలకు భారత జట్టు తలుపులు తెరుచుకున్నాయి. షేర్–ఎ–పంజాబ్ టీ20 లీగ్ లో ప్లేయర్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచిన పంజాబ్ ఆల్‌రౌండర్ నమన్ ధీర్ తొలిసారి వన్డే జట్టు పిలుపును అందుకున్నారు. రెడ్ బాల్ క్రికెట్ వేదికలపై నిలకడగా రాణిస్తున్న జమ్మూ కశ్మీర్ ఫాస్ట్ బౌలర్ ఆకిబ్ నబీ ) సైతం తొలిసారి భారత వన్డే జట్టులోకి ఎంపికయ్యారు.మూడో అంశం ఏమిటంటే, దేశవాళీ పోటీలలో అదరగొట్టిన ఇద్దరు కొత్త ముఖాలకు భారత జట్టు తలుపులు తెరుచుకున్నాయి. షేర్–ఎ–పంజాబ్ టీ20 లీగ్ × లో ప్లేయర్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచిన పంజాబ్ ఆల్‌రౌండర్ నమన్ ధీర్ తొలిసారి

# హెచ్‌సీఏ మహిళల అండర్-19 టీ20 టోర్నీకి రంగం సిద్ధం



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్మహిళల అండర్– విభాగంలో నిర్వహించనున్న టీ20 సూపర్ లీగ్టోర్నీకి సంబంధించి మొత్తం ఎనిమిది జట్లను మంగళవారం అధికారికంగా వెల్లడించింది. క్రికెట్‌లో అత్యంత పొట్టి ఫార్మాట్‌లో వర్ధమాన మహిళా క్రికెటర్ల సత్తా చాటేందుకు ఈ లీగ్ వేదిక కానుంది. యువ క్రీడాకారిణులకు నాణ్యమైన మ్యాచ్ అనుభవం కల్పించడంతో పాటు ప్రతిభావంతులను గుర్తించే లక్ష్యంతో ఈ జట్లను ఎంపిక చేశారు. హైదరాబాద్ నగరంతో పాటు వివిధ జిల్లాలకు చెందిన ప్రతిభావంతులైన అమ్మాయిలకు ఈ జట్లలో చోటు దక్కింది. ఈ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లకు భవిష్యత్తులో ఉన్నత స్థాయి అవకాశాలు దక్కే వీలుంది.జట్ల వివరాల్లోకి వెళితే, టీమ్ ఏం జట్టుకు కమ్మిలి నిధి) కెప్టెన్, వికెట్ కీపర్‌గా వ్యవహరించనున్నారు. ఈ జట్టులో సి.దీక్షిత, జాజ్మిన్ గిల్, బి.కీర్తన, అక్షర గుండు, కె.అర్పిత, ధృవిజ్ఞ, అల్లం సృష్టి, సిమ్రాన్ యాదవ్, శ్రీజ, మిద్దెల లికిల (నల్గొండ), ముదావత్ సింధుజ ఎంపికయ్యారు.టీమ్ బిం బృందానికి జి.కావ్య శ్రీ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టగా, నందిగామ అక్షయ, ఆదిమూలం హాసిని, బి.గీతిక ప్రియదర్శిని, వేముల జెనిక్ష, ఆయిషా షేక్, తూము అనన్య, రుక్సార్, ప్రవళిక, తలారి సంసిత, పన్యాల సహస్ర, ప్రణవి సభ్యులుగా ఉన్నారు.టీమ్ సిం జట్టుకు కట్టా తేజస్విని సారథ్యం వహిస్తుండగా, ప్రతీక కంచర్ల, ఎడ్ల దర్శిని, లింగంపల్లి లక్ష్మి సహస్ర, జి.హేష్మిత శ్రీ, సుప్రీత, బుక్య శారద, నక్కా నిధి కృష్ణ, మేఘన గౌడ్, పట్టిక షాన్వి, సామల చిద్విలాసిని, అంకెనగారి సుచరిత స్థానం సంపాదించారు.టీమ్ డిం జట్టుకు ఎం.శ్రీ గ్రంధ నాయకత్వం వహిస్తున్నారు. ఇందులో ఆర్.లలిత, సజ్జా నాగ శ్రీ చరిత, ఎన్.నీతా శాశ్వత, ప్రతీక, టి.జాహ్నవి, పి.తనుషిక, కె.సహస్ర, ఝాన్సీ, లకవత్ చైతన్య, కన్నం శ్రేయ, సోనాలి ఆడనున్నారు.టీమ్ ఈం జట్టు పగ్గాలను ఎం.చార్వి లక్ష్మి శ్రీ అందుకోగా, వై.ఈశ్వరి, ఎం.అక్షిత గౌడ్, సాయి తనుశ్రీ, స్వాగతిక పాండ, సి.నాగ రూపిణి, పోలమ శ్రీవాస్తవ, పెవల్ తనీష, ముత్యాల అనిక, వానరాసి ప్రసన్న, సి.జయ కాత్యాయని, బుచ్చి హాసిని ఉన్నారు.మిగిలిన జట్లలో టీమ్ ఎఫ్ం జట్టుకు ఎన్.బబిత ఫ్లైన్‌గా ఉండనున్నారు. సి.నాగసాయి అక్షిత, బొక్క దీప్షిక, డి.అనన్య, టి.హర్షిణి, పూర్క రిషిమ, డి.నిష్ట, ధరావత్ రిషిక, ఇ.గౌతమి, పూర్వ లాహోటి, నవురు సంజన, ఎ.జుచితా రెడ్డి జట్టులో చోటు దక్కించుకున్నారు.టీమ్ జిం బృందాన్ని ప్రతీక్ష వెంకటేషనడిపించనుండగా, శరగూడం మిత్ర, పి.బంధన, హీరల్ జోషి, ధరావత్ శ్రావణి, యమున, అక్కి ఆశ్రిత, ఆస్థా శర్మ, సముద్రాల ఇనాయ, శ్రీ సహస్ర రాజ్, డి.ప్రణవి, ఉదయ చంద్రిక బరిలోకి దిగుతారు.ఇక టీమ్ హెచ్ం జట్టుకు పి.అక్షయ రెడ్డి ( సారథిగా వ్యవహరించనున్నారు. ప్రాచీ యాదవ్, వి.నికేషిణి, ఎల్.శ్రుతిక, కె.అనేరా శాంత్, స్రవంతి, నిత్యశ్రీ, నెల్లుట్ల అక్షయ, కొడిగంటి మనీషా, డివిఎన్ఎం శ్రీ రెణ్య, పప్పు కీర్తన, హరిణి ఈ జట్టుకు ఎంపికయ్యారు. ఈ యువ ప్లేయర్లు తమ ప్రతిభతో లీగ్‌లో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు.

# ఫోర్బ్స్ ఇండియా 2026 జాబితాలో మనోళ్లే తోపులు..

బ్రాండ్ విలువ రూ.1,676 కోట్లుగా నమోదైంది.అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్ అయి ఎన్నో సంవత్సరాలు గడిచినా.. సచిన్ బ్రాండ్ ప్రభావం మాత్రం కొనసాగుతూనే







భారత క్రికెటర్లకు మైదానంలోనే కాదు.. బ్రాండ్ ప్రపంచంలోనూ భారీ క్రేజ్ ఉంది. ఆటకు వీడ్కోలు పలికినా కొందరు దిగ్గజాల బ్రాండ్ విలువ ఏమాత్రం తగ్గలేదు. తాజాగా విడుదలైన ఫోర్బ్స్ ఇండియా షోస్టాపర్స్ 2026 జాబితాలో పలువురు భారత క్రికెటర్లు చోటు దక్కించుకున్నారు. వీరిలో విరాట్ కోహ్లీ అందరికంటే ముందున్నాడు. మొత్తం భారత సెలబ్రిటీల్లోనూ అగ్రస్థానాన్ని సొంతం చేసుకున్నాడు.నంబర్ వన్.. విరాట్ కోహ్లీభారత క్రికెటర్లలో అత్యంత విలువైన బ్రాండ్‌గా విరాట్ కోహ్లీ నిలిచాడు. అతడి బ్రాండ్ విలువ ఏకంగా రూ.3,542 కోట్లుగా ఫోర్బ్స్ జాబితా పేర్కొంది.కేవలం క్రికెటర్లలోనే కాదు.. దేశంలోని అన్ని రంగాల సెలబ్రిటీలను కలిపినా కోహ్లీదే అగ్రస్థానం. బాలీవుడ్ స్టార్ షారుక్ ఖాన్, ప్రియాంక చోప్రా వంటి ప్రముఖులను వెనక్కి నెట్టి కోహ్లీ నంబర్ వన్‌గా నిలవడం విశేషం.క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కూడా ఈ జాబితాలో తన ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. మాస్టర్ బ్లాస్టర్ ఉంది. మొత్తం సెలబ్రిటీల జాబితాలో ఆయన 8వ స్థానంలో నిలిచాడు.నాలుగో స్థానంలో బుమ్రా..ప్రస్తుత తరం భారత క్రికెటర్లలో జస్‌ప్రీత్ బుమ్రా ఈ జాబితాలో అత్యంత విలువైన వారిలో ఒకడిగా నిలిచాడు. అతడి బ్రాండ్ విలువ రూ.1,142 కోట్లు.ఫోర్బ్స్ జాబితాలో బుమ్రా మొత్తం 16వ స్థానంలో ఉన్నాడు. మైదానంలో భారత పేస్ దళానికి నాయకుడిగా ఎదిగిన బుమ్రా.. వాణిజ్యంగానూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నాడు.

# మీరు ఇంగువ వాడుతున్నారా? ఎవరెస్ట్, లాల్‌జీ గోధూ బ్రాండ్లకు FSSAI బిగ్ షాక్




మీరు మీ ఆహారంలో ఇంగువను ఉపయోగిస్తుంటే, ఈ వార్త మీకు ఉపయోగపడుతుంది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (FSSAI), రెండు కంపెనీల నుండి మిశ్రమ ఇంగువ అమ్మకాలపై నిషేధం విధించింది. ఆ కంపెనీలు ఎవరెస్ట్ ఫుడ్ ప్రొడక్ట్స్, లాల్జీ గోధూ, కంపెనీ. పరీక్షలలో వారి ఇంగువ నమూనాలలో కొన్ని నిర్ధారిత ఆహార ప్రమాణాలకు అనుగుణంగా లేవని వెల్లడైంది.

ఈ మొత్తం వ్యవహారం ఒక వినియోగదారుడి ఫిర్యాదు తర్వాత ప్రారంభమైంది. మార్కెట్లో అమ్ముతున్న ఒక బ్రాండ్ ఇంగువ నాణ్యతను ఆ ఫిర్యాదు ప్రశ్నించింది. దీని తర్వాత, FSSAI మార్కెట్‌లోని కొన్ని ప్రముఖ ఇంగువ బ్రాండ్‌లపై దర్యాప్తును ప్రారంభించింది. ప్రాథమిక పరీక్షలలో ఎవరెస్ట్, లాల్జీ గోధూ కంపెనీల మిశ్రమ ఇంగువ నమూనాలు నాసిరకంగా ఉన్నట్లు తేలింది.

తదనంతరం ముంబైలోని ఈ రెండు కంపెనీల లైసెన్స్ పొందిన యూనిట్ల నుండి తిరిగి నమూనాలను సేకరించారు. ఈ నమూనాలను పరీక్షల కోసం ఒక ప్రయోగశాలకు పంపారు.గుజరాత్‌లోని ఉమర్‌గావ్‌లో ఉన్న మరో ఎవరెస్ట్ యూనిట్ నుండి కూడా నమూనాలను సేకరించారు. ఈ పనిలో గుజరాత్ ఆహార శాఖకు చెందిన ఒక బృందం కూడా పాలుపంచుకుంది. పరీక్షించిన తర్వాత ఈ నమూనాలు కూడా నిర్ధారిత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేవని తేలింది.

మిశ్రమ ఇంగువలో అసలైన ఇంగువ ఎంత ఉండాలి?

మిశ్రమ ఇంగువను కేవలం శుద్ధమైన ఇంగువతో మాత్రమే తయారు చేయరు. శుద్ధమైన ఇంగువను జిగురు, పిండిపదార్థం, గోధుమ పిండి వంటి పదార్థాలతో కలపడం ద్వారా దీనిని తయారు చేస్తారు. నిబంధనల ప్రకారం, ఇందులో కనీసం 5 శాతం ఆల్కహాల్‌లో కరిగే సారం ఉండాలి. మిశ్రమంలో ఉన్న శుద్ధమైన ఇంగువ పరిమాణాన్ని అంచనా వేయడానికి ఇది ఒక ప్రమాణం. అయితే, పరీక్షించిన ఉత్పత్తులలో 0 నుండి 3 శాతం మధ్య మిశ్రమ ఇంగువ ఉన్నట్లు గుర్తించారు. ఈ ఉత్పత్తులలో కనుగొన్న గాఢతలు సిఫార్సు చేయబడిన ప్రమాణాల కంటే గణనీయంగా తక్కువగా ఉన్నాయి. పర్యవసానంగా మిశ్రమ ఇంగువ ఉత్పత్తి అమ్మకాలపై ఖీూూ× నిషేధం విధించింది.ఈ దర్యాప్తు కేవలం కల్తీ చేసిన ఇంగువకు మాత్రమే పరిమితం కాలేదు. లాల్జీ గోధూ యూనిట్ నుండి తీసుకున్న ఆరు వేర్వేరు రకాల అసలైన ఇంగువ నమూనాలను కూడా పరీక్షించారు. నిబంధనల ప్రకారం.. అసలైన ఇంగువలోని పిండిపదార్థం (స్టార్చ్) 1 శాతానికి మించకూడదు. అయితే, ఈ ఆరు నమూనాలలో పిండిపదార్థం 15 నుండి 32 శాతం వరకు ఉంది. అంటే పిండిపదార్థం నిర్దేశించిన పరిమితి కంటే గణనీయంగా ఎక్కువగా ఉంది.అసలు FSSAI ఏ చర్యలు:విచారణ అనంతరం, వివాదాస్పదమైన మిశ్రమ ఇంగువ ఉత్పత్తి అమ్మకాలను నిషేధిస్తూ ఖీూూ× ఒక ఉత్తర్వు జారీ చేసింది. ఈ చర్యను ఆహార భద్రత, ప్రమాణాల చట్టం, 2006 కింద తీసుకున్నారు. ఈ విషయంలో అత్యంత ముఖ్యమైన అంశం ఏమిటంటే నిర్ధారిత ప్రమాణాలకు అనుగుణంగా లేని నమూనాలు కలిగిన ఉత్పత్తులపై నియంత్రణ చర్యలు తీసుకోవడం జరిగింది. అందువల్ల ఏదైనా ఆహార ఉత్పత్తికి సంబంధించి ఏ నిర్ణయం తీసుకునే ముందు ప్యాకేజింగ్ సమాచారాన్ని, సంబంధిత అధికారిక అప్‌డేట్‌లను సంప్రదించడం ఉత్తమం.

# ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ డేట్స్ వచ్చేశాయ్.. డిస్కౌంట్లు చూస్తే నోరెళ్లాబెట్టాల్సిందే..




ఆన్‌లైన్ షాపింగ్ ప్రియులు ఎప్పుడెప్పుడా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్ డేట్స్ వచ్చేశాయి. ఈ మెగా సేల్ అక్టోబర్ 9 నుంచి ప్రారంభం కానున్నట్లు ఫ్లిప్‌కార్ట్ అధికారికంగా ప్రకటించింది. ఇందుకు సంబంధించి ఫ్లిప్‌కార్ట్ తమ ప్లాట్‌ఫామ్‌లో ప్రత్యేక మైక్రోసైట్‌ను లైవ్ చేస్తూ, బ్యాంక్ డిస్కౌంట్లు, ప్రత్యేక ఆఫర్ల వివరాలను వెల్లడించింది. సాధారణ యూజర్ల కంటే ఒక రోజు ముందుగానే ప్లస్ మెంబర్స్‌కు ఈ సేల్ అందుబాటులోకి రానుంది. ఫ్లిప్‌కార్ట్ ప్లస్ , ఫ్లిప్‌కార్ట్ బ్లాక్ సభ్యులు, ఫ్లిప్‌కార్ట్ క్రెడిట్ కార్డ్ హోల్డర్లకు ఈ 24 గంటల ఎర్లీ యాక్సెస్ లభిస్తుంది. ప్రధాన సేల్ ప్రారంభం కాకముందే పరిమిత స్టాక్ ఉండే హాట్ డీల్స్‌ను దక్కించుకునే అవకాశం వీరికి దక్కుతుంది.బ్యాంక్ ఆఫర్లు -- క్యాష్‌బ్యాక్ ప్రయోజనాలు మైక్రోసైట్‌లో పొందుపరిచిన సమాచారం ప్రకారం కస్టమర్లకు భారీ ఆర్థిక రాయితీలు లభించనున్నాయి.తక్షణ డిస్కౌంట్: యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ కార్డులను ఉపయోగించి చేసే కొనుగోళ్లపై గరిష్టంగా 10శాతం తక్షణ తగ్గింపు లభిస్తుందిఫ్లిప్‌కార్ట్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్: ఈ కార్డు వినియోగదారులు అదనంగా 10 శాతం వరకు పొదుపు చేయవచ్చు.సూపర్ మనీ : మొదటి లావాదేవీపై 10శాతం క్యాష్‌బ్యాక్ అందించనున్నారు.యూపీఐ, ఇతర ప్రముఖ పేమెంట్ గేట్‌వేల ద్వారా చెల్లింపులు జరిపే వారికి సైతం ప్రత్యేక క్యాష్‌బ్యాక్ ప్రయోజనాలు ఉంటాయని సంస్థ తెలిపింది.ఏయే భాగాల్లో భారీ తగ్గింపులు?నిర్దిష్ట ఉత్పత్తుల వారీగా ఇంకా ధరలను అధికారికంగా ప్రకటించనప్పటికీ, ఎలక్ట్రానిక్స్, హోమ్ అప్లైయన్స్‌పై భారీ తగ్గింపులు ఉండనున్నట్లు స్పష్టమైంది. స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, పీసీలు, ట్రూ వైర్‌లెస్ స్టీరియో ఆడియో డివైజ్‌లతో పాటు స్మార్ట్‌వాచ్‌లు, స్మార్ట్ హోమ్ అప్లయన్సెస్, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు వంటి గృహోపకరణాలపై భారీ డిస్కౌంట్స్ ఉండనున్నాయి.ఐఫోన్, శాంసంగ్ డీల్‌కొత్త మొబైల్ కొనాలనుకునే వారికి బిగ్ బిలియన్ డేస్ సేల్ అత్యుత్తమ వేదిక కానుంది.ఆపిల్ ఐఫోన్లు: ఇటీవల ఆపిల్ కొత్త ఐఫోన్ 18 ప్రో సిరీస్‌ను ఆవిష్కరించిన నేపథ్యంలో మునుపటి మోడళ్లయిన ఐఫోన్ 16, ఐఫోన్ 17 సిరీస్‌లపై అదిరిపోయే ప్రైస్ కట్స్ వచ్చే అవకాశం ఉంది.శాంసంగ్ గెలాక్సీ: శాంసంగ్ ప్రీమియం ఫ్లాగ్‌షిప్ గెలాక్సీ ఎస్26 సిరీస్‌పై కూడా ఆకర్షణీయమైన ఎక్స్ఛేంజ్ బోనస్‌లు, ధరల తగ్గింపు ఉండవచ్చని టెక్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే అంతర్జాతీయంగా మెమరీ చిప్‌ల కొరత నెలకొన్నందున కొన్ని ఫోన్ల లభ్యత, తుది ధరలపై ప్రభావం పడే అవకాశం ఉంది.సేల్ ప్రారంభ సమయం దగ్గరపడే కొద్దీ నిర్దిష్ట ప్రొడక్ట్ డీల్స్‌ను ఫ్లిప్‌కార్ట్ ఒక్కొక్కటిగా రివీల్ చేయనుంది. పండుగ సీజన్ షాపింగ్ కోసం వినియోగదారులు ఇప్పటి నుంచే తమ విష్‌లిస్ట్‌లను సిద్ధం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# వావ్.. డీమార్ట్ కంటే తక్కువ ధరలు.. ఈ స్టోర్లలో సూపర్ ఆఫర్స్.. నెలకు మస్త్ పైసల్ ఆదా..



ఇంటికి కావలసిన నిత్యావసర సరుకులు అనగానే మనదేశంలో అందరికీ ముందుగా గుర్తొచ్చేది డిమార్ట్. తక్కువ ధరలకే నాణ్యమైన సరుకులు దొరుకుతాయనే నమ్మకంతో ప్రతి నెలా అక్కడ క్యూ లైన్లలో నిలబడటం అలవాటైపోయింది. అయితే మారుతున్న డిజిటల్ యుగంలో ఆ పరిస్థితి వేగంగా మారుతుంది. మార్కెట్లోకి వచ్చిన పలు కొత్త టెక్నాలజీ యాప్‌లు, మోడరన్ రిటైల్ విభాగాలు ఇప్పుడు డిమార్ట్‌కు గట్టి సవాలు విసురుతున్నాయి. ధరల విషయంలో పోటీ పడటమే కాకుండా కస్టమర్ల సమయాన్ని ఆదా చేసే సరికొత్త వెసులుబాట్లను అందిస్తున్నాయి.

ఆన్‌లైన్ స్టోర్స్‌షాపింగ్ రంగంలో ప్రస్తుతం పెను సంచలనం సృష్టిస్తున్నవి క్విక్ కామర్స్ యాప్‌లు. ఆర్డర్ చేసిన పది నుంచి పదిహేను నిమిషాల వ్యవధిలోనే ఇంటి తలుపు తట్టే బ్లింకిట్, జెప్టో, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ వంటి యాప్‌లు, నిత్యావసర ఉత్పత్తులపై ప్రత్యేకమైన క్రాష్ డీల్స్‌ను ఆఫర్ చేస్తున్నాయి. సమయం ఆదా కావడంతో పాటు రవాణా ఖర్చులు కూడా మిగులుతుండటంతో చాలా మంది వీటివైపు మొగ్గు చూపుతున్నారు. మరోవైపు జియో మార్ట్ ఏకంగా ఎంఆర్‌పీపై 40 శాతం వరకు ఆఫర్లు ఇస్తూ, ఉచిత డెలివరీతో డిమార్ట్‌కు గట్టి పోటీనిస్తోంది. నాణ్యమైన ఆర్గానిక్ సరుకుల కోసం బిగ్ బాస్కెట్ తమ ప్రైవేట్ లేబుల్ ఉత్పత్తులపై మంచి డిస్కౌంట్లు ఇస్తుండగా.. అమెజాన్ ఫ్రెష్ , ఫ్లిప్‌కార్ట్ గ్రాసరీ పండుగలు, నెలాఖరు ఆఫర్లు, బ్యాంక్ క్యాష్‌బ్యాక్‌లతో కస్టమర్లను ఆకట్టుకుంటున్నాయి.ఆఫ్‌లైన్ స్టోర్స్‌కేవలం డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లే కాకుండా నేరుగా వెళ్లి కొనుగోలు చేసే ప్రత్యక్ష స్టోర్లలోనూ అనేక ప్రత్యామ్నాయాలు వచ్చాయి. విశాల్ మెగా మార్ట్‌లో కిరాణాతో పాటు దుస్తులు, హోమ్ అప్లయన్స్ డిమార్ట్ కంటే తక్కువ ధరలకే దొరికే సందర్భాలు ఉన్నాయి. అలాగే రిలయన్స్ స్మార్ట్ బజార్ నిర్వహించే ఒకటి కొంటే ఒకటి ఉచితం ఆఫర్లు మధ్యతరగతి జేబుకు పెద్ద ఊరటనిస్తున్నాయి. ఇక పెద్ద ఎత్తున బల్క్ కొనుగోళ్లు చేసే కుటుంబాలకు మెట్రో హోల్‌సేల్ వంటి చోట్ల దక్కే హోల్‌సేల్ రేట్లు డిమార్ట్ ధరల కంటే తక్కువగా ఉంటున్నాయి.స్మార్ట్ షాపింగ్ఒకప్పుడు తక్కువ ధర అనగానే డిమార్ట్ ఒక్కటే మార్గం అనుకునే పరిస్థితి ఇప్పుడు లేదు. వినియోగదారులు షాపింగ్ చేసే ముందు ఆన్‌లైన్ యాప్‌లలో లభించే కార్డ్ ఆఫర్లు, ఉచిత డెలివరీ కూపన్లతో పాటు ఆఫ్‌లైన్ ఆఫర్లను పోల్చి చూసుకుంటే.. సమయంతో పాటు ప్రతినెల వేల రూపాయల బడ్జెట్‌ను సులువుగా ఆదా చేసుకోవచ్చు.



# మనకు మనమే శత్రువులం..
# అవును, 100 శాతం వాస్తవం
## : శోభిత ధూళిపాళ

సమాజంలో ఒకరి ఎదుగుదలను మరొకరు ప్రోత్సహించరని, మనకు మనమే శత్రువులమని ప్రముఖ నటి శోభిత ధూళిపాళ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒక తెలుగు ఇన్‌ఫ్లుయెన్సర్ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్‌కు మద్దతు తెలుపుతూ ఆమె తన అభిప్రాయాలను పంచుకున్నారు. "ఒకరి ఎదుగుదలను మనవాళ్లే ప్రోత్సహించరు" అనే ఆ పోస్ట్‌కు బదులిస్తూ "100 శాతం వాస్తవం" అని ఆమె స్పందించారు. ఈ సందర్భంగా తన కెరీర్ ప్రారంభంలో ఎదుర్కొన్న అనుభవాలను శోభిత గుర్తుచేసుకున్నారు. కేవలం 16 ఏళ్ల వయసులోనే ఎటువంటి భరోసా లేకుండా ముంబైకి వెళ్లానని, రిస్క్ తీసుకుని ముందడుగు వేశానని తెలిపారు. కొత్త దారుల్లో ప్రయాణించే వారిని, పెద్ద కలలు కనే వారిని ఈ సమాజం పెద్దగా ప్రోత్సహించదని తాను గమనించినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా, ఒక రంగంలోకి కొత్తగా అడుగుపెట్టేవారికి అప్పటికే అక్కడ స్థిరపడిన వారు అరుదుగా మద్దతు ఇస్తారని, అదే మహిళల విషయానికొస్తే సవాళ్లు మరింత ఎక్కువగా ఉంటాయని ఆమె అభిప్రాయపడ్డారు. అయితే, ఈ వ్యాఖ్యలు తాను కెరీర్ ప్రారంభించిన నాటి పరిస్థితులకు సంబంధించినవని, ఇప్పుడు పరిస్థితులు మారి ఉంటాయని ఆశిస్తున్నట్లు శోభిత స్పష్టం చేశారు. సమాజంలో ఒకరికొకరు మద్దతుగా నిలవాలని, ఇతరులపై ఆధారపడకుండా సొంతంగా ఎదిగేందుకు అవసరమైన మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని ఆమె సూచించారు. 'గూఢచారి', 'మేజర్', 'పొన్నియిన్ సెల్వన్' వంటి చిత్రాలతో గుర్తింపు పొందిన శోభిత చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# చిరంజీవికి జోడీగా స్నేహ..?
## 'కాకా'పై భారీ అంచనాలు



మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ డ్రామా చిత్రం 'కాకా'పై చుట్టూ ఇండస్ట్రీలో తీవ్ర ఆసక్తి నెలకొంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ఈ సినిమాపై అంచనాలను పెంచాయి. ఈ చిత్రంలో సీనియర్ నటి స్నేహ చిరంజీవికి జోడీగా భార్య పాత్రలో కనిపించనున్నారనే వార్త సినీ వర్గాల్లో హల్‌చల్ చేస్తోంది. అధికారిక ప్రకటన రాకపోయినప్పటికీ, ఈ కాంబినేషన్ నిజమైతే టాలీవుడ్ సీనియర్ టాప్ స్టార్లయిన నాగార్జున, వెంకటేశ్, బాలకృష్ణలతో పాటు చిరంజీవితోనూ నటించిన అరుదైన మైలురాయిని స్నేహ సొంతం చేసుకుంటారు.
మరోవైపు, చిత్ర నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడ్యూసర్లతో చిరంజీవి ఉన్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కాగా, త్వరలోనే ఫస్ట్ సింగిల్ విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. ఆక్వా పరిశ్రమలో పనిచేసే 'కె. సత్యం' అనే సాధారణ వ్యక్తి వెనుక ఉన్న భిన్నమైన యాక్షన్ కోణంతో సాగే కథలో నటి అనశ్వర రాజన్ 'అమ్ములు పాప'గా ముఖ్య పాత్ర పోషిస్తోంది. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా విడుదల చేసేందుకు మేకర్స్ వేగంగా అడుగులు వేస్తున్నారు. ం

# మంత్రాలయంలో ఉపాసన కొణిదెల ప్రత్యేక పూజలు



కర్నూలు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మంత్రాలయంలో టాలీవుడ్ గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ భార్య ఉపాసన కొణిదెల పర్యటించారు. ఉదయాన్నే ప్రత్యేక హెలికాప్టర్‌లో మంత్రాలయానికి చేరుకున్న ఆమెకు రాఘవేంద్ర స్వామివారి ఆలయ అధికారులు, పీఠం ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. మంత్రాలయం పర్యటనలో భాగంగా ఉపాసన ముందుగా స్థానిక గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామివారి మూల బృందావనాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామిని దర్శించుకోగా, ఆయన ఉపాసనకు మంత్రాలయం విశేష శేషవస్త్రం, తీర్థప్రసాదాలు అందజేసి వేదాశీర్వచనం అందించారు. రాఘవేంద్ర స్వామి దివ్య ఆశీస్సులు పొందడం ఎంతో ఆనందంగా, ప్రశాంతంగా ఉందని ఈ సందర్భంగా ఆమె హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు, తమ అభిమాన కథానాయకుడు చరణ్ భార్య మంత్రాలయానికి వచ్చారన్న సమాచారం వ్యాపించడంతో... ఆమెను చూసేందుకు అభిమానులు, స్థానిక భక్తులు ఆలయ ప్రాంగణానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో మంత్రాలయం మఠ పరిసర ప్రాంతాల్లో సందడి వాతావరణం నెలకొంది.

# అమెరికాలో నాని 'ప్యారడైజ్'కు భారీ క్రేజ్..
## అడ్వాన్స్ బుకింగ్స్‌తోనే లక్షల డాలర్లు

నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా నటిస్తున్న 'ది ప్యారడైజ్' చిత్రం విడుదల తేదీ సమీపిస్తున్న కొద్దీ అంచనాలను పెంచుతోంది. ముఖ్యంగా ఓవర్సీస్ మార్కెట్‌లో ఈ సినిమా సృష్టిస్తున్న సంచలనం ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రం, ఒక రోజు ముందుగానే ప్రీమియర్ షోలతో సందడి చేయనుంది. నార్త్ అమెరికాలో ఇప్పటికే ప్రారంభమైన అడ్వాన్స్ బుకింగ్స్‌లో 'ప్యారడైజ్' సరికొత్త రికార్డులు నమోదు చేస్తోంది.
శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న ఈ యాక్షన్ థ్రిల్లర్‌పై మొదటి నుంచీ భారీ అంచనాలు ఉన్నాయి. దీనికి తగ్గట్టే ఉత్తర అమెరికాలో అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమైన కొద్ది గంటల్లోనే లక్ష డాలర్ల మార్కును దాటి, అత్యంత వేగంగా ఈ ఘనత సాధించిన తెలుగు చిత్రంగా రికార్డు సృష్టించింది. మధ్యలో బుకింగ్స్ కాస్త నెమ్మదించినా, విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో మళ్లీ ఊపందుకున్నాయి.
తాజాగా ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్లు వెల్లడించిన వివరాల ప్రకారం, నార్త్ అమెరికాలో ప్రీమియర్ల కోసం ఇప్పటివరకు 15,000కు పైగా టిక్కెట్లు అమ్ముడయ్యాయి. దీని ద్వారా ప్రీ-సేల్స్ రూపంలోనే 350ఖ (సుమారు రూ. 3.35 కోట్లు) డాలర్ల వసూళ్లు దాటినట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. నాని సినిమాలకు మొదటి నుంచి యూఎస్‌లో మంచి మార్కెట్ ఉండటంతో, 'ప్యారడైజ్' కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.
ఈ చిత్రంలో నాని 'జడల్' అనే పవర్‌ఫుల్ మాస్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన 'ఏషనాగుల' పాట యూట్యూబ్‌లో కేవలం 17 రోజుల్లోనే 100 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి సరికొత్త రికార్డు సృష్టించింది. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఎలాంటి ట్రైలర్ లేకుండానే ఈ సినిమా నేరుగా థియేటర్లలోకి రానుంది.
సినిమాపై ఉన్న నమ్మకంతోనే చిత్రబృందం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రానున్న రోజుల్లో ప్రీ-సేల్స్ మరింత పెరిగి, 'ప్యారడైజ్' బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్స్ సాధిస్తుందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.




# 'రణబాలి' నుంచి బిగ్ అప్డేట్..
## షూటింగ్‌కు గుమ్మడికాయ కొట్టిన మూవీ టీమ్

విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటిస్తున్న భారీ పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'రణబాలి' చిత్రీకరణ పూర్తయింది. గత 130 రోజులుగా నిర్విరామంగా సాగుతున్న షూటింగ్‌కు చిత్రబృందం గుమ్మడికాయ కొట్టింది. ఈ విషయాన్ని దర్శకుడు రాహుల్ సాంకృత్యన్ తన 'ఎక్స్' ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించారు. తన చిత్ర బృందాన్ని 'అలుపెరుగని సైన్యం'గా అభివర్ణిస్తూ, ఓ ప్రత్యేక వీడియోను పంచుకున్నారు. భారీ అంచనాల నడుమ మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. టి-సిరీస్ సమర్పణలో పాన్ ఇండియా స్థాయిలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాను ఈ ఏడాది అక్టోబర్ 16న విడుదల చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. విడుదలకు చాలా ముందే సినిమా సిద్ధమవుతుందని, ఇప్పటికే మొదటి భాగం నేపథ్య సంగీతం (బీజీఎం) కూడా పూర్తయిందని చిత్రబృందం తెలిపింది. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' తర్వాత విజయ్, రష్మిక కాంబినేషన్‌లో వస్తున్న మూడో సినిమా కావడంతో దీనిపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో రష్మిక పోషిస్తున్న 'జయమ్మ' పాత్రకు తన తల్లి పేరు పెట్టుకున్నట్లు దర్శకుడు రాహుల్ సాంకృత్యన్ ఇటీవల వెల్లడించారు. "రణబాలి గుండెల్లో ప్రేమగా, ఆత్మలో స్ఫూర్తిగా, వెన్నెముకలో ధైర్యంగా, అతని పిచ్చిలో మాధుర్యంగా జయమ్మ పాత్ర ఉంటుంది" అని ఆయన అభివర్ణించారు. రష్మిక తన నటనతో జయమ్మ పాత్రకు ప్రాణం పోయడమే కాకుండా ఆ పాత్రను శాశ్వతంగా నిలిచిపోయేలా చేసిందని ప్రశంసించారు.




# సరైన తోడు దొరికితే రెండో పెళ్లికి సిద్ధం
## : సీనియర్ నటి ప్రేమ

ఒకప్పటి ప్రముఖ హీరోయిన్, తెలుగు, కన్నడ చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన ప్రేమ తన వ్యక్తిగత జీవితంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జీవితంలో తోడు అనేది ముఖ్యమని, తనకు నచ్చిన, తనను అర్థం చేసుకునే వ్యక్తి దొరికితే రెండో వివాహం చేసుకోవడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఆమె స్పష్టం చేసింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ప్రేమ, తన పెళ్లి, విడాకుల గురించి ప్రస్తావించారు. 2006లో వ్యాపారవేత్త జీవన్ అప్పచ్చును వివాహం చేసుకున్నానని, అయితే కొంతకాలం తర్వాత అభిప్రాయ భేదాలు రావడంతో 2016లో ఫ్యామిలీ కోర్టు ద్వారా పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకున్నామని చెప్పింది. అప్పటి నుంచి ఒంటరిగానే ఉంటున్నట్లు పేర్కొంది. రెండో పెళ్లి గురించి మాట్లాడుతూ "జీవితానికి తోడు ముఖ్యం. సరైన వ్యక్తి దొరికితే 70 ఏళ్ల వయసులోనైనా పెళ్లి చేసుకుంటాను. దీనికి వయసుతో సంబంధం లేదు. ఇది పూర్తిగా నా వ్యక్తిగత నిర్ణయం" అని ప్రేమ పేర్కొంది. గతంలో తన ఆరోగ్యంపై వచ్చిన వదంతులను కూడా ఆమె ఖండించింది. తనకు క్యాన్సర్ సోకిందంటూ వచ్చిన వార్తల్లో ఎలాంటి నిజం లేదని, తాను పూర్తి ఆరోగ్యంగా ఉన్నానని స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో, కొన్ని మాధ్యమాల్లో వచ్చే ప్రతీ వార్తను నమ్మవద్దని పేర్కొంది.



Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com